దాశరథి సాహిత్యం-3
రూ॥ 450/-
పేజీలు: 480



ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★




బాంబులు, బెదిరింపులకు లొంగం
తెహ్రాన్ సహా ఇరాన్ వ్యాప్తంగా భారీ ప్రదర్శనలు 02


సంపుటి 08, సంచిక: 201 | శనివారం | 21-06-2025 | ఖమ్మం Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00


# చర్చలకు సిద్ధం

● ఎపి ప్రభుత్వంతో వివాదాలు కోరుకోవడంలేదు ● కేంద్ర ప్రభుత్వానికి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు ఇవ్వడంవల్లే గందరగోళం మొదలు ● పిఎఫ్ఆర్ ఇచ్చేముందు తెలంగాణతో చర్చించాల్సి ఉండేది ● ఎపి చర్యలకు కేంద్రం వెంటనే స్పందిస్తోంది ● విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ఉంది ● ఈ ప్రాజెక్టులో మార్పులకు తెలంగాణ అనుమతి తప్పనిసరి ● ఢిల్లీలో మీడియా 'చిట్‌చాట్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

"తెలంగాణకు సాగునీటి విషయంలో అన్యాయం చేసిందే కెసిఆర్, హరీశ్‌రావు. బనకచర్లకు 2016లోనే బీజం పడింది. 2016, 2018లో సర్వే చేయాలని ఎపి గవర్నమెంట్ జీఓలు ఇచ్చినప్పుడే తెలంగాణ ప్రభుత్వం కోర్టులను ఎందుకు ఆశ్రయించలేదు. హరీశ్‌రావు, కెసిఆర్‌ల అబద్ధాలు చూస్తే దేవుడు కూడా ఆశ్చర్యపోతాడు. నేనేనా వీళ్లను సృష్టించింది అని ఆశ్చర్యపోయేలా అబద్ధాలు ఆడుతున్నారు.
– సిఎం రేవంత్‌రెడ్డి"



ప్రజాపక్షం / హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి వివాదాలు కోరుకోవడం లేదని, గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చలకు సిద్ధమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పిఎఫ్ఆర్)ను ఎపి ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని, పిఎఫ్ఆర్ ఇచ్చే ముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ పిఎఫ్ఆర్ ఇచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందిస్తోందని, బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైందన్నారు. ఢిల్లీలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ఉందని, బనకచర్ల ప్రాజెక్టు అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు అని, పోలవరం ప్రాజెక్టులో మార్పులకు తెలంగాణ అనుమతి తప్పనిసరి అని సిఎం అన్నారు. 'ఇద్దరు సిఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సిఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సిఎం స్థాయిలో చర్చించాం' అని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చర్చల ద్వారానే రెండు రాష్ట్రాల తరువాయి 2లో



తెలంగాణ రాష్ట్రానికి నష్టం చేకూర్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్మిస్తున్న బనక చర్ల ప్రాజెక్టును నిలిపివేయాలి. వరద జలాలపై తెలంగాణకు సైతం హక్కు ఉంటుంది. ఇందుకు సంబంధించి వాటాను తేల్చకుండా ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా ప్రాజెక్టును ఎలా నిర్మిస్తుంది. జల వివాదాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు మంచిది కాదు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు సాగునీటి పారుదల రంగం నిష్ణాతులతో అన్నివిధాలా చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలి.
– కూనంనేని

# ఆ మూడింటిని పక్కనపెట్టండి

● కాళేశ్వరంలో దెబ్బతిన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునర్నిర్మాణం లేదా మరమ్మతులపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలి ● తుమ్మడిహట్టి వద్ద తక్షణమే బ్యారేజీ నిర్మించాలి ● ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని విజ్ఞప్తి ● గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును ఎపి ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ ● ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేసి చేపట్టిన కాళేశ్వరాన్ని గతంలోనే సిపిఐ వ్యతిరేకించిందని వెల్లడి

ప్రజాపక్షం/ హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్రధాన బ్యారేజీలు దెబ్బతిన్న నేపథ్యంలో, వాటిని పక్కనబెట్టి తక్షణమే తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరంలో దెబ్బతిన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునర్నిర్మాణం లేదా మరమ్మతులు, సాధ్యాసాధ్యాలపై అఖిల పక్షం, ఇరిగేషన్ మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా తలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ లో సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మలతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో గత ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును సిపిఐ మొదటి నుంచి వ్యతిరేకించిందని తరువాయి 2లో

అంతర్జాతీయ దౌత్యంలో

## మోదీ విఫలం

అజీజ్ పాషా

అంతర్జాతీయ దౌత్య సంబంధాలను పటిష్ట పర్చుకోవడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పూర్తిగా విఫలమైయ్యారని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా విమర్శించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గాంలో దాడికి పాల్పడిన ఘటన, అనంతర పరిణామాలపై కనీసం ఒక్క దేశం సంపూర్ణ మద్దతును కూడగట్టలేక పోయామన్నారు. తనకు తను విశ్వ గురువుగా చెప్పుకునే ప్రధాని దీనిని ఎందుకు సాధించలేకపోయ్యారని ప్రశ్నించారు. మరోవైపు అమెరికా అధ్యక్షులు డొనాల్ ట్రంప్ పదే పదే పాక్తిసాన్ పొగడడమే కాకుండా కాల్పుల విమరణకు తనే కారణం చెప్పుకుంటూ దేశాన్ని అవమానిస్తున్నారన్నారు. దీనిపై ఇంత కాలం మౌనంగా ఉన్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఇటీవల గట్టిగా స్పందించడం మంచి పరిణామన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదుల టెరర్రిస్టుల క్యాంప్ భారత సైనం విజయవంతంగా ధ్వంసం చేశాయని, అయితే పహల్గాంలో దాడికి పాల్పడిన ఒక్క ఉగ్రవాదిని కూడ కేంద్ర ప్రభు త్వం అరెస్టు చేయలేకపోయిందన్నారు. ఇరాన్, పాలస్తీనాతో భారత దేశం శతాబ్దాలుగా మంచి దౌత్య సంబంధాలు కల్గి ఉందని, మోదీ అధికారం చేపట్టి తర్వాత దీనిని విస్మరించారన్నారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో నరేంద్ర మోదీ జోక్యం చేసుకోవాలని కోరారు.



## ఇంగ్లీషు సిగ్గుచేటు కాదు

సాధికారతనిస్తుంది...
ప్రతి బిడ్డకూ నేర్పించాలి
ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ :** విదేశీ భాషలకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడే వారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇంగ్లీషు 'సిగ్గుచేటు' కాదు, ప్రతి బిడ్డకు నేర్పించాలి అని పేర్కొన్నారు. పేద పిల్లలు ప్రశ్నలు తరువాయి 2లో



అమిత్ షా వ్యాఖ్యలు

## భారతీయ భాషలపై దాడి

సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**న్యూఢిల్లీ :** ఇంగ్లీషు భాషపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు భారతీయ భాషలపై ప్రేమతో కూడుకున్నవి కావు అని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఇది ఆర్ఎస్ఎస్— బిజెపిల ఒకే జాతి ఎజెండాకు అనుగుణంగా జాతీయ అనుసంధాన భాషను హిందీతో భర్తీ చేయాలనే స్పష్టమైన ప్రయత్నమిది అని ఒక ప్రకటనలో విమర్శించారు. ఇంగ్లీషును బ్రిటిష్ వారు తీసుకొచ్చినప్పటికీ,తరువాయి 2లో



మావోయిస్టులపై మారణ హోమం..

## విచారణ జరిపించాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

మావోయిస్టులపై జరుగుతున్న మారణ హోమంపై విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు అన్నీ బూటకమేనన్నారు. మావోయిస్టుల హననాన్ని దేశంలోని పౌర సమాజం మొత్తం తరువాయి 2లో

హనుమకొండ

## కోర్టులో డిటోనేటర్లు

బెదిరింపు కాల్‌తో బైటపడిన వైనం

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్

హన్మకొండ కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఓ ఆగంతకుడు పోలీసులకు ఫోన్ చేసి బెదిరించాడు. డయల్100 నెంబర్‌కి ఫోన్ రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. కోర్టు ప్రాంగణంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కోర్టు ప్రాంగణంలో ఆరు డిటోనేటర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. కోర్టు పరిసరాల ప్రాంతాలను పోలీసులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలను కోర్టు ప్రాంగణం నుంచి దూరంగా పంపించి వేశారు. ఫోన్ ఎక్కడ నుంచి వచ్చింది.. ఎవరు చేశారనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

పోలవరం–బనకచర్లపై మాట్లాడే

## నైతికత కెసిఆర్‌కు లేదు



● ఈ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర బిజెపి నాయకత్వం మౌనం ఎందుకు? ● ఉమ్మడి ఎపిలో నష్టం ఆధారంగా తెలంగాణకు నీటి కేటాయింపులు జరగాలి ● టిజెఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్

ప్రజాపక్షం/హైదరాబాద్

పోలవరం–బనకచర్ల లింకు ప్రాజెక్టు పనులను, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని హామీల ఉల్లంఘనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని టిజెఎస్ అధ్యక్షుడు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు నీటి వాటాలను కేటాయించి, వెంటనే అనుమతులను మంజూరు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కలిసొచ్చే అన్ని శక్తులతో కలిసి బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేక పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని టిజెఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తరువాయి 2లో

కెసిఆర్‌ను విలన్‌ను చేసేందుకు

## హరీశ్‌రావు యత్నం



● గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ల రాజకీయం చేసింది ● హరీశ్ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే బనకచర్ల పంచాయతీ మొదలైంది ● కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్

నీళ్ళు అనే పదంతో బిఆర్ఎస్ రాజకీయం చేసిందని, బిఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, మాజీ మంత్రి హరీష్‌రావును ఆయన మామ మాజీ సిఎం కెసిఆర్‌ను విలన్‌ను చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఢిల్లీలో 2016 లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పటి సిఎం కెసిఆర్ ఏమి మాట్లాడారో వెల్లడించాలన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేసినందునే తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ నేతలను పక్కన పెట్టారని, బేసిక్స్ కాదు కాంగ్రెస్‌కు ఎథిక్స్ ఉన్నందునే ప్రజలు కాంగ్రెస్‌కు తరువాయి 12లో

# బాధ్యతతో పారిశ్రామిక వేత్తల చర్యలు




● దానంలా ఉండకూడదు ● ప్రశంసలకోసం కాకుండా సామాజిక మార్పుకోసం పనిచేయాలి ● డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆర్థిక అభివృద్ధితో పాటు మానవీయ కోణాన్ని జోడిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ఓ కొత్త నిర్వచనాన్ని రూపొందిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 'పారిశ్రామికవేత్తల చర్యలు దానం కోసం కాకుండా బాధ్యత కోసం కావాలి. వారి పని ప్రశంసల కోసం కాదు సామాజిక మార్పు కోసం' అని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. హైదరాబాదులోని వెస్టిన్ మైండ్ స్పేస్‌లో శుక్రవారం జరిగిన అసోచామ్ సదరన్ సిఎస్ఆర్, సస్టైనబిలిటీ కౌన్సిల్ సదస్సు, తరువాయి 2లో



## కార్పొరేట్ చేతుల్లో బందీగా విద్యాశాఖ

● ఇబ్బందుల్లో ప్రభుత్వ విద్య ● బోధన వదిలి ప్రైవేట్ వ్యాపారాలు నిర్వహిస్తున్నా చర్యలు శూన్యం ● బడిబాటలో పిల్లలను ఆకర్షించడంలో ఉపాధ్యాయులు విఫలం

ప్రజాపక్షం/ఖమ్మం

విద్యాశాఖ ఉనికి చాటలేకపోతుంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖది ఇదే పరిస్థితి. ప్రభుత్వ విద్యను పరిరక్షించలేక, ప్రైవేట్ విద్యా సెక్టార్‌ను నియంత్రించలేక ఇంట, బయట విమర్శలు ఎదుర్కొంటోంది. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను ఆకర్షించడంలో విఫలమవుతున్నారు. బోధన వదిలి ఇష్టానుసారం ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్నా ఉపాధ్యాయులపై కనీస చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమైంది. ప్రభుత్వ విద్యకు ఈ దుస్థితి రావడానికి ప్రధాన కారణం విద్యాధికారులే అన్న విమర్శలకు సమాధానం చెప్పలేని స్థితి. విద్యాశాఖ కార్పొరేట్ సంస్థల చేతుల్లో బందీగా మారి కనీస చర్యలు తీసుకునే స్థితిలో లేదు. ప్రక్షాళన చేయకపోతే మొత్తం విద్యా వ్యవస్థకే ప్రమాదం. వ్యవస్థలన్నింటికీ విద్యాశాఖ చాలా ప్రధానమైంది. భావి మేధావులను, పౌరులను తీర్చిదిద్దే విద్యా వ్యవస్థను సక్రమ మార్గంలో నడపాల్సిన విద్యాశాఖ చేష్టలుడిగి అచేతనమైంది. ఈ అచేతనం కారణంగా అటు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడలేక ఇప్పుడు ప్రైవేటు విద్యను నియంత్రించ లేకపోతోంది. పేద, మధ్యతరగతికి చెందిన కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలకు పంపించ లేక ప్రైవేటులో ఫీజు చెల్లించలేక సతమతమవుతున్నారు. ఒక గ్రామం నుంచి వందల సంఖ్యలో విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలకు వెళ్తూ ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలలకు రావడం లేదంటే కారణం ఎవరు. ప్రభుత్వపాఠశాలల్లో విద్యాబోధన సరిగా ఉండదు, ఉపాధ్యాయులు పాఠాలు చెప్పరు అన్న అపవాదును తొలగించుకునేందుకు విద్యాశాఖ చేపట్టిన చర్యలు శూన్యం. ఆర్భాటంగా బడిబాట కార్యక్రమం చేపడితే ఎక్కువ గ్రామాల్లో ఒక విద్యార్థి కూడా బడిలో చేరలేదు. ఈ దుస్థితికి కారణమేంటి. అన్న దానిపై తరువాయి 12లో

ఎన్నికల ఖర్చులో

## బిజెపి టాప్

● 2024 లోక్‌సభ ఎన్నికల్లో రూ. 1,494 కోట్లు ఖర్చు ● మొత్తం ఎన్నికల ఖర్చులో 44.56 శాతం : ఎడిఆర్





**న్యూఢిల్లీ :** గత ఏడాది (2024) జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) దాదాపు రూ.1,494 కోట్లు ఖర్చు చేసింది. ఇది మొత్తం ఎన్నికల ఖర్చులో 44.56 శాతం కావడం గమనార్హం. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫారమ్స్ (ఎడిఆర్) తెలిపింది. 32 జాతీయ, ప్రాంతీయ పార్టీల రికార్డులను విశ్లేషించగా, కాంగ్రెస్ పార్టీ రూ.620 కోట్లు లేదా మొత్తం ఖర్చులో 18.5 శాతంతో తర్వాతి స్థానంలో ఉందని ఎడిఆర్ తెలిపింది. మార్చి 16– జూన్ 6, 2024 మధ్య ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కింలలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగగా, ఆ సమయంలో ఈ పార్టీలు కలిసి రూ.3,352.81 కోట్లు ఖర్చు తరువాయి 12లో

స్విస్ బ్యాంకులో భారీగా తగ్గిన

## భారతీయుల డిపాజిట్లు

గత పదేళ్లలో 18 శాతం తగ్గింపు



న్యూఢిల్లీ : గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు దాదాపు 18 శాతం తగ్గాయి. 2015లో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు సుమారు 425 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు (సుమారు రూ.45,000 కోట్లు) ఉండగా, అవి 2024 నాటికి 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు (రూ.36,600) తగ్గాయి. ఈ మేరకు స్విస్ నేషనల్ బ్యాంక్ తాజా గణాంకాలను విడుదల చేసింది. స్విస్ నేషనల్ బ్యాంక్ డేటా ప్రకారం, కొవిడ్ మహమ్మారి సమయంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు గణనీయంగా పెరిగాయి. ఈ డిపాజిట్లు పది సంవత్సరాల గరిష్ఠ స్థాయి 602 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లను తాకాయి. అయితే కొవిడ్ ముగిసిన తర్వాత స్విస్ బ్యాంకులో మళ్లీ భారతీయుల డిపాజిట్లు తగ్గడం ప్రారంభించాయి. 2023లో 309 మిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉన్నాయి. 2024లో అవి 37 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు పెరిగి 346 మిలియన్ తరువాయి 12లో

# ప్రపంచం
WORLD NEWS

## సౌదీ దౌత్యంతోనే కాల్పుల విరమణ: పాక్

**ఇస్లామాబాద్:** తమ దేశంపై దాడులు ఆపాలని భారత్‌ను కోరామని, సౌదీ అరేబియా భారత్‌తో జరిపిన చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ జరిగిందని పాకిస్థాన్ ఉప ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో దాడులు ఆపాలంటూ భారత్‌ను తామే స్వయంగా కోరినట్లు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పాకిస్థాన్‌లోని నూర్ ఖాన్, ఫోర్కోట్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసిందన్నారు. 'మే 67 తేదీల మధ్య రాత్రి ఎదురుదాడికి పాకిస్థాన్ సిద్ధమవుతున్నప్పుడు, భారత్ వైమానిక దాడి చేసింది. నూర్ ఖాన్‌షోర్కోట్ వైమానిక స్థావరాన్ని దెబ్బతీసింది' అని ఇషాక్ దార్ తెలిపారు. భారత దాడుల జరిపిన దాదాపు 45 నిమిషాల తర్వాత సౌదీ యువరాజు ఫైసల్ ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో మాట్లాడాలా అని అడిగారన్నారు. మీరు ఆగిపోతే, భారత్ కూడా దాడులు ఆపవచ్చని ఆయన అన్నారని, ఇందుకు సుముఖత వ్యక్తం చేయడంతో సరే భారత్‌తో మాట్లాడతా అని చెప్పారు. జైశంకర్‌తో మాట్లాడిన తర్వాత నాకు ఫోన్ చేసి విష యం చెప్పారని ఇషాక్ దార్ వెల్లడించారు. సౌదీ దౌత్యంతోనే కాల్పుల విరమణ జరిగిందన్నారు. అయితే ఈ విషయంలో అమెరికానూ సంప్రదించినట్లు చెప్పారు.



# బాంబులు, బెదిరింపులకు లొంగం

### తెహ్రాన్ సహా ఇరాన్ వ్యాప్తంగా భారీ ప్రదర్శనలు: పాల్గొన్న వేలాది మంది

**తెహ్రాన్:** ఇజ్రాయిల్–ఇరాన్ మధ్య ఎనిమిది రోజులుగా భీకర పోరు సాగుతోంది. అణ్వస్త్రాలు కలిగివున్న నెపంతో ఇరాన్ కీలక అణు కేంద్రాలు, స్థావరాలను ఇజ్రాయిల్ ధ్వంసం చేస్తోంది. ఇరాన్ కూడా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయిల్‌ను దెబ్బ తీస్తోంది. ఇజ్రాయిల్‌కు మద్దతుగా అమెరికా రంగంలోకి దిగడంతో యూద దేశం పనైపోయినట్టేనని ఇరాన్ ఎద్దేవా చేస్తోంది. ఇదే క్రమంలో బాంబులకు, బెదిరింపులకు లొంగే ప్రసక్తే లేదని ఇరాన్ ప్రజలు తేల్చిచెప్పారు. తమ నాయకుడు ఆయాతుల్లా ఖామేనీ కోసం ప్రాణాలిచ్చేందుకైనా సిద్ధమని ముక్తకంఠంతో నినదించారు. ఇజ్రాయిల్ దాడులు, అమెరికా బెదిరింపులకు వ్యతిరేకంగా రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలిపారు. తలొగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. తమ నాయకుల కు అనుకూలంగా, ఇజ్రాయిల్ అమెరికాకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు ఇచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థన తర్వాత రాజధాని తెహ్రాన్‌తో పాటు దేశంలోని ప్రధాన నగరా ల్లో ప్రదర్శనలు నిర్వహించారు. దేశ సైన్యానికి మద్దతుగా నిర్వ హించిన ప్రదర్శనల్లో ఇరాన్ సీజే గులాం హుస్సేన్ మొహసెనీ, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ మేజర్ జనరల్ మహమ్మద్ అలీ జాఫరీ, పార్లమెంటు డిప్యూ టీ స్పీకర్‌తో పాటు అనేక మంది మంత్రులు, నాయకులు భాగస్వాములయ్యారు. పలస్తీనా, ఇరాన్ జెండాలతో కదం తొక్కారు.



'అవసరమైతే మా నాయకుడి కోసం ప్రాణాలు ఇస్తాం', 'ఇజ్రాయిల్ దాడులను తిప్పికొడతాం', అమెరికా బెదిరింపులకు భయపడబోం' అన్న బ్యానర్లను ర్యాలీలను ప్రదర్శించారు. నినాదాలతో ఆయా ప్రాంతాలను హోరెత్తించారు. వాయువ్య ఇరాన్‌లోని తాబ్రిజ్, దక్షిణ ఇరాన్‌లోని షిరాజ్ లోనూ భారీ ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. తమ దేశ వ్యవహారాల్లో అమెరికా జోక్యాన్ని ఇరాన్ ప్రజ లు తీవ్రంగా ఆక్షేపించారు. 'ఇది దేశ ప్రజల సంఘీభావానికి.... ప్రతిఘటనల శు క్రవారం' అంటూ ఈ ర్యాలీలను స్థానిక మీడియా ప్రసారం చేసింది.

# భారత్ కోసం గగనతలాన్ని తెరిచిన ఇరాన్



తెహ్రాన్: ఇజ్రాయిల్‌ఇరాన్ మధ్య భీకర యుద్ధం జరుగుతున్నప్పటికీ అక్కడున్న భారతీయుల్ని వారి స్వదేశానికి తరలించేందుకు తె హ్రాన్ చర్చలు తీసుకుంది. భారత్ కోసం తమ గగనతలాన్ని శుక్రవారం తెరిచింది. దీంతో ఇరాన్ నుంచి దాదాపు వెయ్యి మంది భారతీ య విద్యార్థులతో తొలి విమానం భారత్‌కు బయల్దేరింది. ఇది రాత్రి 11 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఢిల్లీకి చేరుకునే అవకాశం ఉంది. మరో రెండు విమానాలు శనివారం బయల్దేరుతాయని సమాచారం. యుద్ధం కారణంగా గగనతలాన్ని మూసివేసిన ఇరాన్ కేవలం భారత్ కోసం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయ విమానాలకు మాత్రమే అనుమతిచ్చింది

# ఫోన్‌కాల్ తెచ్చిన తిప్పలు

### థాయిలాండ్ ప్రధానికి పదవీ గండం



**బ్యాంకాక్:** థాయిలాండ్ ప్రధాని పెటోంగటార్న్ షినావత్రాను ఒక ఫోన్ కాల్ చిక్కుల్లో పడేసింది. ఆమె పదవికి గండం ఏర్పడింది. కంబోడియా మాజీ ప్రధాని హున్ సేన్‌తో ఆమె ఫోన్ సంభాషణ లీకైంది. దీంతో రాజకీయ దుమారం రేగింది. ఆమె రాజీనామాకు డిమాండ్ వచ్చింది. ఫోన్ కాల్‌లో తనకు ప్రత్యర్థిగా సంబోధించిన సీనియర్ సైన్యాధికారిని ఆమె శుక్రవారం కలిశారు. అందుకోసం ఆమే ఈశాన్య థాయిలాండ్‌లోని చోంగ్ బోక్ అనే ప్రాంతానికి వెళ్లారు. సెకెండ్ ఆర్మీ రీజన్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ బూన్‌సిన్ పడ్‌క్లాంగ్‌తో తన సంబంధాలను చక్కబెట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ మేరకు బ్యాంకాక్ పోస్టు వెల్లడించింది. 38 ఏళ్ల షినావత్రా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఏడాది కూడా కాలేదు. ఈలోగా వివాదంలో చిక్కుకోవడంతో ఆమె బహిరంగంగా క్షమాపణ చెప్పుకోవాల్సి వచ్చింది. తమ సంభాషణను హున్ సేన్ ఆన్‌లైన్‌లో పెట్టడంతో వివాదం మొదలైంది. వీరిద్దరి మధ్య ఈనెల 15న ఫోన్ సంభాషణ జరిగింది. ఇటీవల థాయిలాండ్, కంబోడియా మధ్య సరిహద్దు ఘర్షణ గురించి ఇద్దరు చర్చించుకున్నారు. హున్ సేన్‌ను 'అంకుల్' అని సంబోధించిన షినావత్రా... లెఫ్టినెంట్ జనరల్ పడ్‌క్లాంగ్‌ను విరోధిగా వ్యవహరించారు. వీరిద్దరి ఫోన్ సంభాషణ లీకైంది. కంబోడియాథాయ్‌లాండ్ మధ్య సరిహద్దు వివాదాలతో సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో తాజా పరిణామం వివాదాస్పదమైంది. ఆమెపై విమర్శలు వెల్లువెత్తాయి. దేశ పరువు, ఆర్మీ గౌరవం మంటగలిపారంటూ ఆరోపణలు వచ్చాయి. తక్షణమే పదవిలో నుంచి తప్పుకోవాలని డిమాండ్ ఉంది. ఈ క్రమంలోనే షినావత్రా నేతృత్వ సంకీర్ణ ప్రభుత్వం నుంచి కన్జర్వేటివ్ భూమ్‌జాయ్‌థాయ్ పార్టీ విడిపోయింది. పార్లమెంట్‌లో 69 మంది ఎంపీలు ఆమెకు మద్దతు విరమించుకున్నారు. దీంతో మెజార్టీ పడిపోయింది. ఈ పరిస్థితి సంకీర్ణ ప్రభుత్వంలో తిరుగుబాటుకు సంకేతాలిస్తున్నది. అదే జరిగితే ప్రభుత్వం కుప్పకూలుతుంది. ఇది రాజకీయ అనిశ్చితికి దారితీయొచ్చు. మళ్లీ ఎన్నికలు రావచ్చు.

## పారిశ్రామిక వేత్తల చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సదస్సులో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక, పర్యావరణ బాధ్యతలతో కూడిన తెలంగాణను నిర్మించేందుకు యావత్ మంత్రివర్గం కట్టుబడి పనిచేస్తుందన్నారు. అన్నారు. అపార వనరులు ఉన్నా కానీ అసమానతలు ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నామని, 'ట్రికిల్ డౌన్' ఆర్థిక వ్యవస్థలు పనిచేయలేవని స్పష్టమైందని, ఇప్పుడు కేవలం 'లిఫ్ట్ ఆల్' అందరినీ అభివృద్ధి చేయాలన్నది అనివార్యమన్నారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం పునాదిపై నిలవాలని కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమని, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఆ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. 'పారిశ్రామికవేత్తల చర్యలు దానం కోసం కాకుండా బాధ్యత కోసం కావాలి. వారి పని ప్రశంసల కోసం కాదు సామాజిక మార్పు కోసం' అని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. అందరి ప్రయత్నం సంస్థల నిర్మాణం కోసం మాత్రమే కాకుండా సమాజాల శ్రేయస్సు కోసం కూడా పనిచేయాలని సూచించారు. కార్పొరేట్ సంస్థలు సిఎస్‌ఆర్ నిధులను ఖర్చు చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక అని, ఈ రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు అనుకున్న లక్ష్యాలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే కాకుండా ప్రతి పైసాను పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవకాశం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, నిర్వాహకులు అసోచామ్ ప్రతినిధులు సురేష్ చుక్కపల్లి, బారుల్ ఇస్లాం, అభిషేక రంజన్, కృష్ణ ఏదుల తదితరులు పాల్గొన్నారు.

## సిగ్గుచేటు కాదు

(మొదటి పేజీ తరువాయి)

అడగడం, సమానత్వం పొందడం ఇష్టం లేనందున బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పేద పిల్లలు ఈ భాషను నేర్చుకోవాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. 'ఇంగ్లీషు ఒక ఆనకట్ట కాదు, అది ఒక వంతెన. ఇంగ్లీష్ సిగ్గుచేటు కాదు, అది సాధికారతనిస్తుంది. ఇంగ్లీష్ ఒక గొలుసు కాదు... ఇది గొలుసులను విచ్ఛిన్నం చేయడానికి ఒక సాధనం' అని శుక్రవారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. భారతదేశంలోని పేద పిల్లలు ఇంగ్లీషు నేర్చుకోవాలని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కోరుకోవడం లేదు.. ఎందుకంటే వారు ప్రశ్నలు అడగాలని, ముందుకు సాగాలని, సమానత్వం పొందాలని అనుకోవడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. నేటి ప్రపంచంలో ఒకరి మాతృభాష వలె ఇంగ్లీషు ముఖ్యమైనది. ఎందుకంటే అది ఉపాధిని అందిస్తుంది, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది అని చెప్పారు. 'భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయి. మనం వాటిని గౌరవించాలి అదే సమయంలో ప్రతి బిడ్డకు ఇంగ్లీష్ నేర్పించాలి. ప్రపంచంతో పోటీపడే, ప్రతి బిడ్డకు సమాన అవకాశాన్ని ఇచ్చే భారతదేశానికి ఇదే మార్గం' అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని అన్నారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని పేర్కొన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.

## చర్చలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మధ్య పరిష్కారం లభిస్తుందని, అనవసరమైన వివాదాలను కోరుకోవడంలేదన్నారు. కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఎపితోనూ కొనసాగించుకోవాలనేది తమ విధానమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎలాంటి సమస్యలు ఉన్నాయో ఇప్పటికీ అలాంటి సమస్యలే ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తుందని, ఇప్పుడు గోదావరి జలాల సమస్యను చచ్చిపోయిన టిఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని చూస్తుందన్నారు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందేనన్నారు. తెలంగాణా నీటి కేటాయింపులను వాడుకునే అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదం మొదలైందన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని, ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదన్నారు. కింది రాష్ట్రంగా ఎపికి హక్కులు ఉన్నాయంటున్నారని, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

**చంద్రబాబును తానే చర్చలకు ఆహ్వానిస్తా**

ఈ నెల 23వ తేదీన జరగనున్న తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో మంత్రులతో ఈ వ్యవహారాన్ని చర్చిస్తామని, అనంతరం బనకచర్లపై ఎపిని చర్చలకు ఆహ్వానిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అవసరమైతే ఏ ఎపి సిఎం చంద్రబాబును తానే స్వయంగా సమావేశానికి ఆహ్వానిస్తానన్నారు. ఎవరి ప్రయోజనాల కోసమో తమ రాష్ట్ర హక్కులను వదిలేసుకోబోమని సిఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.

**కాళేశ్వరంతో 50వేల ఎకరాలే కొత్త ఆయకట్ట**

కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు మాత్రమే కొత్తగా ఆయకట్ట లభించిందని సిఎం చెప్పారు. మొత్తం రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టుకు రూ.127,872 కోట్ల టెండర్లకు పిలిచారని, అందులో రూ.96 వేల కోట్లు చెల్లింపులు చేశారని, ఇంకా ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.50 వేల కోట్లు అవసరమని వివరించారు. కమీషన్ల కోసమే పేర్లు మార్చి అంచనాలు పెంచి ప్రాజెక్టులు కట్టారన్నారు. కిషన్ రెడ్డి ట్యూటర్ కెటిఆర్ అని, కెటిఆర్‌కు కిషన్‌రెడ్డి లైజనింగ్ ఆఫీసర్ అని సిఎం వ్యాఖ్యానించారు.

## భాషలపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

అది ప్రాంతాలను కలిపిందని, స్వాతంత్ర్య పోరాటంలో ఐక్యతను సాధించడానికి సహాయపడిందని గుర్తుచేశారు. అప్పటినుండి కుల,వర్గ, ప్రాంతీయ భేదాలు లేకుండా లక్షలాది మందికి సాధికారత కల్పించిందన్నారు. దానిని అవమానకరమైన మూలంగా అభివర్ణించడం భారతదేశ యువత, శ్రామిక ప్రజల ఆకాంక్షలపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఇంగ్లీషు గురించేకాదని, సంఘ్‌పరివార్ హిందీ–హిందూ–హిందూస్థాన్ కోణంలో సరిపోని ప్రతి భారతీయ భాషపై దాడి అని పేర్కొన్నారు. భాష అధికారం ఇవ్వాలి, ఆధిపత్యం చెలాయించకూడదు లేదా ఇబ్బంది పెట్టకూడదని, ఈబెదిరింపును సంపూర్ణశక్తితో ప్రతిఘటించాలని డి.రాజా పిలుపునిచ్చారు.

**హిందీని రుద్దే దిశగా అమిత్‌షా వ్యాఖ్యలు : సిపిఐ ఎంపి పి.సందోష్ కుమార్...** ఇంగ్లీష్ మాట్లాడేవారు ఒకరోజు 'సిగ్గుపడతారు' అని చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్య భారతదేశ భాషా వైవిధ్యాన్ని అపఖ్యాతి పాలు చేయడానికి, ఆర్ఎస్ఎస్–బిజెపిల సాంస్కృతిక ఆధిపత్యాన్ని ముందుకు తీసుకెళ్ళే ఉద్దేశపూర్వక ప్రయత్నంమని సిపిఐ రాజ్యసభ సభ్యులు పి.సందోష్‌కుమార్ విమర్శించారు. ఇంగ్లీష్ భారతదేశానికి అనుసంధాన భాషగా పనిచేస్తున్నదని, ప్రాంతాలను కలుపుతుందని, విద్య, ఉద్యోగం, ప్రపంచ అవకాశాలకు మార్గాన్ని సుగమం చేస్తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దానిపై దాడి చేయడం అంటే ప్రజల, ముఖ్యంగా యువత, అట్టడుగు వర్గాల ఆకాంక్షలపై దాడి చేయడమేనని మండిపడ్డారు. అమిత్ షా వ్యాఖ్య భారతీయ భాషలను ఉన్నతీకరించడం గురించి కాదని, ఇది ఆర్ఎస్ఎస్ భాషా, సాంస్కృతిక ఆధిపత్య పథకానికి అనుగుణంగా ఇంగ్లీష్ స్థానంలో హిందీని తీసుకురావడానికి చేసే పనికిమాలిన చర్య అని అన్నారు. ఇది భారతదేశ బహుభాషా, సమాఖ్య స్వభావం, అన్ని భాషల మధ్య సమానత్వం అనే రాజ్యాంగ సూత్రాన్ని పూర్తిగా ధిక్కరణను సూచిస్తుందన్నారు. బిజెపి భిన్నత్వంలో ఏకత్వాన్ని కోరుకోవడం లేదని, బలవంతంగా రుద్దడం ద్వారా ఏకరూపతను కోరుకుంటుందన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్య కేవలం ఇంగ్లీష్‌పై మాత్రమే దాడి కాదని, అది తమిళం, మలయాళం, బెంగాలీ, తెలుగుపై దాడి అని, సంఘ్ పరివార్ హిందీ–హిందూహిందుస్థాన్ భావనకు అనుగుణంగా లేని ప్రతి భాషకు అవమానం అని పేర్కొన్నారు. భాష అనేది సాధికారతకు ఒక సాధనమని, భావజాల నియంత్రణకు ఒక పరికరం కాదన్నారు. సాంస్కృతిక బెదిరింపు, హిందీ రుద్దే అన్ని ప్రయత్నాలను సిపిఐ గట్టిగా ప్రతిఘటిస్తుంది అని అన్నారు.

## విచారణ జరిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర శక్తులు, పౌర హక్కుల సంఘాలు ఆపరేషన్ కగారును నిలిపివేయాలని నిరసన ధర్నాలు చేపడుతున్నా, శాంతి చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ప్రకటించినప్పటకీ మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేసి చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా విశాఖ ఏజెన్సీలో ముగ్గురు మావోయిస్టులను చంపడం దుర్మార్గమన్నారు. ఈ ఎన్‌కౌంటర్లు మొత్తం బూటకమని, వీటిపై విచారణ జరిపించాలని సిపిఐ కోరుతుందన్నారు. 2026 మార్చి 31 వరకు దేశంలో నక్సలైట్లను పూర్తిగా అంతం చేస్తామనే కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటనకు అనుగుణంగా ప్రధాని మోదీ మావోయిస్టుల అంతానికి పూనుకున్నారని చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మావోయిస్టులపై కుట్రలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. సమాజంలో అంతరాలు లేని సమాజం కోసం ఉద్యమిస్తున్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించే దిశగా కృషి చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

## కెసిఆర్‌కు నైతికత లేదు

(మొదటి పేజీ తరువాయి)

కోదండరామ్ మాట్లాడుతూ పోలవరంబనకచర్ల ప్రాజెక్టుపై కెసిఆర్‌కు కనీసం మాట్లాడే నైతికతలేదని, ఈ ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకత్వం ఎందుకు మౌనంగా ఉన్నదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాంతానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని ప్రాథమికంగా పరిగాణలోనికి తీసుకోవాలని, ఆ వెలుగులోనే నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు సంబంధించిన నిర్ణయాలు జరగాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగంలో తెలంగాణకు నష్టం జరిగిందని,ఎత్తున ఉన్నదనే నెపంతో నీళ్ళు ఇవ్వ కపోవడంతో తెలంగాణ ప్రధానంగా బావులు,బోర్లపైన ఆధారపడాల్సి వచ్చిందని కోదండరామ్ వివరించారు. మొత్తం తెలంగాణలో కాలువల కింద అయ్యే సాగు,ఆంధ్రప్రదేశ్‌లోని ఒక గుంటూరు జిల్లాలోని కాలువల కింద జరిగే సాగు కంటే తక్కువ అని అన్నారు. చట్టాలను, నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బేఖాతారు చేస్తూ పోలవరంబనకచర్ల ప్రాజెక్టు అనుమతుల కోసం నేరుగా కేంద్ర ప్రభుత్వానికి నివేదించిందన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ, తమ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఎపి ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష పూరితంగా వ్యవహరిస్తోందని మరోసారి స్పష్టమవుతోందన్నారు.

ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతగా ఉమ్మడి రాష్ట్రంలో జల వనరుల కేటాయింపుల్లో తలెత్తిన అసమానతలను సరి చేయాలని, రెండు రాష్ట్రాల మధ్య న్యాయసమ్మతమైన నీటి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం చేసి, ప్రస్తుతం మళ్లీ తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రాకుండా ఆంధ్రాపాలకులు అభ్యంతరాలు లేవనెత్తుతున్నారని, ఢిల్లీతో ఉన్న రాజకీయ సంబంధాలతో తెలంగాణ ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పోలవరం బనకచర్ల నిర్మాణం పూర్తయితే గోదావరి జలాల్లో తెలంగాణ రాష్ట్రం తన వాటాను శాశ్వతంగా కోల్పోవల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి జలాల్లో తెలంగాణ నీటి వాడకాన్ని తక్కువగా చూపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్రమంగా హక్కును పొందే ప్రయత్నం చేస్తోందని, వరద లేదా మిగులు జలాల పేరుతో నికర జలాలను తరలించుకునే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. ఈ కుట్రకు గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే బీజాలు పడ్డాయని, దీనిని ఎదుర్కొని తెలంగాణ హక్కులను కాపాడాల్సిన కెసిఆర్, బేసిన్లు లేవు భేషజాలు లేవని ఆంధ్ర పాలకులకే వంతపాడారని, తనస్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణను బలిపెట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు అంబటి శ్రీనివాస్, ధర్మార్జున్, బైరి రమేష్, గోపగని శంకర్ రావు, పల్లె వినయ్, నిజ్జన రమేష్, సలీం పాషా, ఎం.నర్సయ్యగౌడ్, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పక్కనపెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేశారు. దాని బదులుగా గతంలో నిర్ణయించిన ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్దనే బ్యారేజీ నిర్మిస్తే, ఒక్క లిఫ్టు ద్వారా ఎల్లంపల్లికి గ్రావిటీతో నీళ్ళు తీసుకెళ్ళే అవకాశం ఉండేదన్నారు. రీడిజైన్ పేరుతో దానిని పక్కనబెట్టి, కాళేశ్వరం పేరుతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు దిగువన నిర్మించిన మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీల నుంచి ఎగువన ఎల్లంపల్లికి నీటిని లిఫ్టు చేయడం వ్యయ, ప్రయాసలతో కూడుకున్నదని చెప్పారు. ఆ మూడు బ్యారేజీలు పనిచేసినా విద్యుత్‌కు, అప్పుల తిరిగి చెల్లింపులకు ఏటా రూ.25 వేల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఒకవేళ వాటిని తిరిగి నిర్మించినా, మరమ్మతులు చేసినా భవిష్యత్తులో ఎలా ఉంటాయని చెప్పలేమని, కాబట్టి విజిలెన్స్ నివేదిక, ఎన్‌డిఎస్ఎ తుది నివేదిక, జస్టిస్ పి.సి.ఘోష్ నివేదికలు వచ్చాక అఖిలపక్షాలు, ఇరిగేషన్ నిపుణులతో చర్చించాల్సిన అవసరం ఉందని కూనంనేని సూచించారు.

ఈ నేపథ్యంలో తక్షణమే తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణాన్ని చేపట్టి, ఎల్లంపల్లికి నీరు తీసుకెళ్ళాలని, మధ్యలో ఆదిలాబాద్ జిల్లాకు నీళ్ళు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరంతో పాటు తుమ్మిడిహట్టిని కూడా చేపడతామన్నారని, ఎందుకు దానిని పూర్తి చేయాలని ప్రశ్నించారు. సుమారు రూ.లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరంలో ప్రధాన భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిరుపయోగంగా మారాయన్నారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఎల్లంపల్లి నుంచి దిగువన మల్లన్నసాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ తదితర రిజర్వాయర్‌లు ఉన్నందున, తుమ్మిడిహట్టి నుంచి నీళ్లు తీసుకున్నా ఇబ్బంది ఉండబోదన్నారు. బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఆ రిజర్వాయర్‌లలో ఎక్కువ గతంలో ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టులో భాగంగా ఉన్నవేనని, కాకపోతే వాటి సామర్థ్యాన్ని భారీగా పెంచారని చెప్పారు.

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కింద ఇప్పటికే 70 కిలో మీటర్ల మేరకు కాలువలు కూడా పూర్తయ్యాయని తెలిపారు. అక్కడి నుంచి దిగువ ప్రాంతాలకు నీరు వస్తున్న మైలారం వద్ద 20 మీటర్ల లిఫ్ట్ ఏర్పాటు చేస్తే అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా 40 కిలోమీటర్ల కాల్వ తవ్వితే నేరుగా ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీరు వస్తుందన్నారు. అందువలన కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను మినహాయించి మిగితా మేడారం, మోతే, మిడ్ మానేరు, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, తిప్పారం రిజర్వాయర్‌లను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మూడు బ్యారేజీలను అలాగే వదిలివేసి వాటిలో అమర్చిన మోటర్లు, పంపులైన్లను ప్రాణహిత ప్రాజెక్టుకు వినియోగించుకోవచ్చాన్నారు. తమ్మిటి హట్టి ప్రాజెక్టు నిర్మిస్తే విద్యుత్ భారం ఏడాదికి కేవలం రూ.2వేల కోట్లు మాత్రం కానుండగా, కాళేశ్వర ప్రాజెక్టుతో ఏడాది అవుతున్న రూ.10వేల కోట్ల విద్యుత్ భారం కూడ తప్పుతుందన్నారు. రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందనేది నిజమని, ఎందుకంటే ఆ ప్రాజెక్టు ఇంజనీర్లపై ఎసిబి దాడుల్లో కోట్లు బటైపడుతున్నాయని, అయితే ఏమేరకు జరిగిందనే విచారణ సంస్థలు నిగ్గు తేల్చుతాయని ఓ ప్రశ్నకు కూనంనేని సాంబశివరావు జవాబు చెప్పారు.

**బనక చర్లను ఎపి తక్షణమే నిలిపి వేయాలి :**

తెలంగాణ రాష్ట్రానికి నష్టం చేకూర్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్మిస్తున్న బనక చర్ల ప్రాజెక్టును నిలిపివేయాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. వరద జలాలపై తెలంగాణకు సైతం హక్కు ఉంటుందని, ఇందుకు సంబంధించి వాటాను తేల్చకుండా ఎపి ఏకపక్షంగా ప్రాజెక్టును ఏలా నిర్మిస్తుందని ప్రశ్నించారు. జల వివాదాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు మంచిది కాదని హితవు పలికారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు సాగునీటి పారుదల రంగం నిష్ణాతులతో అన్నివిధాలు చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మరోవైపు రూ. 85వేల కోట్ల భారీ వ్యయంతో తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును ఎపిలోని రైతు సంఘాలు, ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాలు కూర్చుని సుమారు సముద్రంలో కలిసే 3000 టిఎంసిల జలాలు ఎవరి వాటా ఎంతో తేల్చుకున్న తర్వాతే కట్టుకోవచ్చు అన్నారు. అలాకాకుండా రాజకీయ లబ్ది కోసం అనసర జల వివాదాలు సృష్టించి,తెలుగు ప్రజల మధ్య వైషమ్యాలను పెంచేలా చేయడం సరైంది కాదన్నారు.

**కాళేశ్వరంతో ఎన్ని ఎకరాలకు నీరుఇచ్చారో శ్వేత ప్రతం విడుదల చేయాలి : పశ్యపద్మ**

రూ.1.47లక్షల కోట్ల వ్యయంతో తలపెట్టి ఇప్పటికే లక్ష కోట్లను ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించారో శ్వేత పత్రం విడుదల చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం రాష్ట బడ్జెట్ నుంచి రూ.32 వేల కోట్లు ఖర్చు చేయగా, మిగిలిన మొత్తం అప్పును తీసుకువచ్చి ప్రజలపై మేయలేని భారం మేపిందని ఆగ్రహంవ్యక్తం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టు మధ్య కేవలం రెండు లక్షల ఎకరాల మాత్రమే తేడా ఉందని, ఇందుకు లక్షకోట్లు ఖర్చుచేయడం ఏమి అవసరమొచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిసి పిసి ఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసి సాధ్యమైనంత తర్వగా ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ చర్చ జరిపాలని పశ్య పద్మ డిమాండ్ చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS



## రాష్ట్రంలో ముందస్తుగా బోట్ డ్రిల్ నిర్వహణ

అగ్నిమాపక శాఖ డిజి వై.నాగిరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బోట్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల ఫైర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వర్షాకాలంలో వరదల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలనే అంశంపై అగ్నిమాపక శాఖ డ్రిల్ నిర్వహించింది.




## 7ఎకరాల వరకు రైతు భరోసా రూ.905.89 కోట్లు నిధులు జమ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తొమ్మిది రోజుల్లో వానాకాలం రైతు భరోసా సహాయానికి పూర్తి నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా 5వ రోజు ఏడు ఎకరాల వరకు రైతుభరోసా నిధులను విడుదల చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం తెలిపారు. ఇందుకోసం మరో రూ.905.89కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసామని, దీని ద్వారా 2.64 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని మంత్రి పేర్కొన్నారు. కేవలం 5 రోజుల్లోనే రూ.7310.59 కోట్లు విడుదల చేసామని, ఇప్పటివరకు 65.12లక్షల మంది రైతులకు రైతు భరోసా సహాయం అందుకున్నారన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన రైతులకు కూడా రైతుభరోసా సహాయం అందచేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.



## మున్సిపాలిటీల అభివృద్ధే సిఎం లక్ష్యం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** హైదరాబాద్ సమీప మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) కె.రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సంబంధిత శాఖల సెక్రటరీలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టుపక్కల వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల అభివృద్ధిని పరిశీలించుటకు సిఎం ఆదేశాల మేరకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే ఈ పర్యటన ఉద్దేశమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. ఇటీవల కొన్ని గ్రామాలు ఒఆర్ఆర్ అవతలి వైపు, ఒఆర్ఆర్ పక్కన గల గ్రామాలు, జిహెచ్ఎంసిలో విలీనమైనందున ఆయా గ్రామాల మౌలిక సదుపాయాలు ఏ మేరకు అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకోవటానికి ఈ మున్సిపాలిటీని సందర్శిస్తున్నానని, ముందుగా శంషాబాద్ మున్సిపాలిటీని సందర్శిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. త్రాగునీటి సౌకర్యం సమీక్షించగా దానిపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీలలో పైప్ లైన్లను వేయాలని, అందుకు సంబంధించిన ఎస్టిమేట్లను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి కొరత లేకుండా కావలసిన నిధులను గ్రామపంచాయతీలకు, మునిసిపాలిటీలకు విడుదల చేస్తున్నట్లు వివరించారు.తదుపరి ముఖ్య కార్యదర్శి పన్ను వసూళ్లలో ఈ సంవత్సరం 23 శాతం అతి తక్కువగా చేయడంపై లక్ష్యాలను అధిగమించాలని, కొత్త ఇండ్ల అసెస్మెంట్‌లను చేయించి మున్సిపాలిటీల ఆదాయం పెంచాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ ఏ విధంగా ఉందని, ప్రజల నుండి సమస్యలు రాకుండా చూడాలని చెప్పారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వాటి పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో విద్యుత్ దీపాలు, వార్డుల్లో నాలాల శుభ్రత, తదితర అంశాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పనిచేయాలని అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచించారు. అనంతరం కోత్వాల్ గూడాలో నిర్మాణంలో ఉన్న హెచ్ఎండిఏ ఎకో పార్కును సందర్శించి అక్కడి పక్షుల పార్కులోని వివిధ దేశాల పక్షులు, గార్డెనింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని నిర్వాహకులకు తెలియజేశారు. అనంతరం రాజేంద్రనగర్ బుద్వేల్‌లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు.

ఈ పర్యటనలో రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇలంబర్తి, హెచ్ఎండిఏ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి హనుమంత్ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'కైటెక్స్' యూనిట్ల అవినీతి కెసిఆర్, కెటిఆర్‌లపై ఎసిబికి ఫిర్యాదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఔటర్ రింగ్ రోడ్డు టోల్ లీజు టెండర్లు, కైటెక్స్ గార్మెంట్స్ యూనిట్ల ఏర్పాటులో భారీగా అవినీతి జరిగిందని, బాధ్యులైన మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌లపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శుక్రవారం ఎసిబి డిజికి కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఔటర్ టోల్ టెండర్ పొందిన ఐఆర్‌బి ఇన్ ఫ్రా సంస్థ నుంచి, కైటెక్స్ గార్మెంట్స్ నుంచి బిఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో పెద్ద మొత్తంలో నిధులు అందాయని ఆరోపణలు చేశారు. కెసిఆర్, కెటిఆర్.. క్విడ్ ప్రోకోకు పాల్పడటం ద్వారా అధికారాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ఐఆర్‌బి ఇన్ ఫ్రా సంస్థకు 30 ఏళ్లపాటు ఔటర్ టోల్ వసూళ్లను అప్పగించడం పెద్ద కుంభకోణం అని, ఇందులో రూ.7,380 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు..నిర్వహణ ఖర్చు ఎక్కువ అయ్యే ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలో ఉంచి, ఆదాయం వచ్చే మార్గాన్ని ఐఆర్బీ ఇన్ ఫ్రా సంస్థకు కట్టబెట్టారని తెలిపారు. 2023 ఏప్రిల్ 27న ఐఆర్బీకి ఔటర్ టోల్ కాంట్రాక్ట్ దక్కితే.. 2023 జూలై 4న ఐఆర్బీ సంస్థ రూ.25 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్లు కొనుగోలు చేసిబిఆ ర్ఎస్ పార్టీకి ఇచ్చిందని, వారం రోజుల్లోనే ఆ డబ్బును బిఆర్ఎస్ విత్ డ్రా చేసుకుందని వివరించారు. తద్వారా క్విడ్ ప్రోకో చోటుచేసుకుందని పేర్కొన్నారు. కెసిఆర్, కెటిఆర్‌ల పై వెంటనే కేసులు నమోదు చేసి త్వరితగతిన విచారణ జరిపి అరెస్ట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోటూరి రవీందర్ గౌడ్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల జీవితాల్లో 'కొండంత' ఆశలు

### రూ.32 లక్షల చెక్కును అర్చకులు, ఉద్యోగులకు అందజేసిన మంత్రి కొండా సురేఖ




**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేవాదాయ శాఖలో కొన్ని సంవత్సరాల తరబడి పనిచేస్తున్న అర్చకులు, ఉద్యోగుల జీవితాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆశలు నింపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల దీర్ఘకాలిక కోరికను నెరవేర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి చెక్‌ను గురువారం అందజేశారు. 18మంది ఉద్యోగులకు అర్చక సంక్షేమనిధి ట్రస్టు ద్వారా గ్రాట్యుటీ, మెడికల్ సాయం అందజేశారు. రూ.32 లక్షల చెక్కును ఉద్యోగులకు కొండా సురేఖ ఇచ్చారు. విడివిడిగా వారికి ఆర్డర్ కాపీలు అందజేశారు. అనంతరం రిటైర్ అయిన ఉద్యోగుల ను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చక, ఉద్యోగుల సంక్షేమం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయివరకు గల దేవాలయాలలో పనిచేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఆమె చెప్పారు. వారికి మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యుటీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ధూప దీప నైవేద్య అర్చకులకు మరణానంతరం చెల్లించే గ్రాట్యుటి నిర్ధారించినట్టు చెప్పారు. మరణానంతరం చెల్లించు ఎక్స్‌గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింపు ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ నిధి కింద ఉద్యోగులకు.... మెడికల్ రీయింబర్స్‌మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు, మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుందన్నారు.

**మంత్రికి రుణపడి ఉంటాం: అర్చక, ఉద్యోగులు**

ఏండ్ల తరబడి పెండింగ్ ఉన్న సమస్యను తీర్చినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి తమకు కొండంత సాయం చేశారు. వివిధ పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి పథకానికి మే 28న అర్చక సంక్షేమ బోర్డు ద్వారా గ్రాట్యుటీ రూ.4 లక్షల నుండి రూ.8లక్షలకు పెంచడం హర్షణీయం. ఈ గ్రాట్యుటీ మొత్తమును సదరు ఉద్యోగి యొక్క బ్యాంకు ఖాతాలో ఏక మొత్తములో వారి సర్వీసు కాలమునకు లోబడి చెల్లించడం చాలా సంతోషకరమన్నారు. ఎవరైనా అకారణంగా చనిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ.20,000/–ల నుండి రూ.30,000/–లకు పెంచడం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## 24న టిపిసిసి నూతన కమిటీల సమావేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) నూతన కమిటీల సమావేశం ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో జరుగుతుందని టిపిసిసి తెలియజేసింది. సమావేశంలో ఎఐసిసి తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొంటారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో 24న ఉదయం 11 గంటలకు తొలుత టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం, అనంతరం టిపిసిసి సలహా కమిటీ సమావేశం జరుగుతుంది. మధ్యాహ్నం నూతనంగా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందించనున్నట్లు టిపిసిసి తెలియజేసింది.


## హామీల అమలు తర్వాతనే..స్థానిక ఎన్నికలు

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిర్వహించాలని బిఆర్ఎస్ మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ముందుగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు కావాలన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో మున్ముందు వానలు, వరదల పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని, ప్రస్తుత వరదలతో రిజర్వాయర్లు నింపేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సంగంబండ గేట్లకు, భూత్పుర్ రిజర్వాయర్ గేట్లను తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బ్రాస్ బ్యాండ్ పాసింగ్ ఔట్ పరేడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో పోలీసు బ్రాస్ బ్యాండ్ (కానిస్టేబుళ్లు) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిజిపి డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అకాడమీలో శిక్షణ పొందిన 53 మంది బ్రాస్ బ్రాండ్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. బ్రాస్ బ్యాండ్ అధికారులు ఇచ్చిన ప్రదర్శన చాలా అత్యున్నతంగా ఉందని, భవిష్యత్తులో రాష్ట్రంలో బెస్ట్ బ్యాండ్‌గా గుర్తింపు పొందుతారని ప్రశంసించారు. రాబోయే ఆగస్టు 15 అలాగే రిపబ్లిక్ డే, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భాలలో ఈ శిక్షణ పొందిన టీమ్ ద్వారా ప్రదర్శనలు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరు మందికి డిజిపి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అబిలాష బిస్త్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.




## కొండా దంపతులపై కాంగ్రెస్‌లో తిరుగుబాటు!

- నాయిని ఇంట్లో వరంగల్ ఎమ్మెల్యేల భేటీ
- వీడియోలతో సహా పిసిసి చీఫ్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్ రావు సొంత పార్టీ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో దూమారం రేపుతున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే లపై చేసిన వ్యాఖ్యలతో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రి సురేఖ మురళీధర్ రావులపై తిరుగుబాటు ప్రకటించినట్లు స్పష్టమవుతోంది. వరంగల్ నగరంలో గురువారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై నేతలు గరం అవుతున్నారు. ఈ మేరకు శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇంట్లో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, రేవూరి ప్రకాశ్ శ్రీరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి తదితరులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల కొండా దంపతుల తీరుపై సమావేశంలో పాల్గొన్న నాయకులు చర్చించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండా మురళిపై అధిష్టానికి ఫిర్యాదు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

**కొండా వివాదాస్పద వ్యాఖ్యలు :** రాహుల్ గాంధీ జన్మ దినాన్ని పురస్కరించుకుని గురువారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ పరకాల, స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకుని విమర్శించిన విషయం తెలిసిందే. అలాగే ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లు ఇజ్జత్ ఉంటే పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలంటూ కడియం, సారయ్యలను ఉద్దేశించి సవాల్ చేశారు. దీంతో కొండా వ్యాఖ్యలపై సొంత పార్టీ ప్రజాప్రతినిధులలో ఆగ్రహ జ్వాలలు మొదలయ్యాయి. ఈ క్రమంలో టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు జిల్లా ఎమ్మెల్యేలు మురళీ ప్రసంగం వీడియోలతో సహా ఫిర్యాదు చేశారు.

**పాపాలను మోయలేం–ఎమ్మెల్యేలు :** రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దంపతుల పాపాలను ఇక మోయలేమని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇంట్లో సమావేశం అయిన అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు మీడియా తో మాట్లాడారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై తక్షణ మే చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చాలాకాలం నుంచి వారి ని భరిస్తున్నామని, ఇక వారి పాపాలను మోయలేమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ లైను దాటే వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు కోరారు.

## అన్ని వేళ్లూ కెసిఆర్ వైపే

### గోనె ప్రకాష్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:**ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో అన్ని వేళ్లు కెసిఆర్ వైపే చూపిస్తున్నాయని మాజీ ఎంఎల్‌ఎ గోనె ప్రకాష్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. సిట్ అధికారులు శుక్రవారం గోనె ప్రకాష్ వాంగ్మూలం రికార్డు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..తన ఫోన్ కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేయించిందన్నారు. ఈ కేసులో నిందితులైన పోలీసులు టి.ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌లకు రిటైర్డ్ అయినా బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి పోస్టింగ్‌లు ఇచ్చిందని, అలాగే మరో నిందితుడు డిఎస్‌పి ప్రణీత్‌రావుకు అక్రమంగా పదోన్నతి కూడా ఇచ్చారని ఆరోపించారు. కెసిఆర్ మెప్పుకోసం వీరంతా రాజకీయ, సినిమా, జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ కనుసన్నల్లోనే జరిగిందని అన్నారు. ట్యాపింగ్ చేసిన ఆడియోలను కెసిఆర్‌తో పాటు మాజీ ఎంపి సంతోష్ రావులకు ఇచ్చారని తెలిపారు. నాడు ఓటుకు నోటు అంశం ఈ ఫోన్ ట్యాపింగ్ ద్వారానే వెలుగులోకి వచ్చిందని కామెంట్ చేశారు. అదేవిధంగా సొంత పార్టీ నేతలు ఎంఎల్‌సి కవిత,పైలెట్ రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు ఫోన్లకు కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని పెద్ద పెద్ద బిజినెస్మెన్లు, సినిమా వాళ్ల ఫోన్లను కూడా వదిలిపెట్టలేదని అన్నారు. ఎలాగైనా హ్యాట్రిక్ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఫైర్ అయ్యారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఫోన్ ట్యాపింగ్ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**ఐదో సారి విచారించిన సిట్..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎ–1 నిందితుడిగా ఉన్న ఎస్ఐబి మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావును సిట్ అధికారులు ఐదవసారి శుక్రవారం ఎనిమిది గంటల పాటు విచారించారు. విచారణలో ప్రభాకర్‌రావు సిట్ అధికారులకు సహకరించడంలేదని తెలిసింది.దీంతో పాటు బిజెపి పార్టీకి చెందిన ఇద్దరిని నుంచి వాంగ్మూలం తీసుకున్నారు.

## ముంపు గ్రామాలు తిరిగి తెలంగాణలోకి...

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పోలవరం ప్రాజెక్టు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్త సర్వే నిర్వహించాలని సూచించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సోమాజి గూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్రంలో తలెత్తే ముంపుపై జాయింట్ సర్వేచేసి ముంపు బాధితులకు మెరుగైన పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించాలని, పోలవరం ప్రాజెక్టు డిశ్చార్జి కెపాసిటీని ఎపి ప్రభుత్వం అక్రమంగా 50లక్షల క్యూసెక్కులకు పెంచే ప్రయత్నం చేస్తోందని, పోలవరం జాతీయ ప్రాజెక్టు నేపథ్యంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, ఆ ప్రయత్నాలను అడ్డుకోవాలని రౌండ్ టేండ్ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో భద్రాచలం డెవలప్‌మెంట్ ఫోరం, ఐదు గ్రామ పంచాయతీల హక్కుల సాధన సమితి నాయకులు జంగిలి సంపత్, ఆవులూరి సత్యనారాయణ, దాసరి బాలకృష్ణ, వివిధ ప్రజాసంఘాల నాయకులు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.






తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవనం గేట్ వద్ద జై జవాన్... జై కిసాన్ పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీ బోర్డును శుక్రవారం రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి ఆసక్తిగా పరిశీలిస్తున్న దృశ్యం.

**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ**
టెండర్ నోటీసు నెం. 03/2025-26 OF DEE/OP/HABSIGUDA

హబ్సిగుడ డివిజన్, హబ్సిగుడ సర్కిల్‌లోని హబ్సిగుడ & ఉప్పల్ సబ్ డివిజన్‌లోని హబ్సిగూడ & ఉప్పల్ భగాయత్ సెక్షన్ యొక్క వివిధ విభాగాలు టెండర్ **1. SP.No.05/25-26** (జనరల్) వార్షిక నివారణ నిర్వహణ, బ్రేక్‌డౌన్ నిర్వహణ మరియు 3-వే, 5-వే ఫ్యాక్టరీ మరమ్మతులు లేదా ఏదైనా ఇతర కాన్ఫిగరేషన్ RMU (ప్రొపెరిటరీ స్పేర్స్ యొక్క యూనిట్ విలువ (అనుబంధం-I) & లేబర్‌తో కూడిన కన్స్యూమబుల్స్ / మైనర్ స్పేర్స్(అనుబంధం-II) కోసం రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనవి. పైన పేర్కొన్న టెండర్ల అమ్మకానికి చివరి **తేది: 28.06.2025 నుండి 17:00 గంటల వరకు**. మరింత సమాచారం డివిజనల్ కార్యాలయం నుండి పొందవచ్చు. ఇంజనీర్/ఓపి/హబ్సిగూడ. సంప్రదిచవలసిన నెం. శ్రీ, డిఇఇ/ఓపి/హబ్సిగూడ. ఫోన్ నం. 9440813131, ఇమెయిల్ ఐడి: dehabsiguda131@gmail.com

DIPR R.O. No. : 3901-PP/CL/ADVT/1/2025-26, Date: 20-06-2025 సం/- డిఇఇ/ఓపి/హబ్సిగూడ.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.9, చార్మినార్ జోన్.

NIT No. 17/EE.Div.NO.9/GHMC/24-25 షార్ట్ టెండర్ నోటీస్ తేది: 19.06.2025

**పని వివరణ:** నిర్వహణ పని (08) నెం.లు, **అంచనా విలువ:** రూ.36.32లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** ప్రారంభ తేది: 20.06.2025న మ.03.00గం.ల నుండి, ఆఖరి తేది & సమయం: 23.06.2025న మ.03.00గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** శ్రీ జి.హరి కిషోర్, సెల్ నెం. 9849906768. జతపరచబడింది: పనుల వివరాలు కాపీ.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-9, సిఆర్‌జెడ్, జిహెచ్ఎంసి.**

DIPR R.O. No. : 3870-PP/CL/ADVT/1/2025-26, Date: 20-06-2025

ప్రజాపక్షం
శనివారం, 21 జూన్

# యుద్ధాలతో బాల్యం ఛిద్రం

దేశాలు ఆధిపత్య పోరాటం చేస్తుంటే, బాధిత ప్రజలు క్షణమొక యుగంగా రోజులు దొర్లిస్తున్నారు. అక్కడ బాల్యం ఛిద్రమవుతున్నది. ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక ప్రకారం, ఒక్క గాజా ప్రాంతంలోనే పిల్లలపై హింస గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది. వారు చదువుకునే పాఠశాలలపై దాడులు... గాయపడి చికిత్స పొందుతున్న ఆసుపత్రులపై దాడు లు... చివరికి శరణార్థి శిబిరాలపైనా దాడులే. ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న ఈ మారణహోమంలో పాలస్తీనా పిల్లలే సమిధలు. గాజాలో ఇజ్రాయెల్ సైన్యం పిల్లల నవ్వులపై తుపాకీ గురిపెడుతున్నది. విద్యను నిలువునా నరికేస్తున్నది. వారి ఉజ్వల భవిష్యత్తును సజీవసమాధి చేస్తున్నది. తల్లి ఒడిలో ఆటలాడాల్సిన చిన్నారులు బాంబుల మోతలకు ఉలిక్కిపడుతున్నారు. ఏమయిందో అర్థమయ్యేలోపే, శిథిల భవనాల కింద సజీవ సమాధులవుతున్నారు. వాళ్ల బాల్యం రక్తమోడుతున్నది. 2024లో పిల్లలపై హింస ఏకంగా 25 శాతం పెరిగినట్టు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. లెక్కకురాని, ఎవరూ పట్టించుకోని ఘటనలు ఇంతకు రెట్టింపు అన్నది చేదు నిజం. పాఠశాలలకు పరుగులు తీయాల్సిన కాళ్లు నిస్సహాయంగా, శవాల మధ్య తడబడడానికి ఇజ్రాయెల్ సామ్రాజ్యవాద ధోరణే కారణం. అక్కడ కాలిపోతున్నవి భవనాలు మాత్రమేకాదు.. పిల్లల కలలు, నవ్వులు, కేరింతలు కూడా. వాస్తవానికి, యుద్ధం ఎప్పటికీ అనర్థదాయకమే. విధ్వంస కాండ ప్రగతికి అడ్డుగోడ. బాలల హక్కులపై దాదాపు అన్ని ప్రపంచ దేశాల్లోనూ ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. వారి మెరుగైన జీవితాల కోసం ఎన్నో పథకాలు ఉన్నాయి. ఇవే చట్టాలు... పథకాలు తాము శత్రువులుగా చూస్తున్న దేశాల్లోని బాలలకు కూడా ఉంటాయన్న కనీస జ్ఞానం యుద్ధోన్మాద దేశాలకు ఎందుకు ఉండదో? గాజా స్ట్రిప్‌లో పిల్లలపై 41,370 అత్యంత తీవ్రమైన హింసాత్మక ఘటనలు నమోదయ్యాయన్న ఐక్యరాజ్యసమితి నివేదిక ఆందోళన కలిగిస్తున్నది. హత్యలు... శారీరక హింసలు.. దూషణలు... లైంగిక దాడులు.. ఇలా, చిత్రహింసలకు ఇజ్రాయెల్ సైనికులు ఏ ఒక్క మార్గాన్నీ విడిచిపెట్టలేదు. హమాస్‌పై యుద్ధం పేరుతో, గాజాలోని జనావాసాలు, పాఠశాలలు, ఆసుపత్రులపై దాడులు ఇజ్రాయెల్ పైశాచికత్వానికి పరాకాష్ట. ఇజ్రాయెల్ సైన్యాన్ని ఐక్యరాజ్యసమితి 'బ్లాక్ లిస్ట్'లో పెట్టడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ప్రపంచ దేశాలు అందిస్తున్న మానవ తాసాయాన్ని కూడా గాజాలో పిల్లలకు అందకుండా అడ్డుకుంటూ, ఆహారం కోసం వెళ్లిన వారిపై తుపాకీ గుళ్లు కురిపిస్తున్న ఇజ్రాయెల్ సైన్యం వికృతరూపం ప్రపంచ పటంపై ఇప్పటికే ఆవిష్కృతమైంది. ఇలా యుద్ధంతో బాల్యం మసకబారుతున్న వైనం కేవలం గాజాకు మాత్రమే పరిమితం కాలేదు. కాంగో, సొమాలియా, నైజీరియా, హైతీ వంటి ఎన్నో దేశాల్లోనూ కనిపిస్తున్నది. విదేశీ దాడులు లేదా అంతర్యుద్ధాలు... కారణాలు ఏవైనా, బాలలే మొదటి బాధితులు. పెన్ను పట్టుకొని పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లల చేతికి గన్నులిచ్చి యుద్ధభూమికి తరలిస్తున్న దుర్మార్గం. అస్తిత్వపోరాటంలో బాల్యం అంటే ఏమిటో తెలియని పిల్లల దైన్యం. యుద్ధాలకు ముగింపు పలికితేనే వారికి ఊరట. మెరుగైన భవిష్యత్తుకు బాసట. స్వలాభాల కోసం దేశాలను రెచ్చగొట్టి, యుద్ధాలను ప్రోత్సహించే విధానాలకు తెరపడాలి. యుద్ధ బాధిత ప్రాంతాల్లోని పిల్లలకు తక్షణ సాయాన్ని అందించే ప్రత్యేక వ్యవస్థ రావాలి. ఇజ్రాయెల్ వంటి యుద్ధోన్మాద దేశాలను అంతర్జాతీయ సమాజమే కట్టడి చేయాలి. వెలివేసి... ఏకాకులను చేసి... దారికి తేవాలి. సమస్య ఏదైనా, యుద్ధం ఎన్నటికీ పరిష్కారం కాదన్న వాస్తవాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాలి. చర్చలు, సంప్రదింపులతో శాంతి స్థాపనకు కృషి చేయాలి. దేశం ఏదైనా బాలలంతా ఒక్కటే. బాల్యం అత్యంత బాల్యాన్ని దోచుకునే హక్కు ఎవరికీ లేదు. వారిపై హింస అసలే పనికిరాదు. ఛిద్రమవుతున్న బాల్యానికి కొత్త ఊపిరిపోసి, సుందరమైన భవిష్యత్తు నిర్మాణానికి ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలి. యుద్ధ కారణాలపై చర్చలు జరపాలి. భేదాభిప్రాయాలను తొలగించుకోవాలి. మైత్రీ సంబంధాలు పునరుద్ధరించుకోవాలి. అప్పుడే బాలలపై హింస తగ్గుతుంది. బాల్యం కొత్త చిగురులు తొడుగుతుంది.

# ప్రభుత్వ సమాచారంలో ఎఎన్ఐ అనధికార గుత్తాధిపత్యం

**అవని బన్సల్**

భారతదేశం – పాకిస్తాన్ సంఘర్షణపై ఇటీవల వివిధ దేశాలకు వెళ్లిన అఖిలపక్ష ప్రతినిధి బృందం వీడియోలలో ఒక విషయం సర్వసాధారణంగా కనిపించింది. అది ఏషియన్ న్యూస్ ఏజెన్సీ (ఎఎన్ఐ) లోగో. కాబట్టి సహజంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. ఒక ప్రైవేట్ కంపెనీ అయిన ఒక వార్తా సంస్థ ఎఎన్ఐ (ట్రస్ట్ ద్వారా నడిచే ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పిటిఐ) వంటి వాటికి భిన్నంగా) ప్రభుత్వ సంబంధిత అధికారిక వార్తలను కవర్ చేయడంలో అనధికార గుత్తాధిపత్యాన్ని చెలాయించగలదా? పిటిఐ, ఇండో ఏషియన్ న్యూస్ సర్వీస్ (ఐఎఎన్ఎస్), ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి), లేదా యునైటెడ్ న్యూస్ ఇండియా (యుఎన్ఐ) వంటి ఇతర వార్తా సంస్థలు ఎందుకు ఆ కవరేజ్‌కు దూరంగా ఉన్నాయి? అధికారిక ప్రతినిధి బృందాలతో వెళ్ళేందుకు భారత ప్రభుత్వం వారిని ఆహ్వానించలేదా? లేదా వారిని ఆహ్వానించినప్పటికీ, వారు తమ సొంతంగా ఖర్చులు భరించాల్సిందిగా కోరిందా? అలాగైతే వారికి వాటిని కవర్ చేయడానికి నిధులు లేవా? భారత ప్రభుత్వం ఎవరినీ 'ఆహ్వానించనట్లయితే', ఎఎన్ఐకి వనరులు ఉన్నందున తానంతట తానుగా వెళ్ళినట్లయితే, ఒక ఏజెన్సీకి మాత్రమే అలాంటి అనుమతి ఇవ్వడం ద్వారా సమాన అవకాశాలను దెబ్బతీయడం సమంజసమేనా? అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే ప్రజాధనంతో నిధులు సమకూర్చబడిన ప్రభుత్వ ఆధీనంలోని పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ దూరదర్శన్‌ను ఎందుకు విస్మరిస్తున్నారు? కనీసం ఒక జర్నలిస్టుల బృందానికైనా అధికారిక ప్రతినిధి బృందాలతో వెళ్ళేందుకు భారత ప్రభుత్వం నిధులు సమకూర్చగలదు కదా?

ఈ ప్రశ్నలు ఇటీవల జరిగిన అధికారిక అఖిలపక్ష ప్రతినిధి బృందం కవరేజీకి మాత్రమే పరిమితం కావు. ఎఎన్ఐ ఇతర అన్ని సంస్థల ఖర్చుతో అనవసరమైన ప్రయోజనాన్ని పొందుతున్నట్లు అర్థం చేసుకోవడానికి ఇవి ప్రాథమికమైనవి. సారాంశంలో సమస్య ఏమిటంటే కేవలం ఒక వార్తా సంస్థ మాత్రమే అన్ని లేదా ఏదైనా ప్రభుత్వ సంబంధిత అధికారిక కార్యక్రమం/వైఖరిని ప్రత్యేకంగా కవర్ చేయడం రాజ్యాంగబద్ధంగా అనుమతించబడదు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. భారత ప్రభుత్వం , ఎఎన్ఐ మధ్య ఏదైనా స్పష్టమైన ఒప్పందం నుండి ఈ 'ప్రత్యేకం' ఉత్పన్నం కాకపోవచ్చు. కానీ 'అధికారిక ప్రభుత్వ సంబంధిత కార్యక్రమాలను' ప్రసారం చేయడానికి సమాన అవకాశాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏమీ చేయకపోవడం పరోక్షంగా ప్రభావశీలమైన గుత్తాధిపత్యాన్ని సృష్టించినట్లే. ఎఎన్ఐ 'లాభం' కోసం పనిచేస్తుంది. అది ఇతర వార్తా సంస్థలు, మీడియా, వినియోగదారులు మొదలైన వాటికి సమాచారాన్ని 'ఫీజు' తీసుకొని విక్రయిస్తుంది. కాబట్టి పిఐబి లేదా దూరదర్శన్ లాగా ఇది ప్రభుత్వ ఆధీనంలో లేదు. ఎఎన్ఐ తన సమాచారంపై హక్కును క్లెయిమ్ చేస్తుంది, తద్వారా దాని కంటెంట్‌లో ఏదైనా వినియోగదారుల ద్వారా కాపీరైట్ సవాళ్లకు దారితీస్తుంది అది సముచితమే.

కానీ ఇక్కడ సమాచారం 'అధికారిక ప్రభుత్వ కార్యక్రమం/వైఖరి' అయినప్పుడు, ప్రమాదంలో ఉన్నది ప్రజల తమ స్వంత ప్రభుత్వం, దాని కార్యకలాపాల గురించి తెలుసుకునే హక్కు అనేది ప్రశ్న. ఇప్పుడు, ఎఎన్ఐకి ఎక్కువ వనరులు ఉన్నాయి. తద్వారా ఎవరూ లేని చోట తన ప్రతినిధిని పెట్టే సామర్థ్యం ఉంది. కాబట్టి సమాన అవకాశాలు, స్వేచ్ఛా ప్రజాస్వామ్యంలో సమర్థవంతమైన పోటీదారుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనం ఉండాలి. కానీ, ఇది ప్రభుత్వ సంబంధిత ప్రసారాలతో సహా అన్ని రకాల సమాచారానికి విస్తరించవచ్చా? ఉదాహరణకు, ఇండియా–ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లను ప్రసారం చేసేందుకు జియోసినిమాకు నిర్దిష్ట డిజిటల్ హక్కులు ఉన్నాయి. కానీ సోనీ కూడా టెలివిజన్ ప్రసార హక్కులను కలిగి ఉంది. బిసిసిఐ వివిధ బ్రాడ్‌కాస్టర్‌లతో ఒప్పందాలను కుదుర్చుకుంటుంది. అయితే సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వార్తా సంస్థలతో అలాంటి ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకుందా?



చాలా మటుకు, అలాంటివి ఏవీ లేవు. భారత ప్రతినిధి బృందాలను వివిధ దేశాలలో కవర్ చేయడానికి, లేదా అదే విధంగా, ప్రధానమంత్రుల అధికారిక విదేశీ పర్యటనలను కవర్ చేయడానికి జర్నలిస్టుల బృందాన్ని పంపడానికి ఎఎన్ఐకి మాత్రమే 'వనరులు' ఉన్నాయనేది ఏకైక వాదన.

కానీ ఈ అధికారిక పర్యటనలను కవర్ చేయడానికి పరోక్షంగా ఒక వార్తా సంస్థను మాత్రమే అనుమతించడం ద్వారా, ఎఎన్ఐకి అనధికార గుత్తాధిపత్య హోదా కల్పించబడింది. ఇది సహజంగా జర్నలిస్టులు, మీడి యా సంస్థలు, వార్తా సంస్థలు, దేశ ప్రజలు అడగవలసిన కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు దారితీస్తుంది.

మొదటిది, ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలైన పిఐబి లేదా దూరదర్శన్ ఎందుకు అన్ని ప్రభుత్వ సంబంధిత వార్తలను అధికారికంగా ప్రసారం చేయకూడదు? కచ్చితంగా, వాటికి ప్రజల నిధులు సమకూర్చబడుతున్నందున, ప్రైవేట్ కంపెనీల డబ్బు కాకుండా ప్రజల డబ్బును అన్ని ప్రభుత్వ సంబంధిత సమాచారాన్ని కవర్ చేయడానికి ఉపయోగించాలి. ఏమైనా, ఈ ప్రభుత్వ సంస్థలలో చాలా ప్రజాధనం పెట్టబడుతోంది. కాబట్టి అవి ఆ పర్యటనల నుండి ఎందుకు దూరంగా ఉన్నాయి. ఈ సంస్థల వైఫల్యాన్ని పరోక్షంగా ప్రభుత్వమే అంగీకరించడం కాదా?

రెండవది, ఎఎన్ఐకి మాత్రమే పిఎంఒ లేదా భారత ప్రభుత్వ విదేశీ పర్యటనలను కవర్ చేయడానికి వనరులు ఉన్నందున, మన స్వంత ప్రభుత్వం గురించి ప్రజలకు సమాచారమంతా ప్రవహించే ఒక వాహకంగా వ్యవహరించడానికి వారికి అనుమతి ఇవ్వబడుతుంది. ఇది నకిలీ సమాచారం, మెటా నియంత్రణ కథనం, ప్రభుత్వ అనుకూల పక్షపాతం, క్విడ్ ప్రో కో, వార్తా సంస్థకు పరస్పర లాభం కలిగించే ఏర్పాటును కల్పిస్తుంది. ఎందుకంటే ఈ ఏర్పాటు ప్రభుత్వం నుండి ఏకపక్ష సమాచార ప్రవాహాన్ని సృష్టిస్తుంది. పోటీ లేని కారణంగా అది ప్రశ్నించబడదు.

మూడవది, ఎఎన్ఐ అన్ని ఖర్చులను భరిస్తున్నప్పటికీ, ప్రజా సమాచారం వాహకంగా మారడం ద్వారా, అది ఇతర వార్తా సంస్థలకు ఆ సమాచారాన్ని విక్రయించే ధరను నిర్ణయించే ఏకైక నిర్ణాయకారి అవుతుంది. ఇది వార్తా మార్కెట్‌లో గుత్తాధిపత్యంగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ప్రభుత్వ సమాచారాన్ని ప్రత్యేకంగా తను పొందడం, తరువాత లాభం కోసం దానిని వినియోగించుకునే వలయాన్ని ఏర్పాటు చేస్తుంది.

నాల్గవది, ప్రత్యేకమైన కంటెంట్ యాజమాన్యాన్ని కలిగి ఉండటం. ఇది భారత ప్రభుత్వానికి సంబంధించినది కాబట్టి స్వేచ్ఛగా లభ్యం కావాలి. ఎఎన్ఐ కొంత మంది వినియోగదారులు ఆ కంటెంట్‌ను ఉపయోగించకుండా కాపీరైట్ క్లెయిమ్ చేస్తూ నిషేధించగలదు. తద్వారా భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛపై మరింత భయంకరమైన ప్రభావాన్ని సృష్టిస్తుంది.

> ఒక ప్రజాస్వామ్యంలో, ఏదైనా ఒక వార్తా సంస్థ, అది కూడా ఒక ప్రైవేట్ కంపెనీ, ప్రభుత్వ సంబంధిత సమాచా-రాన్ని కవర్ చేయడానికి ఏకైక వనరుగా మారడానికి అనుమతించడం ఏమాత్రం సమంజసం కాదు. ఏదైనా ఒక ఏజెన్సీ ప్రభుత్వానికి గొంతుకగా, లేదా ఇంకా ఘోరంగా, దాని ప్రతినిధిగా మారడానికి అనుమతించడం ద్వారా, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛకు ఒక ప్రమాదకరమైన ఉదాహరణ సృష్టించబడుతోంది.

ప్రభుత్వ సంబంధిత సమాచారంపై ఈ ప్రభావవంతమైన గుత్తాధిపత్యం వార్తలలో పెద్ద వక్రీకరణలకు, ఎంపిక చేసిన ఫుటేజ్‌ల విడుదల, అధికారిక కార్యక్రమాల పూర్తి వీడియోలను క్లెయిమ్ చేయడానికి అవకాశాలు లేకపోవడం మొదలైన వాటికి దారితీస్తుంది. తద్వారా ప్రజలు, వారి ప్రభుత్వం మధ్య అపనమ్మకాన్ని సృష్టిస్తుంది.

ఈ భయాలన్నీ అతిశయోక్తి, అన్యాయమైనవి అని వాదించినప్పటికీ (అంగీకరిస్తున్నప్పటికీ), ఎఎన్ఐకి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వబడదు అనే అభిప్రాయాన్ని కలుగజేయటం ప్రభుత్వ కర్తవ్యం కాదా?

భారత ప్రభుత్వం ఒక నియంత్రిత ఏకపక్ష సమాచార ప్రవాహాన్ని ఎంపిక చేసిన వారి ద్వారా నిర్ధారించడానికి బదులుగా, సమాన అవకాశాలను సృష్టిస్తున్నట్లుగా కనిపించడానికి, భారత ప్రభుత్వం ఈ క్రింది వాటిని పరిగణించవచ్చు:

1. ప్రభుత్వ సంబంధిత సమాచారం ప్రసారం చేయవలసి వచ్చినప్పుడల్లా, వివిధ వార్తా సంస్థలను ఆహ్వానించాలి, వారి ప్రాథమిక ఖర్చులను భరించాలి. ప్రభుత్వ సంబంధిత సమాచారం క్రికెట్ వంటి 'వినోదం' కాదు, దానికి సమాన, ఉచితంగా లభించడాన్ని నిర్ధారించడం పత్రికా స్వేచ్ఛ, ఆర్టికల్ 19కు విస్తృతంగా పునాది కావాలి.

2.వనరులు ఒక ప్రధాన పరిమితి అయితే, భారత ప్రభుత్వం ప్రభుత్వ ఖర్చుతో ప్రభుత్వ ఆధీనంలోని సంస్థల నుండి ఒక అధికారిక బ్రాడ్‌కాస్టర్‌ను అనుమతించి, ఇతర అన్ని వార్తా సంస్థలు దాని నుంచి తీసుకునేందుకు అనుమతించినట్లయితే కవర్ చేయడానికి స్వేచ్ఛగా ఉండవచ్చు. కాబట్టి ఉదాహరణకు, దూరదర్శన్ అన్ని ప్రభుత్వ సంబంధిత కార్యక్రమాలను తప్పనిసరిగా కవర్ చేసి, వాటిని కవర్ చేయడానికి లేదా ఈవెంట్‌లో ఉండటానికి వనరులు లేని ఇతరులతో పంచుకోవాలి, అదనంగా ఎఎన్ఐ లేదా అక్కడ ఉండాలనుకునే ఇతరులు ఉన్నప్పటికీ ఎటువంటి హాని లేదు.

ఇది రాజ్యాంగం 'ప్రభుత్వ సంబంధిత సమాచారానికి అందుబాటులోఉండడం' ఒక వైపు, 'న్యాయమైన అవకాశం' మరోవైపు మధ్య సమతుల్యతను నిర్వహించడానికి అవసరమైన 'సమతుల్యత' అవుతుంది.

3. ప్రభుత్వ సంబంధిత సమాచారం కవరేజీపై తన వైఖరిని స్పష్టం చేస్తూ భారత ప్రభుత్వం ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలి. నేరుగా చేయలేనిది, స్పష్టమైన విధానం లేకుండా పరోక్షంగా చేయడానికి అనుమతించబడకూడదు. ఇది ఎల్లప్పుడూ ఆధిపత్య సంస్థచేత దుర్వినియోగం చేయబడుతుంది. ఇతర సంస్థలను పణంగా పెట్టే అనధికార గుత్తాధిపత్యాన్ని సృష్టిస్తుంది.

ఎఎన్ఐ భారత ప్రభుత్వం అనధికారికంగా ఎంపిక చేయబడిన వార్తా సంస్థగా మారినట్లయితే, ప్రభుత్వంలోని మంత్రులందరూ, ప్రధాన ప్రతిపక్ష సభ్యులు మొదలైనవారు కూడా ఎఎన్ఐ జర్నలిస్టులను పిలవడానికి, వారికి ప్రత్యేక బైట్లు లేదా ప్రభుత్వ సంబంధిత సమాచారానికి పొందేందుకు అవకాశం కలిగి ఉంటారు. ఇది గుత్తాధిపత్య వలయాన్ని మరింత బలోపేతం చేస్తుంది. భారత ప్రజలకు తమ ప్రభుత్వాల గురించి, దాని అధికారిక కార్యకలాపాల గురించి తెలుసుకునే హక్కు ఉంది. ఎఎన్ఐ ఎంత పెద్దది కాబట్టే, పిల్లి మెడలో గంట ఎవరు కడతారు? అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతుంది.

ఈ విషయంపై ఇతర వార్తా సంస్థల ఇప్పటి వరకు పాటిస్తున్న మౌనం ఎందుకంటే దీనిపై ఎవరైనా అడిగితే ఎవరైనా ప్రభుత్వ ఆగ్రహానికి గురై అదుపులో ఉంచబడుతారనే భయాన్ని అది సూచిస్తుంది. కాబట్టి, ప్రజాస్వామ్య స్తంభాలను రక్షించాలంటే, ప్రజల ఉద్యమం మాత్రమే సమాధానం. ఎవరో ఒకరు నాయకత్వం వహించవలసి ఉంటుంది. ఇది చేయగల స్థానంలో ఉన్నవారి మౌనం ప్రభుత్వంతో వారు భాగస్వాములైనట్లు స్పష్టం చేస్తుంది.

(ది లీఫ్‌లెట్ సౌజన్యంతో...)

# యోగాను ఆదరించండి... మోదీ రాజకీయాన్ని నిరసించండి

**జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం**

ఈ ఉత్సవానికి మోదీ ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నారు. మోదీ ప్రాపకం కోసం ఉవ్విళ్లూరుతున్న చంద్రబాబు ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గత నెల రోజులుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అంతా యోగా చుట్టూ తిరుగుతున్నది. మంత్రు లు, శాసన సభ్యులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ యంత్రాంగం అంతా యోగా కోసం 2 కోట్ల మందిని సమీకరించే పనిలో తల మునకలై వున్నారు.

ఈ యోగా వెనుక అనేక కోణాలు కనిపిస్తున్నాయి. యోగాలో వ్యాయామం వుంది. ధ్యానం వుంది. ఆధ్యాత్మిక ముక్తి మార్గం వుంది. అంతకుమించి వ్యాపారం వుంది. కార్పొరేట్ల ప్రయోజనాలు వున్నాయి. అంతిమంగా మోదీ స్వార్థ పూరిత రాజకీయం వుంది. మోదీని మెప్పించి తమ పబ్బం గడుపుకోవాలనే రాష్ట్ర రాజకీయం వుంది. ఈ కోణాలను మరుగు పరిచే ప్రయత్నాలు ఎన్ని చేసినా అవి తమదైన రూపంలో ప్రత్యక్షమవుతూనే వున్నాయి. ఇలా బహురూపిగా మారిన యోగా రకరకాల కారణాల రీత్యా వివిధ తరగతుల ప్రజల్ని ఆకర్షిస్తున్నది.

మన సామాజిక ఆర్థికాభివృద్ధి క్రమంలో శారీరక శ్రమ చేయనివారు పెరుగుతున్నారు. గ్రామీణ పేదలు, వస్తూత్పత్తి చేసే పారిశ్రామిక కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు మాత్రమే శారీరక శ్రమజీవులు ఉన్నారు వారికి యోగా అవసరం అంతగా లేదు. వివిధ రంగాల మధ్య తరగతి వేతన జీవులు శారీరక శ్రమకు దూరం అయ్యారు. అలాంటి వారికి యోగా ఒక వ్యాయామ సాధనంగా ఆకర్షిస్తుంది. మన సమాజంలో నానాటికి వృద్ధుల సంఖ్య పెరుగుతున్నది. వారు వృద్ధాశ్రమాలలో వున్నా, మరోచోట వున్నా వారికి వ్యక్తిగతంగా శ్రమ చేయడానికి యోగా అనువైన సాధనం అయ్యింది. ఇప్పుడు మన బడి పిల్లలు కూడా వ్యాయామానికి అవసరమైన ఆటపాటలు డ్రిల్లు క్లాసులు లేకపోవడంతో పాఠశాలలు యోగాను ఆశ్రయిస్తున్నాయి. అదొక గౌరవప్రదమైన శిక్షణగా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. అదనపు ఫీజులు చెల్లించి యోగాభ్యాసం చేయిస్తున్నారు.

కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగాలకు యోగాను అవలంభించమని ప్రచారం చేస్తున్నాయి. ఆ ఉద్యోగులు కూడా అది తప్పనిసరి అవసరంగా భావిస్తున్నారు. కార్పొరేట్ యాజమాన్యం తమ ఉద్యోగులకు పని ఒత్తిడి పెంచింది. ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందో తెలియని ఆందోళనకు గురిచేసింది. పనిగంటల తగ్గింపు, రిక్రియేషన్ కార్యకలాపాల ద్వారా పని ఒత్తిడి తగ్గించడానికి బదులు వీరికి తాత్కాలిక ఉపశమనంగా యోగాను, ధ్యానాన్ని పరిష్కారంగా వారి ముందు పెట్టి, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే సాధనంగా యోగాను వినియోగించుకున్నారు. ఇలా శారీరక శ్రమలేని తరగతులు, మానసిక ఒత్తిడికి గురవుతున్న తరగతులకు యోగా తప్పనిసరి అవసరంగా కనిపిస్తున్నది. దీనికి కారణమైన సామాజిక, ఆర్థిక కారణాల నుంచి దృష్టి మళ్లించే సాధకంగా యోగా వినియోగపడుతున్నది. ఈ కారణాల రీత్యా మధ్య తరగతి వేతనజీవులు వృద్ధులు పాఠశాల పిల్లలు యోగాను ఎంచుకుంటున్నారు 'ఆచరిస్తున్నారు'. తక్షణ ఉపశమనాన్ని పొందుతున్నారు.

యోగా, ధ్యానం పూర్తిగా వ్యక్తిగతమైనవి. అయితే ప్రారంభంలో నేర్చుకునేటప్పుడు మాత్రమే దానికి కొంత మేరకు గురువు అవసరం వుంటుంది. దానికి స్థానికంగా చాలా మంది గురువులు ఉన్నారు. వారు తగు ఫీజుతో శిక్షణ ఇస్తున్నారు. దేనికైనా వ్యాపారం చేయగల నేర్పరితనం మన పెట్టుబడిదారి వ్యవస్థకు వుంది. యోగాను కూడా వారు వ్యాపారం చేశారు. ప్రయివేటు వైద్యం దోపిడీలాగా ఈ ప్రైవేటు యోగా వ్యాపారం కూడా విపరీతమైన దోపిడీకి నిలయం అయ్యింది. ప్రపంచవ్యాప్తంగా యోగా చుట్టూ 86,000 కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్నది. దీనికి ఆయుర్వేదాన్ని, గోమూత్రాన్ని జత చేసి మరీ విక్రయిస్తున్నారు. ఇప్పుడు యోగా నేర్చుకోవడానికి ఖరీదైన ఆన్‌లైన్ కోర్సులు వచ్చాయి. యోగా చెయ్యడానికి మాట్స్ వ్యాపారం వచ్చింది. యోగా దుస్తుల వ్యాపారం జోరుగా సాగుతున్నది. దేశంలో ఈ వ్యాపారంలో రాందేవ్ బాబాలు, శ్రీశ్రీ రవిశంకర్‌లు అగ్రభాగాన వున్నారు. వారు సాధారణ బాబాలు కాదు. మోదీ ప్రభుత్వ ప్రాపకం వున్న బాబాలు. వీరి ప్రమేయంతో నడుస్తున్న సంస్థలు వెయ్యి కోట్లకు పైబడి ఆస్తులను పోగేసుకున్నాయి. యోగాను కార్పొరేట్ వ్యాపారంగా నడుపుతున్నారు. దీనిని మోదీ రాజకీయంతో జత చేసి మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరింప చేసుకుంటున్నారు.



మోదీ ఏ నినాదం ఇచ్చినా, ఏ కార్యక్రమం తలపెట్టినా అందులో రాజకీయం వుంటుంది. స్వప్రయోజనం వుంటుంది. యోగాకు ప్రజాదరణ కల్పించి దానిని తన ఎన్నికల ఖాతాలో వేసుకోవాలని ఆయన భావిస్తున్నారు. దేశాన్ని విశ్వగురు చేస్తానని మోదీ ప్రకటించారు. దానికి వికసిత్ భారత్‌ను నినాదం చేశారు. అంటే 2047 నాటికి ప్రపంచానికి దారి చూపించే దేశంగా అభివృద్ధి సాధించాలి. ఇప్పుడు ప్రపంచంలో స్థూల జాతీయోత్పత్తిలో 4వస్థానం పొందడం ఘన విజయంగా డప్పు కొడుతున్నారు. 140 కోట్ల జనాభా గల దేశం 3,4 కోట్ల జనాభాగల దేశాల జీడీపీని దాటిపోవడంలోని డొల్లతనాన్ని అసలు లెక్కలు తేల్చి చెబుతున్నాయి. తలసరి జీడీపీలో భారతదేశం 4వ స్థానంలో లేదు,140వ స్థానంలో వుంది. మానవాభివృద్ధిలో 131వ స్థానంలో వుంది. ఆకలిసూచీలో 106వ స్థానంలో వుంది. రాబోయే 2, 3 దశాబ్దాలలో భారత్ ఈ రంగాలలో విశ్వగురు అయ్యే అవకాశాలు లేవని ఆర్థికవేత్తలకు తెలుసు. ఈ విషయం మోదీకి కూడా తెలుసు. విశ్వగురు స్థానాన్ని సంపాదించడానికి మరో మార్గాన్ని ఎంచుకున్నారు. ఐక్యరాజ్యసమితిలో జూన్ 21 యోగా దినోత్సవంగా ప్రకటింపజేశారు. 196 దేశాలు దానిని ఆమోదించాయి. ఇప్పుడు యోగాలో మనమే విశ్వగురు అని మోదీ దేశ ప్రజలను మభ్యపెట్టదలుచుకున్నారు. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో పేదలున్న దేశం మనది. అత్యధిక అంతరాలు వున్న దేశం మనది. దీనిని యోగాతో కప్పిపుచ్చే ప్రయత్నం మోదీ చేస్తున్నారు.

దేశంలో మోదీ సాగిస్తున్న రాజకీయం మనకు తెలిసిందే. దేశాన్ని మతపరంగా విభజించి, మత విద్వేషరంగా మెజారిటీ ప్రజల ఓట్లు దండుకునే రాజకీయం చేస్తున్నారు. ఇప్పుడు యోగాని ఒక మతపరమైన సాంస్కృతిక సాధనంగా వినియోగించే ప్రయత్నం చేస్తున్నారు.

యోగా పుట్టుపూర్వోత్తరాల గురించి మోదీ మాట్లాడరు. అది హిందూ సాంస్కృతిక సంప్రదాయంగా ప్రచారం చేయడానికి సంఘ్ పరివారం యోగా చరిత్ర వక్రీకరణలకు పూనుకున్నారు. యోగా మీద 100 కీలక గ్రంథాలను ఐదేళ్లపాటు పరిశోధన చేసి మార్క్‌సింగిల్‌టన్, జామెస్ మల్లీసన్‌లు 'ది రూట్స్ ఆఫ్ యోగా' అన్న పుస్తకాన్ని ప్రకటించారు. యోగా ఆదిలో మొదలైంది మతపరమైన సంప్రదాయం నుంచి కాదని ఆ పుస్తకంలో వారు నిగ్గు తేల్చారు. 13వ శతాబ్దికి చెందిన దత్తాత్రేయ యోగశాస్త్రంలో యోగా మతానికి, కులానికి అతీతమైందని పేర్కొంటూ సాధువులు, బౌద్ధులు, బ్రాహ్మలు, జైనులు, భౌతికవాదులకు కూడా ఆచరించదగినదిగా చెప్పారు.

> బౌద్ధం నుంచి వైదిక మతం యోగాను కాపీ కొట్టిందని దేవరాజు మహారాజు ఒక వ్యాసంలో స్పష్టం చేశారు. పతంజలి యోగ శాస్త్రంలోని అభూతకల్పనలను పక్కనబెట్టి మోదీ పరివారం దానిని హిందూ సాంస్కృతిక వారసత్వంగా యోగాను ప్రకటిస్తున్నారు. హిందూ సాంస్కృతిక ఆధిపత్యానికి చిహ్నంగా యోగాపై ప్రచారం సాగిస్తున్నారు. దీని ద్వారా ఇతరమతాలకంటే హిందూ మత ఆధిక్యతను చాటడానికి వాడు-కుంటున్నారు. మతపరమైన విభజనకు యోగాను పరోక్షంగా వినియోగిస్తున్నారు. యోగా వ్యక్తిగతంగా ఆచరించాల్సినది కాగా దానిని సామూహికం చేసి సాంస్కృతికపరమైన గుంపు భావన పెంపొందిస్తున్నారు. ఈ గుంపు తత్వంతో యోగాకు ఏకైక నాయకునిగా మోదీ భజనకు ద్వారాలు తెరుస్తున్నారు.

మోదీ ఇప్పుడు రాజకీయంగా దక్షిణాది జైత్రయాత్రకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింల సంఖ్య తగినంత లేకపోవడం సాధారణ మత విద్వేష రాజకీయం ఇక్కడ అంతగా పనిచేయదు. ఆ పని చేసి పెట్టడానికి సనాతన ధర్మ వేషం ధరించిన చాక్‌లెట్‌బాయ్ పవన్ కల్యాణ్ వున్నారు. చంద్రబాబును వశపరుచుకోడానికి మత విద్వేష రాజకీయానికి బదులు మరోదారి అవసరం. యోగ ద్వారా హిందూ సాంస్కృతిక గుంపు భావోద్వేగాన్ని కల్పించడం ద్వారా రాష్ట్రంలో మెజారిటీ ప్రజలను ఆకట్టుకునే కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. దీనికి చంద్రబాబును పావుగా వాడుకుంటున్నారు.

రాజకీయంగా రాష్ట్రంలో విస్తరించడానికి యోగాడేలో మోదీనే స్వయంగా పాల్గొంటున్నారు. రాష్ట్రంలో మోదీని మెప్పించడానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు పోటీ పడుతున్నాయి. మొదటి ఛాన్స్ సనాతన ధర్మం పేరుతో మోదీకి సన్నిహితం కావడంలో పవన్‌కల్యాణ్ ముందున్నారు. వెనుకబడిన చంద్రబాబు మెగా యోగా కార్యక్రమాలతో మోదీ దగ్గర తనస్థానాన్ని మెరుగుపరుచుకోవడానికి శక్తివంచన లేని ప్రయత్నాలు చేస్తున్నారు. జూన్ 21న రెండు కోట్ల మందితో రాష్ట్రవ్యాప్తంగానూ, మోదీ చెంతన రెండులక్షల మందితో యోగా కార్యక్రమాన్ని చేపట్టారు. నెలరోజులుగా స్వర్ణాంధ్రప్రదేశ్ నినాదం పక్కకు పోయింది యోగాంధ్ర నినాదం ముందుకొచ్చింది. మోదీ రాజకీయ విస్తరణకు చంద్రబాబు కొత్త ద్వారాలు తెరిచారు. ఇది రాష్ట్ర భవిష్యత్‌కు మతపరమైన రాజకీయ ముప్పుకానుంది. రాష్ట్ర ప్రజలు తమ తమ శారీరక, మానసిక అవసరాల కోసం యోగాను ఆదరించండి. కాని యోగా ముసుగులో మోదీ రాజకీయ పన్నాగాలను నిరసించండి.

**– డివివియన్ వర్మ,**
**'దారి దీపం' సంపాదకుడు,**
**8500678977**

# తెలంగాణ అస్తిత్వ పతాక జయశంకర్ 'సార్'

అణచివేతకు గురైన ఆకాంక్షలకు ప్రతిరూపం అతను. కన్నీళ్ళను, కష్టాలను, కడుపులో దాచుకుని తెలంగాణ రాష్ట్ర సాధ నే శ్వాసగా, ఆశగా, ఆశయంగా, లక్ష్యంగా, జీవితంగా బతికి, భావజాల వ్యాప్తి చేసిన దార్శనికుడు. 'తెలంగాణ సాధనకు జెండాలు లేవు, ఎజెండాలు మాత్రమే' అని చెప్పి ప్రతి పార్టీ ఇంటి గడప తొక్కి, బొట్టుపెట్టి, మరీ బతిమాలిన వ్యక్తి. తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ఖండాంతరాలలో వినిపించిన మనసున్న మంచిమనిషి. నాలుగున్నర కోట్ల గొంతుల ఉద్యమ నినాదం.



తల్లిదండ్రులు, ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్క, చెల్లెళ్ళు, ఉన్నటువంటి ఒక వ్యక్తి పెళ్లి చేసుకోకుండా ఒక అనాథను చేరదీసి, విద్యాబుద్ధులు చెప్పించి, ప్రయోజకుల్ని చేసి మరొక అనాథ అమ్మాయిని పెళ్లి చేసి వారిద్దరికీ పుట్టిన బిడ్డను ఎత్తుకుని ఆడించి ఆనంద పడిన అరుదైన సంఘటనను కేవలం ఒక జయశంకర్ సార్ విషయంలో మాత్రమే చూడవచ్చు. అది అతనికి ఉన్నటువంటి నిబద్ధత, మానవీయత. అధిక సంఖ్యాకుల క్రౌర్యం నుండి అల్పసంఖ్యాకులను కాపాడాలనే అంబేద్కర్ వాదాన్ని శిరసావహించాలని చెప్పిన నికార్సయిన ప్రజాస్వామ్యవాది ఆయన.

'అడుక్కొని అయినా తింటం కానీ ఆంధ్రోళ్లతో కలిసి ఉండం' అని ఫజల్ అలీ కమిషన్‌కు బరాబర్ తెగేసి చెప్పిన నికార్సైన తెలంగాణ మట్టిమనిషి... ఢిల్లీ నుంచి గల్లీ వరకు సమావేశం, సభ, ధర్నా, రాస్తారోకో, ఏం జరిగినా తాను మాట్లాడేది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరం గురించి మాత్రమే. పలుచనైన తెలంగాణ ఉద్యమాన్ని చిక్కపరిచిన వ్యక్తి అతడు. జీవితాంతం బ్రహ్మచారిగానే బతికిన ఆ మహోపాధ్యాయుడి పేరు 'ఆచార్య కొత్తపల్లి జయశంకర్'. సార్ అనే పదం లేకుండా జయశంకర్‌సార్‌ను పిలవలేం. అది ఆయనకు తెలంగాణ సమాజం ఇచ్చే గౌరవం, ఆ హోదాను విడదీసి చూడలేం. జయశంకర్‌ను అలా పిలవడం వలన 'సార్' అనే పదానికే ఔన్నత్యం పెరిగింది. కన్నుల్లో ఆవేశం ఉన్నా, నా గుండెల్లో బాధ ఉన్నా, ఆధిపత్య శక్తులను ఎదుర్కోవాలంటే అవన్నీ మర్చిపోయి రాజ్యాంగబద్ధంగా మనకు రావాల్సిన నీళ్ల నిధులు తెచ్చుకోవాలని చెప్పి మనసా, వాచా, కర్మణా ఆచరించి నిబద్ధత చూపిన తెలంగాణ అస్తిత్వ పతాక ఆచార్య జయశంకర్.

1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో లక్ష్మి కాంతారావు, మహాలక్ష్మీ దంపతులకు జన్మించాడు జయశంకర్ సార్. ఉర్దూ మీడియంలో ఉన్న హనుమకొండలోని మర్కజీ పాఠశాలలో ప్రాథమిక విద్య, హన్మకొండ న్యూ హైస్కూల్లో మాధ్యమిక విద్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎస్‌సి వరకు చదువుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఎ పూర్తి చేశాడు. ఎంఎతో పాటు ఎకనామిక్స్‌లో పిహెచ్‌డి కూడా పూర్తి చేశాడు. సమస్యల పట్ల ఏవిధంగా స్పందించాలో ఆయనకు తెలిసినంతగా మరెవరికీ తెలియదు. వరంగల్‌లో డిగ్రీ కాలేజీ లేదు అని ధర్నాలు చేసి, ఉద్యమించిన విద్యార్థుల మొదటి వరుసలో ఉన్న జయశంకర్ పొరపాటున వరంగల్‌కు డిగ్రీ కాలేజ్ అని కాకుండా యూనివర్సిటీ కావాలని నినదించారు. అది పొరపాటు కాదని ఆ తర్వాతి కాలంలో రుజువైంది. 1952లో తెలంగాణ ఉద్యమంలో ఇంటర్మీడియట్ దశలోనే 'జై తెలంగాణ' నినాదం చేసి తరగతిగది నుండి బహిష్కరణకు గురయ్యాడు. అప్పటి నుండి తాను మరణించే వరకు తెలంగాణ పదాన్ని వీడింది ఎన్నడూ లేదు.

నాన్ ముల్కీ గోబ్యాక్ నినాదాలతో హైదరాబాద్‌లో జరిగిన మీటింగ్‌లో పాల్గొనడానికి బయలుదేరిన బస్సు ఫెయిల్ అయిన కారణంగా పోలీసు కాల్పుల్లో నుండి తప్పించుకున్నట్టు అయ్యింది. జయశంకర్ సార్ మిత్రులు ఆ రోజు పోలీసు కాల్పుల్లో చనిపోయారు. 'ఇన్ని ఘోరాలు చూడడానికేనా ఇంకా బతికి ఉన్నాను, ఆ కాల్పుల్లో చనిపోయే అదృష్టం నాకు దక్కక పాయె' అని సభలో బాధపడిన సందర్భాలు ఉన్నాయి.

1969లో ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉప్పొంగిన ఉడుకు రక్తంతో యువతరం ఉద్యమకారుడిగా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపాడు జయశంకర్ సార్. తెలంగాణ సాధన మొత్తం ప్రజాస్వామ్యయుతంగా రాజ్యాంగానికి లోబడే జరగాలని, ఏ విధమైన హింస చోటు చేసుకోవద్దని గట్టిగా నమ్మిన వ్యక్తి జయశంకర్ సార్.

> 1960లో ఉపాధ్యాయుడిగా, లెక్చరర్‌గా..., సికెఎం కాలేజీలో ప్రిన్సిపల్‌గా 1975–79 వరకు, కెయు రిజిస్ట్రార్‌గా 1979–81, ఇఫ్లు రిజిస్ట్రార్‌గా 1982–91 వరకు, కాకతీయ యూనివర్సిటీ విసిగా 1991–94 వరకు ఎన్నో పదవులను అలంకరించినా ఎప్పుడు తనకు కేటాయించిన గదిలో ఉండి తానే వంట చేసుకుని తిని సాధారణ జీవితం గడిపిన అసాధారణమైన మహామేధావి జయశంకర్ సార్. తెలంగాణ కోసం టిఆర్ఎస్ నుంచి ఆర్ఎస్ఎస్ వరకు ఎవ-రితోనైనా కలిసి పని చేయడానికి సిద్ధమని చెప్పి ఎవరు మీటింగ్ పెట్టిగా వెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పేవారు.

మిలియన్ మార్చ్ జరిగిన విగ్రహాల విధ్వంసాన్ని ఆయన సమర్థించారు. తెలంగాణ కవులు, నాయకుల విగ్రహాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. 2009లో కేసీఆర్ ఆమరణ దీక్షకు వచ్చిన తెలంగాణ ప్రకటనను నాటి హోం మంత్రి చిదంబరంకు ప్రత్యక్షంగా మాట్లాడి అనౌన్స్‌మెంట్ ఏవిధంగా తప్పులేకుండా, పొరపాటు జరగకుండా చెప్పాలో రాసి ఇచ్చింది జయశంకర్ సార్ అనే విషయం ఎంతమందికి తెలుసు? అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాంతో, ప్రధాని మన్మోహన్ సింగ్‌తో, ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీతో, హోం మంత్రి చిదంబరంతో ప్రత్యక్ష చర్చలు జరిపిన ఒకే ఒక వ్యక్తి జయశంకర్ సార్.

'పుట్టుక నీది చావు నీది బతుకంతా తెలంగాణది' అని తెలంగాణ కోసం అహర్నిశలు పరితపించిన జయశంకర్ సార్ తెలంగాణ ఏర్పాటు జరగక ముందే 2011 జూన్ 21న క్యాన్సర్‌తో ఈ లోకాన్ని వదిలి వెళ్ళాడు. తను లేకపోయినా తను కలలుగన్న సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు జరిగితేనే జయశంకర్ సార్ ఆత్మ శాంతిస్తుంది. అదే అతనికి తెలంగాణ సమాజం అర్పించే నిజమైన నివాళి.

(జూన్ 21 జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా)

**– డా.మెంతబోయిన సైదులు**
**9010910956**



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## బోధనేతర సిబ్బందికి ఆర్థిక సాయం ఆపేయండి

### బెంగాల్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**కోల్‌కతా:** ఉద్యోగాలు కోల్పోయిన బోధనేతర సిబ్బందికి ఆర్థిక సాయం కోసం బెంగాల్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని ఆపేయాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. ఈ పథకాన్ని సెప్టెంబరు 26 వరకు లేదా తదుపరి ఆదేశాలిచ్చే వరకు నిలిపివేస్తూ శుక్రవారం జస్టిస్ అమృత సిన్హా ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. నాలుగు వారాల్లోగా అఫిడవిట్ ఇవ్వాలని, ఆపై 15 రోజుల్లోగా పిటిషనర్లు స్పందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. బెంగాల్ ప్రభుత్వం స్కూల్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన 2016లో ఎంపిక ప్రక్రియ ద్వారా నియమించిన గ్రూప్ సీ గ్రూప్ డీ విభాగాల్లోని బోధనేతర సిబ్బందికి కోర్టు ఆదేశాలకు కట్టుబడి తాత్కాలిక ప్రాతిపదికన మానవతా దక్పథంతో పరిమిత జీవనోపాధి, మద్దతుసామాజిక భద్రత కల్పించేందుకు ఒక పథకాన్ని బెంగాల్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గ్రూప్‌సీ, గ్రూప్‌డీ ఉద్యోగులకు ఒక్కొక్కరికి వరుసగా రూ.25వేలు, రూ.20వేలు చొప్పున బెంగాల్ ప్రభుత్వం చెల్లించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు రిజర్వులో ఉంచారు. ఈ పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలిచ్చింది.

## విమానాన్ని ఢీకొట్టిన పక్షి.. తిరుగు ప్రయాణం రద్దు


**న్యూఢిల్లీ :** ఎయిర్ ఇండియా విమానాలు వరుస కష్టాలను ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. ఢిల్లీ నుంచి పుణెకు శుక్రవారం ఉదయం బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానాన్ని పక్షి ఢీకొట్టడంతో తిరుగు ప్రయాణాన్ని రద్దు చేశారు. విమానం సురక్షితంగా పుణెలో ల్యాండ్ అయిందని, సేఫ్టీ చెక్‌లో విమానాన్ని పక్షి ఢీకొట్టినట్టు గుర్తించామని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఎయిరిండియా విమానం వెంటనే ఢిల్లీకి తిరిగి వెళ్లాల్సి ఉందని, అయితే పక్షి ఢీకొట్టడంతో రిటర్న్ ఫ్లైట్‌ను రద్దు చేశామని తెలిపింది. ప్రయాణికులకు బోర్డింగ్ , రీఫండ్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపింది. ప్రత్యామ్నాయ ఫ్లైట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది. కాగా, పలు అంతర్జాతీయ విమాన సర్వీసులతోపాటు దేశంలో నడిచే వివిధ విమాన సర్వీసులను సైతం రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా శుక్రవారంనాడు ప్రకటించింది. విమాన సర్వీసుల భద్రత తనిఖీలు, వాతవరణ పరిస్థితులు, ఆకాశ మార్గంలో విధించిన నిబంధనలు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాబోయే కొద్ది వారాల్లో 15 శాతం అంతర్జాతీయ సర్వీసులను తగ్గించాలని నిర్ణయించినట్టు చెప్పింది. జూన్ 20 నుంచి జూలై ప్రథమార్థం వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది.

## 65% రిజర్వేషన్ ప్రతిపాదన తుంగలోకి..

### బిహార్‌లో బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ నిర్వాకం

### రాష్ట్రంలో రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి : కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** బిహార్ రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో భాగంగా చేయాలని కాంగ్రెస్ మరోసారి ఉద్ఘాటించింది. రిజర్వేషన్ల కోసం 50 శాతం పరిమితిని అధిగమించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, ఇబిసిలకు రిజర్వేషన్లను అనుమతించే ఆర్టికల్ 15(5)ను అమలు చేయాలని మరోసారి డిమాండ్ చేసింది. రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సామాజిక న్యాయం, సాధికారతకు ప్రాథమిక ప్రాముఖ్యత కలిగిన ఈ మూడు అంశాలను కాంగ్రెస్ కచ్చితంగా పరిశీలిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ పేర్కొన్నారు. 'ప్రధాని బిహార్‌లో ఉన్నారు. రాష్ట్రంలో మునుపటి ఇండియా కూటమి ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే ఆధారంగా, బిహార్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఒబిసిలు, ఇబిసిలకు 65శాతం రిజర్వేషన్లను ప్రతిపాదించింది. ఇది కోర్టులలో సవాలు చేయబడింది' అని రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు. బిహార్‌లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం దాదాపుగా అన్నీ వదిలేసిందన్నారు. కానీ కాంగ్రెస్ చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నవి మూడు ఉన్నాయని, అవి 65 శాతం రిజర్వేషన్లను వాస్తవంగా మారుస్తాయన్నారు. బిహార్ రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో భాగం చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లను కాపాడటానికి 1994లో నరసింహారావు ప్రభుత్వం ఆ విధంగానే చేసిందని ఆయన అన్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఒబిసి, ఇబిసిల రిజర్వేషన్ల కోసం 50 శాతం సీలింగ్‌ను అధిగమించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని కూడా ఆయన కోరారు. గత ఆరు దశాబ్దాలుగా సుప్రీంకోర్టు ఇచ్చిన వివిధ తీర్పుల కారణంగానే ఈ సీలింగ్ విధించబడిందని రమేష్ అన్నారు. 'ఆర్టికల్ 15(5) ప్రైవేట్ విద్యాసంస్థల్లో కూడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఒబిసి, ఇబిసిలకు రిజర్వేషన్లను అనుమతిస్తుంది. 2006లో డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణను సుప్రీంకోర్టు సమర్థించిన



తర్వాత గత 11 సంవత్సరాలుగా ఇది అమలు కాలేదు' అని ఆయన అన్నారు. జూలై 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సామాజిక న్యాయం, సాధికారతకు ప్రాథమిక ప్రాముఖ్యత కలిగిన ఈ మూడు అంశాలను కాంగ్రెస్ కచ్చితంగా లేవనెత్తుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నుండి రెండు రోజుల పాటు మూడు రాష్ట్రాల పర్యటన చేయనున్న నేపథ్యంలో రమేష్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటనలో బిహార్, ఒడిశాలో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సామూహిక యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. మోదీ శుక్రవారం బిహార్‌లోని సివాన్, ఒడిశాలోని భువనేశ్వర్‌లో పర్యటించారు.

## బెంగాల్‌లో కారు, ట్రక్కు ఢీ

### 9 మంది మృత్యువాత

### మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారే...



**పురిలియా :** పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ సరిహద్దులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారులోని 9 మంది యువకులు మృతి చెందారు. బెంగాల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. 'పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లా, బలరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నామ్షోల్ గ్రామం సమీపంలో శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. హైవేపై బొలెరో ఎస్‌యువి కారు, ట్రక్కు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. దీనితో కారు బోల్తా పడి పూర్తిగా ధ్వంసం అయ్యింది. కారులో ఉన్న వారిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించాం. అయితే అప్పటికే అందులోని తొమ్మిది మంది మరణించినట్లు వైద్యులు తెలిపారు. కారులో ఉన్నవారు బెంగాల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తున్నారు. వారంతా జార్ఖండ్‌లోని తిలైటాండ్ గ్రామానికి చెందినవారని తెలిసింది. ప్రాథమిక దర్యాప్తులో అతి వేగం, నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేశాం. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది' అని బలరాంపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ సౌమ్యదీప్ మల్లిక్ తెలిపారు. కాగా, మృతులందరూ ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో అక్కడ విషాధ ఛాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీసుల సాయం తో పోస్ట్‌మార్టం తరువాత, మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగిస్తాం అని నీమ్‌దీహ్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ శాంతన్ తివా రీ తెలిపారు.

## వేదికపై ద్రౌపది ముర్ము కంటతడి



**న్యూఢిల్లీ :** డెహ్రాడూన్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్‌ఐఇపివిడి)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు.'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు. పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్తే ఒక నాటికి కచ్చితంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్‌ఐఇపివిడిని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరోసారి శుభాంశు శుక్లా రోదసియాత్ర వాయిదా

### కొత్త తేదీ త్వరలోనే ప్రకటన



**న్యూఢిల్లీ :** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా చేపట్టిన రోదసియాత్ర మరోసారి వాయిదా పడింది. దీనిని అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ యాక్సియం స్పేస్ చేపట్టింది. స్పేస్ ఎక్స్ సంస్థకు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసిలోకి వెళ్లాల్సి ఉంది. జూన్ 19న యాత్ర ఉంటుందని ముం దుగా ఇస్రో ప్రకటించగా, ఆ తర్వాత జూన్ 22కు వాయి దా వేశారు. తాజాగా మరోసారి వాయిదా వేస్తూ ప్రయోగ తేదీని త్వరలో ప్రకటిస్తామని నాసా వెల్లడించింది.

**ఇప్పటికే పలుమార్లు వాయిదా**

యాక్సియం–4 మిషన్‌ను ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఇఎస్‌ఎ)లు కలిసి సంయుక్తంగా చేపట్టాయి. ఇందులో మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు రోదసియాత్ర చేపట్టనున్నారు. పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ) పాల్గొననున్నారు. ఈ అంతరిక్ష యాత్రలో శుక్లాకు 'Shukx' అనే కాల్‌సైన్ కేటాయించినట్లు నాసా వర్గాలు తెలిపాయి. ఈ స్పేస్ క్యాప్సూల్‌ను ఫాల్కన్ –9 రాకెట్ నింగిలోకి మోసుకెళ్లనుండగా, దీనికి శుభాంశు మిషన్ పైలట్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. కాగా, ఇప్పటికే వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి సాంకేతిక కారణాలతో యాక్సియం4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడింది.

**14 రోజుల పాటు అంతరిక్షంలోనే**

భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)తో అనుసంధానం అవుతుంది. అనంతరం శుభాంశు బృందం అక్కడే 14 రోజుల పాటు ఉండనుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతోనూ ఈ బృందం ముచ్చటించనుంది.

## క్రిమినల్ కేసులో అనుమానితుడిగా ఓ జర్నలిస్టు తప్పడుగా గుర్తించిన పోలీస్‌లు

**న్యూఢిల్లీ :** ఢిల్లీ పోలీసులు నోయిడాకు చెం దిన ఒక జర్నలిస్టును క్రిమినల్ కేసులో అనుమానితుడిగా తప్పుగా గుర్తించారు. జర్నలిస్ట్, పోలీసు బృందం పాల్గొన్న ఘటనకు చెందిన బహుళ వీడియోలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అయ్యాయి. ఘర్షణ తర్వాత, పోలీసు బృందం క్షమాపణ లేఖ రాసింది. జర్నలిస్టును అనుమానితుడిగా తప్పుగా గుర్తించినందుకు ఢిల్లీ పోలీసులు ఒక ప్రకటనలో క్షమాపణలు చెప్పారు. ఔటర్ ఢిల్లీలోని ప్రేమ్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి సబ్‌ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌తో కూడిన బృందం భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 318(4) (విలువైన భద్రతతో మోసం), 61(2) (నేరపూరిత కుట్ర) కింద నమోదైన కేసును దర్యాప్తు చేస్తోంది. బహదూర్‌గఢ్ నివాసి రాహుల్‌గా గుర్తించబడిన నిందితుడు ఉన్న చోటును బృందం అతని మొబైల్ ఫోన్ ద్వారా ట్రాక్ చేస్తోంది అని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (షాహదారా) ప్రశాంత్ గౌతమ్ తెలిపారు. నోయిడాలోని పెట్రోల్ పంప్ వద్దకు తమ బృం దం సిగ్నల్ ద్వారా వెళ్ళిందని, అక్కడ అనుమానితుడి వివరణతో సరిపోలిన వ్యక్తి తో కారులో ఉన్న ఒక వ్యక్తిని కనుగొన్నారని ఆ యన అన్నారు. ఆ వ్యక్తి తరువాత తనను తాను నోయిడాకు చెందిన జర్నలిస్ట్ రా హుల్ షా అని పరిచయం చేసుకున్నాడు అ ని డిసిపి చెప్పారు. అయితే, తాను గుర్తిం పుకార్డు చూపించడానికి నిరాకరించాననే పోలీసుల వాదనను జర్నలిస్ట్ తోసిపుచ్చారు .

## సిఐసిలో ప్రధాన సమాచార కమిషనర్ పోస్ట్‌కు దరఖాస్తు గడువు పొడిగింపు

### సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ

### ఈ ఏడాది చివరినాటికి ప్రస్తుత ప్రధాన సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియా పదవీకాలం పూర్తి

**న్యూఢిల్లీ :** కేంద్ర సమాచార కమిషన్ (సిఐసి)లో పారదర్శకత వాచ్‌డాగ్‌గా వ్యవహరించే ప్రధాన సమాచార కమిషనర్ పదవికి దరఖాస్తు చేసుకునేందుకు తుదిగడువును కేంద్ర ప్రభుత్వం ఈ నెలాఖరుకు పొడిగించింది. కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత నెలలో ఈ పదవి కోసం అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను కోరింది. దరఖాస్తులను స్వీకరించడానికి ఇంతకుముందు జూన్ 20ను ఆఖరుతేదీగా ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, సిఐసిలో చీఫ్ కమిషనర్ నియమాకం కోసం దరఖాస్తుల స్వీకరణ తేదీని జూన్ 30వ తేదీ (సాయంత్రం 5గంటల) వరకు పొడిగించినట్లు సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం జారీచేసిన ఉత్తర్వులో పేర్కొంది. ప్రధాన సమాచార కమిషనర్‌కు సంబంధించిన నిబంధనలు, షరతులు, ఇతర అర్హత ప్రమాణాలు ఇంతకు ముందు తెలిపిన ప్రకారమే ఉంటాయని, ఎలాంటి మార్పు లేదని ఆ ఉత్తర్వులో వెల్లడించింది. కేంద్ర సమాచార కమిషన్ అభ్యర్థనలు, ఫిర్యాదులను సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) యాక్ట్ కింద అప్పీళ్లు, ఫిర్యాదులను నిర్ణయించే అధికారాన్ని కలిగి ఉంటుంది. సిఐసికి అధిపతిగా ప్రధాన సమాచార కమిషనర్ నేతృత్వం వహిస్తారు. సిఐసిలో గరిష్ఠంగా 10మంది సమాచార కమిషనర్లు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ప్రధాన సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియాతో పాటు ఇద్దరు సమాచార కమిషనర్లు పనిచేస్తున్నారు. పూర్వ ఐఎఎస్ ఆఫీసర్ సమారియా పదవీకాలం ఈ సంవత్సరం తర్వాత ముగియనుంది. ప్రధాన సమాచార కమిషనర్ కేంద్రం నిర్దేశించిన కాలం వరకు పదవిలో ఉంటారు. ఆ త ర్వాత ఆయన పునర్నియామకానికి అర్హులు కారు. 65 ఏళ్ల వయసు పూర్తి చేసుకున్న తర్వాత ఏ ప్రధాన సమాచార కమిషనర్ కూడా తన పదవిలో కొనసాగే అవకాశం లేదని సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులో తెలిపింది. 1960 సెప్టెంబరు 14న హీరాలాల్ సమారియా జన్మించారు. ఆయన్ను ప్రధాన సమాచార కమిషనర్‌గా 2023 నవంబరు 6న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం...ప్రధాన సమాచార కమిషనర్ ప్రజాజీవితంలో ప్రముఖ వ్యక్తిగా చట్టం, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, నిర్వహణ, జర్నలిజం, మాస్ మీడియా, అడ్మినిస్ట్రేషన్, పాలనలో విస్తృత జ్ఞానం, అనుభవం కలిగి ఉండాలి.

## బిహార్ అభివృద్ధి ఘనత 'ఎన్‌డిఏ'దే

### సివాన్ బహిరంగ సభలో ఆర్‌జెడి-కాంగ్రెస్‌పై నిప్పులుచెరిగిన ప్రధాని మోదీ

### బిహార్‌ను పేదరికంలోకి నెట్టేసి..

### చట్టవిరుద్ధ పాలన సాగిస్తున్నారని ధ్వజం

### అంబేద్కర్ ఫొటోను వాళ్లు పాదాలకింద పెడితే, నేను నా హృదయానికి దగ్గరగా ఉంచానని విమర్శనాస్త్రాలు



**సివాన్ (బిహార్) :** యావత్ దేశం నిశితంగా గమనిస్తున్న బిహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార వేడిని కేంద్రంలో బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఏ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరింత రగిలించారు. బిహార్ రాష్ట్రం సివాన్‌లో శుక్రవారం జరిగిన పబ్లిక్ ర్యాలీని ఉద్దేశించి నరేంద్రమోదీ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) తీవ్రస్థాయిలో విమర్శల దాడి చేశారు. బిహార్‌ను పేదరికంలోకి నెట్టేసింది వారేనని, వారిపాలన చట్టరహితంగా సాగిందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌ఆర్‌జెడి కలయికలోని 'జంగిల్ రాజ్'కు బిహార్ ప్రజలు చరమగీతం పాడాలని మోదీ పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్‌ను ఆర్‌జెడి అవమానపరుస్తున్నదని, దళిత విగ్రహాన్ని అవమానపరిస్తే బిహార్ రాష్ట్ర ప్రజలు సహించబోరని చెప్పారు. దశాబ్దాలుగా బిహార్ రాష్ట్రాన్ని వెంటాడుతున్న పేదరికాన్ని తట్టుకోలేక బిహార్ నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పొట్టచేతబట్టుకుని వలసలు వెళుతున్నారని, అందుకు వారే కారణమని ధ్వజమెత్తారు. ఆర్‌జెడికాంగ్రెస్ పాలనలో వారి సొంత కుటుంబాలే సంపన్నులయ్యారని, ప్రజల అవసరాలను వారు పూర్తిగా విస్మరించారని, కాంగ్రెస్ లైసెన్స్ రాజ్ హయాంలో వారి నాయకులు ధనవంతులు కాగా, ప్రజలు మాత్రం మరింత పేదలుగా దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని మోదీ విరుచుకుపడ్డారు.'రాష్ట్రీయ జనతాదళ్ బాబాసాహెబ్‌ను, బిహార్ ప్రజలను అవమానపరిచింది. వారి నాయకులను బిహార్ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ క్షమించరు. ఆర్‌జెడి కాంగ్రెస్ నాయకులు దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఫోటోను వారి పాదాలకింద ఉంచుకుంటారు. కానీ నేను మాత్రం ఆ ఫోటోను నా హృదయానికి దగ్గరగా ఉంచుకుంటాను' అని మోదీ తెలిపారు. ఆర్‌జెడి రాజకీయ దృక్పథాన్ని నరేంద్రమోదీ తూర్పారబట్టారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్'ను మేం విశ్వసిస్తాం కానీ వారు 'పరివార్ కా వికాస్'ను మాత్రమే నమ్ముతారని ఎద్దేవా చేశారు. బిహార్ గత కష్టాలకు కారణం కాంగ్రెస్‌ఆర్‌జెడి కలయికే కారణమని, వారే మళ్లీ అధికారంపైన కన్నేశారని మోదీ హెచ్చరించారు. వారు జంగిల్‌రాజ్‌ను సృష్టించి, మళ్లీ తిరిగిరావాలని కోరుకుంటున్నారని, బిహార్ ప్రజలు త్వరలోనే జరుగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం నేర్పనున్నారని ఆయన చెప్పారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు కొద్ది నెలల్లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్‌డిఏ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని ప్రధానంగా ప్రస్తావించారు. ఇటీవలి సంవత్సరాలలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన సాక్ష్యం అన్నారు. ఎన్‌డిఏ కింద 55,000 కి.మీ.ల గ్రామీణ రోడ్ల నిర్మాణం జరిగిందని, 1.5కోట్ల గృహాలకు విద్యుత్ సౌకర్యం అందిందని, 26 క్లోమంది ప్రజల దరికి తాగునీరు చేరిందని మోదీ చెప్పారు. యావత్ ప్రపంచం అంతా భారతదేశ అభివృద్ధి ప్రస్థానాన్ని గుర్తించిందన్నారు. ఇటీవలి తన విదేశీ పర్యటనలో పలువురు ప్రపంచ నేతలు భారతదేశ ప్రగతిని ప్రశంసించారని వివరించారు.

**రూ.5,900కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభం, శంకుస్థాపనలు**

శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిహార్ రాష్ట్రం సివాన్ జిల్లాలో ప్రధాని మోదీ రూ.5,900కోట్లకు పైగా విలువైన ప్రాజెక్ట్‌ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రూ.400కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన వైశాలి డియోరియా రైల్వే లైన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ మార్గంలో నూతనరైలు సర్వీస్‌కు జెండా ఊపి ప్రారంభించారు.అంతేకాకుండా నార్త్ బిహార్‌ను అనుసంధానాన్ని బలోపేతానికి దోహదపడనున్న పాటలీపుత్ర (పాట్నా) గోరఖ్‌పూర్ వయా ముజఫర్‌పూర్‌బెత్తియా మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు కూడా ఆయన జెండా ఊపి ప్రారంభించారు. 'మేక్ ఇన్ ఇండియామేక్ ఫర్ ది వరల్డ్ 'ను మరింతగా ప్రోత్సహిస్తూ రిపబ్లిక్ ఆఫ్ గినియాకు ఎగుమతి చేయడానికి అత్యాధునిక లోకోమోటివ్ ప్లాంట్‌ను ప్రధానమంత్రి మోదీ జెండా ఊపి ప్రారంభించారు. తన నిబద్ధతకు అనుగుణంగా ప్రధాని మోదీ గంగానది సంరక్షణ కోసం రూ.1,800కోట్ల విలువైన నమామీ గంగా ప్రాజెక్ట్ కింద ఆరు మురుగునీటి శుద్ధి కేంద్రాలను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. బిహార్ వ్యాప్తంగా మొత్తం రూ.3,000కోట్ల ఎస్‌టిపి ప్రాజెక్ట్స్, పారిశుద్ధ్యం, నీటి సరఫరా ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపనలు చేశారు. ఇంధనరంగానికి ఊతం కల్పించేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ 500మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ (బిఇఎస్‌ఎస్), రాష్ట్రం అంతటికీ ఉపకరించే ముజఫర్‌పూర్ సహా మోతిహరి, బెత్తియా, సివాన్‌లలో 15 గ్రిడ్‌సబ్‌స్టేషన్లకు శంకుస్థాపనలు చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనఅర్బన్ (పిఎంఎవైయు) కింద 53,600మంది లబ్ధిదారులకు మొదటి విడతను ప్రధాని మోదీ అందజేశారు. ఈ కార్యక్రమంలో 6,600కు పైగా పూర్తి అయిన ఇండ్ల గృహ ప్రవేశ్ వేడుక కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులకు తాళాలు అందజేశారు. బిహార్ గవర్నర్ ఆరిఫ్ మోహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హా, కేంద్ర మంత్రులు, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముస్తాబైన విశాఖ సాగరతీరం...

### నేడు విశాఖలో యోగా వేడుకలకు ప్రధాని





**విశాఖపట్నం :** శరీరం, ఆత్మల కలయిక యోగా , దేహాన్ని చైతన్యపరిచి, మనసుకు ఉత్తేజాన్ని కల్గించేది యోగా, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ఈ ప్రాచీన విద్య పరమావధి , ఈ అపూర్వ యోగ విద్యను సామాన్యుల దరికి చేర్చడం ద్వారా ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మహా ప్రదర్శనకు విశాఖ సాగర తీరం సిద్దమయ్యింది. రాష్ట్రంలో నేడు యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సామాన్యుల చెంతకు దరిచేర్చడమే లక్ష్యంగా నెల రోజులపాటు వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో యోగా శిక్షణ పూర్తయ్యింది. యోగాంధ్ర చివరిరోజు కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ప్రదేశాల్లో యోగా ప్రదర్శన జరుగుతుంది. దీనిలో భాగంగా విశాఖపట్నం సముద్ర తీరంలో గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సుమారు 5 లక్షలమందితో శనివారం యోగా ప్రదర్శన నిర్వహించేందుకు ప్రభుత్వం యం త్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మెగా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మం త్రులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి తరలివచ్చే జనమంతా భాగస్వాములు కానున్నారు.

## బోధనాంశాల్లో 'గవర్నర్ పాత్ర, రాజ్యాంగ పరిమితులు'

### కేరళ విద్యా శాఖ ప్రకటన

**తిరువనంతపురం:** కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉన్నత మాధ్యమిక తరగతుల సిలబస్‌లో మార్పులు చేసింది. గవర్నర్ పాత్ర, అధికారాలు, రాజ్యాంగ పరిమితులను బోధనాంశాలుగా చేర్చనుంది. ఈ మేరకు కేరళ విద్యా శాఖ ఒక ప్రకటన చేసింది. సమాఖ్య రాజకీయాల గురించి తెలియజేసే ప్రజాస్వామ్యం, రాజ్యాంగ ప్రక్రియలపై పిల్లలకు అవగాహన కల్పించేందుకు ఆయా అంశాలను కూడా సిలస్‌లో చేర్చినట్లు తెలిపింది. విద్యార్థి స్థాయి నుంచే ఈ అన్ని అంశాలు తెలియడం నేటి సామాజిక అవసరాల దృష్ట్యా ముఖ్యమని విద్యా శాఖ మంత్రి శివన్‌కుట్టి అన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు మార్పులను వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యే ముఖ్యమంత్రి, కేబినెట్, అసెంబ్లీ సమిష్టి బాధ్యతలు విద్యార్థులకు తెలియాలన్నారు. రాష్ట్ర నిధులతో నడిచే విశ్వవిద్యాలయాల నిర్వహణలో ఛాన్సలర్‌గా గవర్నర్ జోక్యం, అసెంబ్లీ తీర్మానించిన బిల్లుల ఆమోదానికి నిరాకరించడం, రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేయడం ద్వారా కీలక బిల్లులను ఆలస్యం చేయడం, కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల చిహ్నాలు ప్రదర్శించడం వంటి వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కేరళ ప్రభుత్వం ఈ మేరకు పాఠ్యాంశాల్లో మార్పులు చేయడం చర్చకు దారితీసింది. ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో భరతమాతగా ప్రదర్శించే సింహంపై కాషాయ జెండాతో ఉన్న మహిళ చిత్రాన్ని అధికారిక కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రదర్శించడాన్ని నిరసిస్తూ శివన్‌కుట్టి వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే.

SHRIRAM Finance **వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TG02 4575 | Tallapally Raja Mouli | DZIRE TOUR DIESEL 5 SEATER | 2015 |
| 2 | TS19E 4012 | Punna Harish | BOLT 13L XMS QUADRAJET DIESEL 5 SEATER | 2015 |
| 3 | TS25F 5925 | Renukunta Raju | SONALIKA DI 740 | 2021 |
| 4 | TS26T 9139 | Mahubub Bee Shek | EICHER 380 | 2020 |
| 5 | TS32D 9843 | Mohammad Sajith Pasha | DZIRE TOUR DIESEL 5 SEATER | 2015 |
| 6 | TS02FJ 8661 | Arepalli Shiva Krishna | NEW HOLLAND 4710 | 2023 |
| 7 | TS36J 7204 | Gorlla Ajay | NEW HOLLAND 4710 | 2020 |
| 8 | TG02T 0630 | Karre Sammaiah | SONALIKA DI 740 | 2024 |
| 9 | TS03EF 7923 | Milkuri Sridhar | JOHN DEERE 5042 | 2015 |
| 10 | TS02FJ 1457 | Moutam Pradeep | ERTIGA ZDI BS4 DIESEL 7 SEATER | 2015 |
| 11 | TS12EX 2898 | Punna Harish | SWIF DZIRE VDI DIESEL 5 SEATER | 2014 |
| 12 | TS03UD 5964 | Enugula Sudhakar | SWARAJ 843 XM | 2018 |
| 13 | AP36AN 1331 | Vijaya Laxmi Sampangi | JCB 3DX | 2010 |
| 14 | TS06EA 0184 | Kanukuntla Sampath | JOHN DEERE 5055 HARVESTER | 2014 |

AUCTION DATE: 24-06-2025

VENUE : SHRIRAM AUTOMALL, KARIMNAGAR, ALUGUNURU, HYDERABAD ROAD, KARIMNAGAR

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED

H.No :12-209/1,1st floor, Upstairs of Telangana Grameena Bank, Warangal Road, Huzurabad. Cell : 7702785091

## ఎన్ఎస్‌పి భూముల సర్వే



**ప్రజాపక్షం/హాలియా:** అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎన్ఎస్పి భూములను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో శుక్రవారం సర్వే చేపట్టారు. సుదీర్ఘకాలంగా ఈ భూములపై కొనసాగుతున్న సర్వే ఉత్కంఠకు శుక్రవారం తెరపడింది. ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ఎన్ఎస్పి భూములపై గత కొంతకాలంగా సాగుతున్న చర్చకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సర్వే చేపించి ఉత్కంఠకు తెరదించింది. ఇబ్రహీంపేట గ్రామంలో గల 15, 16,68 ,72 సర్వే నెంబర్లలో ఉన్న 30.17 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేశారు. మొత్తం 12 మంది సర్వేయర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రభుత్వ భూములను సర్వే చేసే సమయంలో ఎటువంటి ఆటంకాలు ఎదురుకాకుండా ఉండేందుకు హాలియా సీఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సర్వేలో హాలియా ఇన్చార్జి తాసిల్దార్ రఘు, ఆర్ ఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి



**ప్రజాపక్షం/నాంపల్లి:** నాంపల్లి మండలం లోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ శుక్రవారం దేవరకొండ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాంపల్లి మండలంలోని దేవత పల్లి, దామెర, నేరెళ్ల పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, సమయానికే అనుగుణంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాసంస్థల ప్రారంభమై నెల రోజులు కావస్తున్న గ్రామాలలో విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా బసౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరమని అన్ని గ్రామాలకు బస్సు దాకా కల్పించిన డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శ్రీధర్, నరేష్ ఉన్నారు.



## 23న రాజభవన్ ముట్టడి

**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** మావోయిస్టులతో శాంతిచర్చలు జరపకుండా అపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను, మావోయిస్టులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, నరమేధానికి స్వస్తి పలకాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 23న రాష్ట్ర రాజభవన్ ముట్టడి కార్యక్రమాన్ని సంబంధించిన గొడపత్రికను చిలుకూరు మండల కేంద్రంలోని దొడ్డా నర్సయ్య భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు ప్రజలు, ప్రజా సంఘాలు హక్కులు సంఘాలు, మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం అని కేంద్ర ప్రభుత్వానికి అనేక సార్లు లేఖలు రాసారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి యువజనులు పెద్ద ఎత్తున హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ చిలుకూరు మండల అధ్యక్షులు అనంతుల రాము, బాలెబోయిన మహేష్, మాదవరపు చిన్న, వెంకటి, షేక్ నాగుల్, కాంపాటి రంజిత్, అశోక్‌కుమార్, వినోద పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు పథకాలు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరస్వామి డిమాండ్



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్** : అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందజేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ పథకము క్రింద ఇండ్లు మంజూరి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజి పేరిట వార్డులలో గుంటలు తవ్వి వదిలివేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నా రు. అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరారు. పోస్టాఫీస్ వద్ద పెన్షన్ పంపిణీ చేసే సమయంలో పెన్షన్ దారులకు త్రాగునీరు, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని, భాస్కర్ టాకీస్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు, సుభాష్ విగ్రహం నుండి గొల్లగూడ పెద్ద బండ వరకు డ్రైనేజీ అసంపూర్తిగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా పెన్షన్ కోసం అప్లై చేసుకున్న పెన్షన్ దారులను విచారణ చేసి అర్హులైన వారికి వెంటనే పెన్షన్ ఇవ్వాలని కోరారు. కమిషనర్ కు విందుపత్రం సమర్పించిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి, సుజాత, మాధవి,విజయ, వీరయ్య, సురేందర్, తదితరులు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధికి శ్రీనివాస్ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామానికి చెందిన గుంత జంగయ్య కుమారుడు డాక్టర్ గుంత శ్రీనివాస్ తవక్లాపూర్‌లో ఉన్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు తన వంతు విరాళంగా రూ.20 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం తవక్లాపూర్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలలో డాక్టర్ గుంత శ్రీనివాస్‌ను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పి మౌనిక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి శ్రీనివాస్ చేసిన దాతృత్వానికి ప్రశంసించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తన సొంత ఊరిలో తాను చదువుకున్న పాఠశాలకు భారీ సంఖ్యలో విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఊరి ప్రభుత్వ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, మండల విద్యాధికారి గోప్యానాయక్, ప్రధానోపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంటావార్పులో పిజి స్టూడెంట్స్

### కళాశాలకు తాళం వేసి నిరసన చేపట్టిన విద్యార్థులు



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రభుత్వ పిజి కళాశాలలో హాస్టల్ నిర్వహణకు వంట మాస్టర్‌ను నియమించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కళాశాల ప్రారంభమై ఐదు రోజులవుతున్నా వంట మాస్టర్ ఎంపికలో ఆలస్యం పట్ల విద్యార్థులు విసుగు చెంది కళాశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. కళాశాల హాస్టల్‌లో వంటి మాస్టరు లేక విద్యార్థులు స్వయంగా వంటలు వండుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని గత సంవత్సరం 60 మంది స్టూడెంట్స్ ఉండగా, కనీసం వందమంది ఉంటే హాస్టల్ నిర్వహణకు ఇబ్బంది ఉండదని ప్రిన్సిపాల్ పేర్కొన్నారని, ప్రస్తుతం 106 మంది విద్యార్థులు ఉన్న పీజీ కళాశాల యాజమాన్యం హాస్టల్ నిర్వహణలో విఫలమవుతున్నారన్నారు. వీసీకి రిజిస్టర్‌కు లేఖలు పంపామని కాలయాపన చేస్తున్నారు. తప్ప సమస్యను పరిష్కరించకపోవడంతో ఇటు పరీక్షలకు సతమతమవుతూనే వంటలు చేసుకోవడం వల్ల సమయం వృధా అవుతుందని, సమస్యను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యం

### 'సదరం' శిబిరం సక్రమంగా నిర్వహించాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సాధారణ ప్రసవాలు చేసేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అదేశించారు. సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సదరం క్యాంపు నిర్వహించేటప్పుడు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు వచ్చే పెషెంట్ల వివరాలు, జ్వరంతో హాస్పిటల్‌కు వచ్చే వారికి వైద్య సేవలు అందించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలన్నారు. హాస్పిటల్‌కు వచ్చే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి నిర్మాణంలో ఉన్న ఎంసిహెచ్ సెంటర్ భవనాన్ని సందర్శించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. డిఅడిక్షన్ సెంటర్ కోసం స్థలం సేకరించాలని సూచించారు. అత్యవసర వార్డు, టిబి యూనిట్ వార్డు, జెరియాట్రిక్ వార్డు, జ్వరం, కోవిడ్ ఐసోలేషన్ వార్డులు కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలు, మందులు ఇస్తున్నారా లేదా పెషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు బ్లడ్ టెస్టుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు పరిశీలించారు. సెంట్రల్ స్టోర్‌లో మందుల లభ్యత పై ఆరా తీశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. హాస్పిటల్‌లో పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు చేస్తూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆయన వెంట సూపరిటీడెంట్ సత్యనారాయణ, అర్‌యంవో డాక్టర్ వినయ్, ఆనంద్, డాక్టర్ లక్ష్మణ్, అధికారులు, సిబ్బంద పాల్గొన్నారు.

### పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇండ్లను గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇండ్లకి సంబంధించిన గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ చాంబర్ నందు హౌసింగ్ అధికారులతో వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించిన పునాది నిర్మాణం, గొడల నిర్మాణం, స్లాబ్, ఇల్లు పూర్తిగా నిర్మాణం పూర్తి అవ్వగానే నాలుగు దశలలో ఎప్పటికప్పుడు ప్రతివారం హౌసింగ్ ఎఈలు ఫోటో కాప్చర్ చేసి రిపోర్టు పిడికి పంపిస్తే ప్రతి శనివారం రోజు రాష్ట్రస్థాయి అధికారులకి ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన చెల్లింపుల కోసం పంపటం జరుగుతున్నదని, ప్రతిసోమవారం లబ్ధిదారుల అకౌంట్‌లో అమౌంట్ చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఏమైనా టెక్నికల సమస్యలు, లబ్ధిదారుల పేర్లు, బ్యాంకు అకౌంట్ నెంబర్‌లో తప్పులు ఉంటే ప్రజలకి ఇబ్బంది కల్గించకుండా అధికారులు సరిచేయాలని సూచించారు. ఈ వెబెక్స్ సమావేశంలో హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, హౌసింగ్ డిప్యూటి డిఈ జబ్బార్, హౌసింగ్ ఎఇలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి

### భవిత కేంద్రం పనులను నాలుగైదు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/చండూరు:** డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె చండూరు మండల కేంద్రంలోని భవిత కేంద్రం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మకంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పిహెచ్‌సిలోని ఓపి , ఏఎన్‌సి రిజిస్టర్‌లను పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవం కోసం వచ్చిన కేసులు ఎన్ని అందులో ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసులు ఎన్నిఉన్నాయని పరిశీలించారు. డాక్టర్లతో పిహెచ్‌సిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిహెచ్‌సిలో ఎలాంటి మాతా ,శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని గర్భిణీస్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత లేకండా ఐరన్ మాత్రల పంపిణీ వంటివి చేట్టాలని వైద్యులకు సూచించారు. నిత్యం డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇచ్చార్జ్ ఆర్డిఒ రమణారెడ్డితో కలిసి ఏరియా ఆస్పత్రి కోసం సేకరించిన అంగడిపేట రోడ్డు లోని పెట్రోల్ బంక్ పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి నాలుగైదు రోజుల్లో అప్పగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రక్కనే నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు గడిపి ముచ్చటించారు. పిల్లలందరికీ డెయిరీమిల్క్ బిస్కెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ , ఆర్డిఒ రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి ,పశు సంవర్ధక సహాయ సంచాలకులు నాగమలేశ్వరరావు , తహసీల్దార్ కిరణ్మయి , ఎంపిడిఓ బంగారు యాదగిరి , పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సంధ్యబెస్లీ పాల్గొన్నారు.



## రూ.17 కోట్లతో పోచంపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులు

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మున్సిపాలిటీ మండల వ్యాప్తంగా హెచ్ఎండిఏ నిధుల మంజూరైన రూ 17 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు, వివిధ వార్డులలో పలు అభివృద్ధి పనులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేసి త్వరలో పనులు ప్రారంభించాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. పోచంపల్లి పట్టణంలోని ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులతో చేపట్టాల్సిన మండలంలోని గ్రామాల, వార్డుల వారిగా అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో రూ.7.90 కోట్లు, మండలంలోని వివిధ గ్రామాలలోని పలు అభివృద్ధి పనులకు రూ. 9.10 కోట్లు మొత్తం రూ.17 కోట్ల నిధులతో నిర్మాణాలకు ఎంపీపీ కార్యాలయంలో ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పది సంవత్సరాల కాలంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన దాఖలాలు లేవని ప్రజలను మోసపూరితమైన మాటలతో మభ్యపెట్టిందే తప్ప అభివృద్ధికి నోచుకోలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులు మరో మూడు రోజులు స్వీకరించాలి

### వ్య.కా.సం నేత ధనుంజయనాయుడు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** భూ భారతి సదస్సును గ్రామ గ్రామన నిర్వహించడం హర్షనీయమని, దురదృష్టవశాత్తు అట్టి సదస్సులో పాల్గొనలేకపోయిన రైతాంగానికి మరో మూడు రోజులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరిగిన భూభారతి సదస్సులు నిర్వహించినప్పటికీ ఆరోగ్య కారణాల వల్ల మరి ఇతర కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయిన వివిధ గ్రామాల్లోని రైతులకు మరో మూడు రోజులు గడువు పెంచి అందరి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. సమయానికి గ్రామాల్లో లేకపోవడం వల్ల మాత్రమే దరఖాస్తు చేసుకోలేకపోయామని పలువురు రైతులు ధర్నాలో వాపోయారు. కావాలని ఏ రైతు కూడా నిర్లక్ష్యం చేయడని, అధికారులు గుర్తించాలని, రైతాంగానికి మరోక అవకాశం కల్పించాలని కోరినవెంటనే తహసిల్దార్ సంబంధిత పై అధికారులతో మాట్లాడి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద సైదమ్మ, బొలెద్దు శైలజ, మహ్మద్ ఖాసీం, కె.శంకర్, బొలిశెట్టి నాగయ్య, రమేష్, దుద్దూరి సైదమ్మ, రేఖ, లలిత, బుజ్జమ్మ, కట్కూరి జానకిరాములు, మాలోతు సైదా, మాలోతు కల్పన పాల్గొన్నారు.

## రెండు సంవత్సరాలు పూర్తయిన సూపర్‌వైజర్లను బదిలీ చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లాలో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లను బదిలీ చేయాలని, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట అర్బన్ పరిధిలో పేద, ఒంటరి మహిళలు, దళిత టీచర్ల పట్ల సూపర్‌వైజర్లు కఠిన వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది సూపర్‌వైజర్లు నెలవారి చిట్టీలు వేస్తూ వారి వద్ద చిట్టీలు కట్టని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను చిన్న చిన్న కారణాలను చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తు న్నారన్నారు. చిన్న కారణాలకు మెమోలు ఇస్తూ, వేతనాలలలో కోతలు విధిస్తున్నారని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పట్టణ ప్రాంతాల్లో అద్దె భవనాలకు ఆరువేలు, గ్రామీణ ప్రాంతాల్లో రెండు వేలు ఇవ్వాల్సి ఉన్న వారి మాట వినవి వారికి వివిధ కారణాలతో అద్దె మొత్తాన్ని తగ్గిస్తున్నారని పేర్కొన్నారు. సూర్యాపేట అర్బన్ పరిధిలోని సూపర్‌వైజర్లు, సిడిపివోలను చూస్తేనే అంగన్‌వాడీలు, హెల్పర్లు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ వేతనాలతో చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్ వాడీలకు నెలకు 24వేలు ఇవ్వాలని, 5 సంవత్సరాలు పూర్తైన వారిని రెగ్యూలర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకురాళ్లు నాగలక్ష్మి, తంతెనపల్లి సుజాత, గుండగాని సుజాత, పద్మావతి, జ్యోతి, సావిత్రి, రజిత, భాస్కరమ్మ, లక్ష్మి , లలీత, రమణ, చంద్రకళ పాల్గొన్నారు.

# రుద్రమ చెరువు రిజర్వాయర్‌తో రైతుల సమస్యలకు పరిష్కారం

### అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేలు




**ప్రజాపక్షం/తుంగతుర్తి:** రుద్రమ చెరువు రిజర్వాయర్ నిర్మాణంలో ఈ ప్రాంత ప్రజల రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని రుద్రమ్మ చెరువు రిజర్వాయర్ 1.5 టిఎంసి, డిబిఎం70 నుండి 1.5 కిలోమీటర్, ఎస్సారెస్పీ కాలువ పొడగింపు కోసం క్షేత్రస్థాయిలో సంబంధిత నీటిపారుదల శాఖ డిఈ, అధికారులతో ఎమ్మెల్యే సామేలు శుక్రవారం పర్యవేక్షించారు. అనంతరం ఈ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రుద్రమ్మ చెరువులో 800 మీటర్లు తవ్వితే ఆప్‌టిఎంసి నీటి నిల్వ ఉండి లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రుద్రమ్మ చెరువు రిజర్వాయర్ పూర్తయితే తాగు, సాగునీటితో పాటు రాష్ట్రంలో నెంబర్‌వన్ పర్యాటక ప్రాంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గుట్టలలో రాణి రుద్రమదేవి తిరిగిన ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని, కాకతీయుల, రెడ్డిరాజులు నిర్మించిన రుద్రమచెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎస్సారెస్పీ సెకండ్ ఫేజ్‌లో బయ్యన్నవాగు నుండి మూడు డిఎంబిలుగా విభజించడం జరిగిందని తెలిపారు. 70 డిబిఎం నుండి దాదాపు తొమ్మిది కిలోమీటర్ల దూరం చెరువులోకి నీరు రానుందన్నారు. పనులు పూర్తయితే దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రుద్రమ చెరువు ప్రాంతాన్ని టూరిస్టు ప్రాంత కేంద్రంగా చేయాలని టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిని కోరానని తెలిపారు. చెరువును రిజర్వాయర్ చేయడమే నా సంకల్ప, దానికోసం నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు. ఎస్టిమేషన్ రిపోర్టు తయారు చేసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అందజేయాలని డిఈ హరిబాబును ఫోన్‌లో అదేశించారు. ల్యాండ్ అక్యుపేషన్ కోసం రైతులతో నేను మాట్లాడి ఒప్పిస్తానని అన్నారు. 13 కోట్ల వ్యయంతో నైజాం కాలం నాటి కేతిరెడ్డికాలువ పనులు జరగనున్నాయని, బునాదిగాని కాలువ కోసం 267 కోట్లతో నిర్మించనున్నారని అన్నారు.

**సిఎం చేతుల మీదుగా రేషన్‌కార్డుల పంపిణీ**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా తుంగతుర్తి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్నిచేపడుతున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాక సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లను చూడాలని తెలిపినట్లు చెప్పారు. దాదాపు 40వేల నుండి 50వేల మంది భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి, తిరుమలగిరి, నాగారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజు నరేష్, తోడుసు లింగయ్య, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, దాసరి శ్రీను, మల్లేష్, మాచర్ల అనిల్, నవీన్ పాల్గొన్నారు.

## రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** రోడ్డు పనుల ద్వారా నల్లగొండ పట్టణంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం టి.ఎస్. మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మెతిలాల్‌ను అదేవిధంగా డిఎస్‌పి శివరాం రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టి.ఎస్. మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎ.ఎ.ఖాన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ షఫీ నవాజ్ ఖాన్ లు మాట్లాడుతూ పట్టణంలోని మ న్యంచల్క నీలగిరి రోడ్ హైదర్‌ఖాన్ గూడ, శాంతి నగర్, బర్కత్‌పురా డిఇఓ కార్యాలయం నుండి బిటిఎస్ డైట్ ఐటిఐ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న సందర్భంగా రోడ్డును మూసివేయడంతో పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మన్యంచల్క నుండి కలెక్టరేట్ ఇక్బాల్ మీనార్ వరకు త్రిభుజాకార మార్గాన్ని దాటడానికి ఒక ఓపెన్ మార్గం ఉంది, చాలా కాలం నుండి మన్యంచల్క, హైదర్ఖాన్ గూడ, శాంతి నగర్, బర్కత్పుర నివాసం ఈ మూలను ఉపయోగించి ప్రకాశం బజార్ మార్కెట్‌కు, ఏరియా ఆసుపత్రికి, లిటిల్ ఫ్లవర్, గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ, ఆల్ఫా, రేడియన్స్ స్కూల్స్, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజ్, కృష్ణ వేణి స్కూల్ ఎం.వి.ఆర్ స్కూల్‌కు, వెళ్తున్న విద్యార్థులు . మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేసుకునే వారు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసి రోడ్డుకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్.షాహిద్ అహ్మద్, అక్సా మసీదు కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్, కరస్పాండెంట్ రేడియన్స్ స్కూల్. లయీఖ్ అహమద్ ఖాన్. మునవర్ అలీ ఇలియాస్. సులేమాన్, షకీర్, షేక్ జిలాల్ ఉర్ రెహమాన్. తదితరులు ఉన్నారు

## శాంతి భద్రతల కోసం కృషి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్( తిప్పర్తి):** శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తిప్పర్తి నూతన ఎస్ఐ వి. శంకర్ అన్నారు. శుక్రవారం తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సాయి ప్రశాంత్ హాలియా కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐగా శంకర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ ను అరికట్టడంతో పాటు గవర్నమెంట్ పథకం ద్వారా అందించే పిడిఎస్ రైస్ పక్కదారి పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిప్పర్తి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకరించి మండలాన్ని శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు సహకరించాలని సూచించారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు అక్రమ చర్యలకు పాల్పడే వారుంటే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

## మత్తు పదార్థాల నిర్మూళనే ధ్యేయం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మత్తు పదార్థాల నిర్మూళనే ధ్యేయంగా పెట్టుకుని పోలీసు శాఖ పనిచేస్తుందని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల / కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్దాలు, వచ్చే అనారోగ్య సమస్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసలయ్యే వారి కుటుంబాలు వీధిన పడక తప్పదన్నారు. బంగారు భవిష్యత్తు కలిగిన విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని మత్తు పదార్థాలకు పనంగా పెట్టరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అధ్యాపకబబృందం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రజలలో సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించేందుకు సైబర్ నేరాలపై వాల్‌పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరుగుతుందని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.
శుక్రవారం శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో ఆయన వాల్‌పోస్టర్ ఆవిష్కరించి ప్రధాన వీధులగుండా గోడలపై పోస్టర్లు అతికించారు. అపరిచిత వ్యక్తులకు ఎలాంటి ఓటీపీలు చెప్పవద్దని, ఇంటి లోన్ ఇస్తామని ఆశచూపి డబ్బులు ఖాజేస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930 కు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

## పోలీసు డ్యూటీమీట్ ప్రారంభించిన సిపి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** పోలీసు విధి నిర్వహణలో సామర్థ్యం పెంచడానికి రాష్ట్రంలో 2వ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీసు కమీషనరేట్‌లో వివిధ రంగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి ఎసిపి స్థాయి వరకు పని పద్ధతులు మెరుగుపడి ఇన్వెస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి పనిలో పోటీతత్వం అలవాటు పడుతుంది. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా జిల్లా కమీషనరేట్‌లో నేరాలు జరిగినప్పుడు అట్టి నేర స్థలంలో సేకరించాల్సిన నేర సమాచారం కోసం 'పోలీసు క్లూస్' ఏ విధంగా సేకరించాలనేదని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించటం జరిగిందని ఇందులో భాగంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీపీ సాయిచైతన్య సమక్షంలో సిఐలు, ఎస్సైలు సిబ్బందికి ఎంపిక పరీక్షలు ప్రారంభించారు. ఇందులో ఫోరెన్సిక్ సైన్స్ ఫింగర్ ప్రింట్, లిఫ్టింగ్, ప్యాకింగ్ ఐఓ ఫొటోగ్రాఫి,వీడియోగ్రాఫిల కోసం ఎంపికలు నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, సిసిఎస్ ఎసిపి నాగవేంద్ర చారి, సీసీఆర్‌బి ఎసీపీ రవీందర్‌రెడ్డి, సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో భారీగా క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రోజోలం పటివేత..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిర్మల్ జిల్లా ఎక్సైజ్ అధికారులు కొరడా ఝుళిపించారు.భారీగా క్లోరల్ హైడ్రేట్,ఆల్ప్రోజోలం తరలిస్తున్న ఒక ముఠాను అదుపులోకి తీసుకొని,సుమారు రూ.8 లక్షల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశారుముందస్తు సమాచారం మేరకు స్టేట్ టాస్క్ ఫోర్స్,జిల్లా ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు.మహారాష్ట్ర నుండి పెద్ద ఎత్తున క్లోరల్ హైడ్రేట్,ఆల్ప్రోజోలం తరలిస్తున్నారన్న పక్కా సమాచారం తో నిర్మల్ మండలం చిట్యాల వద్ద నిఘా పెట్టారు.మహారాష్ట్ర వైపు నుండి జగిత్యాల వైపు వేగంగా వస్తున్న రెండు కార్లను అధికారులు అపి తనిఖీ చేశారు.తనిఖీల్లో సుమారు 420 కిలోల క్లోరల్ హైడ్రేట్,1100 గ్రాముల ఆల్ప్రోజోలం లభ్యమయ్యాయి.పట్టుబడిన మత్తు పదార్థాల విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని అంచనా.మత్తు పదార్థాలను తరలిస్తున్న రెండు కార్లతో పాటు ఈ అక్రమ రవాణాలో పాలుపంచుకున్న ఐదుగురు వ్యక్తులను అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.ఈ విషయమై ఎక్సైజ్ సీఐ రంగస్వామి మాట్లాడుతూ,ముందస్తు సమాచారం ఆధారంగానే ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు.పట్టుబడిన ఐదుగురు నిందితులను త్వరలో కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన వెల్లడించారు.


## బాలికల జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా విద్యాధికారి రవికుమార్ శుక్రవారం ఉదయం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ప్రేయర్ సమయానికి ఆయన కళాశాలకు చేరుకున్నారు. అధ్యాపకులు సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి మాట్లాడుతూ కళాశాలలో మరింత మెరుగుగా అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారిని ప్రోత్సహిస్తూ కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేట్లు చూడాలన్నారు. 2వ సంవత్సరం విద్యార్థుల తరగతులను ప్రణాళికాబద్ధంగా ప్రారంభించాలన్నారు. కళాశాలలో సిబ్బంది, అధ్యాపకుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్‌తో పాటు సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏ విధమైన ఫుడ్ పాయిజన్ కేసులు రాకుండా చూసుకోవాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ.జగదీష్ ఆద్వర్యంలో బిసి స్టడీ సర్కిల్ వసతి గృహ నిర్వహణ ,ఆహార భద్రతపై వసతి గృహ సంక్షేమా దికారులు కుక్స్ ,కామాటీ లకు మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ కుక్స్ కు ప్రేరణ శిక్షణ ,అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదుసులకు ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ విచ్చేసి మాట్లాడుతూ ఈ ట్రైనింగ్‌ను అందరు బాధ్యయుతంగా నేర్చుకొని ఏ విధమైన ఫుడ్‌పాయిజన్ కేసులు రాకుండా చూసుకోవాలని , నాణ్యమైన ఆహారాన్ని వంటి హాస్టల్ విద్యార్థులకు అందించాలని కోరినారు. ఏమైన సమస్యలు ఉంటే మెస్ కమిటీ ద్వారా పరిష్కరించుకోవాలని , ఈ ట్రైనింగ్ పొందిన వారందరికి ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిపికేట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారిని మాట్లాడుతూ ఈ ట్రైనింగ్‌ను అవగాహన చేసుకొని ముందు జాగ్రత్తగా ఫుడ్ పాయిజన్ కాకుండా చర్యలు తీసుకోవాలని త్రాగునీరు. టాయిలెట్స్ , బాత్‌రూంలు పరిశుభ్రతను పాటించాలని , రసాయనాలు లేకుండా ఈగలు, దోమలు వాలకుండా వండిన పదార్థాలను 4 గంటల లోపు వినియోగించుకోవాలని తెలియజేసారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి ఏజగదీష్ మాట్లాడుతూ ఈ శిక్షణను కుక్ కామాటీలు అందరూ సద్వినియోగం చేసుకొని ఈ సంవత్సరాకాలంలో ఏలాంటి ఫుడ్ పాయిజన్ కేసులు లేకుండా చూడాలని ఈట్రైనింగ్ ఇచ్చి నందుకు ఫుడ్ సేఫ్టీ, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం గౌతమ్ ఆర్‌సిఓ, అమరజ్యోతి ,బాగ్యలక్ష్మి వసతి గృహ సంక్షేమాదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా వేడుకలకు పటిష్ట చర్యలు

### యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

కలెక్టర్ రాహుల్ రాజ్





**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఉదయం 7 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వ ఆయుష్ విభాగం ఆద్వర్యంలో యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గల ఇందిరాగాంధీ స్టేడియం లో యోగా దినోత్సవం నిర్వహించు ప్రాంతాన్ని సంబంధిత యువజన క్రీడల నిర్వహణ అధికారి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడానికి పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని, అట్టి యోగ ఆసనాలను ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారని తప్పక అందరూ ప్రతిరోజు ఆచరించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య ఉప కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్ల లో, కాలేజీలలో ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపాలని కలెక్టర్ కోరారు. ఈ యోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగకి సౌకర్యవంతంగా ఉండే దుస్తులను ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

**జిల్లాలో విద్యార్థులకు సరిపడా పుస్తకాలు అందజేశాం**

మెదక్ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, విద్యార్థులకు సరిపడా అందించడం జరిగిందని, ఎక్కడా ఎలాంటి సమస్య లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం చిన్న శంకరంపేట్ మండలం మదూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా పరిశీలించడం జరిగిందన్నారు. విద్యా సంవత్సరం మొదలు కాగానే సరఫరా చేయడం జరిగిందని, అలాగే ప్రతి ఒక్కరికి టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇప్పటికే అందించామన్నారు. టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్, అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన సౌకర్యం ప్రభుత్వం కల్పించిన ఇంత మంచి మౌలిక సౌకర్యాల వలన మంచిగా విద్యను అభ్యసిస్తున్నామని విద్యార్థులు వివరించినట్లు కలెక్టర్ చెప్పారు. నాణ్యమైన మెనూ, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల గుణాత్మక విద్యకు సోపానాలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇంకా కొన్ని సౌకర్యాలపై ఉపాధ్యాయులు నా దృష్టికి తేవడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు టెస్ట్ బుక్స్ సరఫరా చేయడం జరిగిందని ఎక్కడ కొరతలేదని వివరించారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని, విద్యార్థుల మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 2.30లక్షల ఎల్‌ఒసి అందజేత



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీకి చెందిన ఐతం రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సిఎం సహాయనిధి ద్వారా 2.30 లక్షల రూపాయలు మంజూరు చేయించి అందుకు సంబంధించిన ఎల్‌ఒసిని శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధిత కుమారుడు ఉదయ్‌కు అందజేశారు.

## వాణిజ్య సముదాయాలకు నూతనంగా టెండర్ ప్రకటించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వాణిజ్య సముదాయాలకు నూతనంగా టెండర్ ప్రకటించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ కార్యాలయంలో నూతనంగా టెండర్లు ప్రకటించాలని కోరుతూ లోకేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి మాట్లాడుతూ ఆసిఫాబాద్ గ్రామపంచాయతీగా ఉన్న సందర్భంలో గ్రామపంచాయతీకి ఆర్థిక రాబడి నిమిత్తం 1995 లో వివేకానంద చౌక్‌లోని వాణిజ్య దుకాణ సముదాయాలను నిర్మించడం జరిగిందని, దాదాపు అవి నిర్మించి నేటికీ 30 ఏళ్ళు పైబడి అవుతుందని, కాని నాటి నుండి నేటి వరకు టెండర్ నోటిఫికేషన్ వేసిన దాఖలాలు లేవన్నారు. దీనితో 30 ఏళ్ల నుంచి కేవలం కొంత మంది కబంధహస్తాల్లో ఆ వాణిజ్య దుకాణ సముదాయ దుకాణాలు బందీ కావడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ మున్సిపాలిటిగా ఉన్నతీకరణ చెందిన నేపథ్యంలో టెండర్ నోటిఫికేషన్ ఇస్తారని ఎంతోమంది యువకులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటి అధికారులు మాత్రం దుకాణ సముదాయ యాజమాన్యంతో కుమ్మక్కై తిరిగి ఎటువంటి టెండర్ నోటిఫికేషన్ లేకుండా కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అధికారులు నూతనంగా టెండర్లు నూతనంగా టెండర్లు పిలవాలని,లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో యువతను చైతన్యపరిచి పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి దివాకర్, ధర్మి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల



**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండల కేంద్రంలో సిపిఐ 4వ జిల్లా మహాసభల కరపత్రం సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో విడుదల చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్.విలాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా సిపిఐ నాల్గవ మహాసభలు నిర్మల్ పట్టణంలో జులై 6న విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఉదయం 11 గంటలకు, గాంధీ పార్క్ నుండి ర్యాలీ ఉంటుందని, ప్రతినిధి మహాసభలు పెన్షనర్ భవన్ లో జరుగనున్నాయని అన్నారు. ముఖ్యఅతిథిగా కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి మాజీ శాసనసభ సభ్యులు హాజరుకానున్నారు. కావున సారంగపూర్ మండలం నుండి ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కామ్రేడ్ ఎస్.యన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,కామ్రేడ్.భూక్యా రమేష్, నిర్మల్ పట్టణ కార్యదర్శి, కామ్రేడ్ పరికిపండ్ల గంగన్న, సారంగాపూర్ కార్యదర్శి,కామ్రేడ్ ఆడేళ్లు, కామ్రేడ్ సైదా రాములు, కామ్రేడ్ నూరజహాన్ పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు యోగా దినోత్సవం






**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సరస్వతి మాత చిత్ర పటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా క్రమశిక్షణతో మంచి నడవడిక నేర్చుకోవాలని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మన దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో రూ. 298.43కోట్లు రైతు భరోసా జమ

కలెక్టర్ పి.ప్రావీణ్యా



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** రైతు భరోసా నిధులు 3,12,879 మంది రైతుల ఖాతాలలో రూ. 294.43 కోట్లు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటి వరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతలలో 298 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ శుక్రవారం నాడు తెలిపారు. వానాకాంం 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 3,73,310 మంది రైతుకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని తెలిపారు. ఈనెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయం భూమి కలిగిన జిల్లా లోని 2,18,180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 116,32 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదిన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 78,894 మంది రైతుల ఖాతాలలో రూ. 128.65 కోట్ల నిధులు , 18,19,20 తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమికలిగిన 19,805 రైతుల ఖాతాలలో రూ. 53.46, కోట్ల నిధులు జమ చేసిందని తెలిపారు. ఐదు రోజుల వ్యవది లోనే మొత్తంగా జిల్లాలో 3,12,879 మంది రైతుల ఖాతాలలో రూ. 296.43 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం**

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యమని విత్తన వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు ,ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పంటల సాగులో వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని ,నాణ్యమైన విత్తనాలతో అదిక దిగుబడి సాధ్యమని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. పత్తి విత్తనాల గరిష్ట దర జిల్లాలో రూ. 901 గా ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. బట్ట సంచులతో గాని విడిగా విత్తనాలనుగాని గ్రామాలలో పర్యటించే దళారుల వద్ద విత్తనాలు కోనుగోలు చేయొద్దన్నారు.


## సంచలన కిడ్నాప్ కేసు ఛేదన

అరుగురు నిందితుల అరెస్ట్




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** మాజీ డీసీసీబీ చైర్మన్ చిక్యాల హరీష్ కుమార్ రావు కిడ్నాప్ కేసును నిర్మల్ పోలీసులు మూడు రోజుల్లో చేదించి,ఈ నేరంలో పాల్గొన్న ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కిడ్నాప్ వెనుక ప్రధాన సూత్రధారి షేక్ హైదర్ అని పోలీసులు గుర్తించారు.వ్యక్తిగత పగతో హదర్ ఈ కుట్ర పన్నినట్లు తెలింది.హైదర్ బానాల ప్రిన్స్ మరో నలుగురు సహచరులతో కలిసి ఈ కిడ్నాప్‌ను అమలు చేశారు. నిందితులు హరీష్ కుమార్ రావును కిడ్నాప్ చేయడమే కాకుండా, ఆయన వద్ద నుండి 5000 రూ నగదు, బంగారు ఆభరణాలను దొంగిలించి, భారీగా 3 కోట్ల విడుదల కోసం డబ్బు డిమాండ్ చేశారు. ఈ భయంకరమైన సంఘటన జూన్ 15 అర్థరాత్రి జరిగింది. నిందితులు బలవంతంగా హరీష్ కుమార్ రావు ఇంట్లోకి చొరబడి, ఆయన్ను కారులో ఎక్కించుకుని హైదరాబాద్ వైపు వెళ్లారు. అయితే, బాదితుడి అదృష్టం, పట్టుదల వల్ల మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద హరీష్ కుమార్ రావు తన చేతి కట్లను విడిపించుకుని తప్పించుకున్నారు. నిందితులు అద్దె కారును వదిలి పారిపోయారు. ఫిర్యాదు అందిన వెంటనే, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.జానకి షర్మిల వెంటనే చర్యలు తీసుకున్నారు. కేసును దర్యాప్తు చేయడానికి నేరస్థులను పట్టుకోవడానికి ఆమె ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ అంకితభావంతో కూడిన బృందాలు అలసిపోకుండా పనిచేసి, వివిధ దర్యాప్తు పద్ధతులను ఉపయోగించి, ఆరుగురు నిందితులను విజయవంతంగా పట్టుకున్నారు. కిడ్నాప్‌కు ఉపయోగించిన కారు, బంగారు చైన్ రూ. 2000 నగదు, పలు మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు విజయవంతంగా పరిష్కరించబడిన సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రజల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పునరుద్ఘాటించారు. శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం ఎంత ముఖ్యమో నొక్కి చెబుతూ, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను అధికారులకు తెలియజేయాలని ఆమె పౌరులను కోరారు.

## ఎంబడి రాజేశ్వర్‌ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని టిపిసిసి మైనారిటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాకు చెందిన ఎంబడి రాజేశ్వర్ టిపిసిసి ప్రదానకార్యదర్శిగా నియమితులైనశుభ సందర్భంగా వారికి పూలా,శాలువతో సన్మానించడం జరిగింది. ఈక కార్యక్రమంలో నిర్మల్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు జునైద్ మెమన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు మతిన్ తాజా మాజీ మున్సిపల కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా ఐజాజ్ హుస్సేన్, ఖిజర్, అర్షద్‌క్కురేషి, సలీం ఖాన్, ఇమ్రాన్ ఉద్దీన్, అర్షద్, నవీద్, సజ్జద్, అహటేషం, ఫాజిల్, అమీస్ పటేల్, మొహ్సిన్ చావుష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం చేయడం జరిగింది.

## మోడల్ స్కూల్‌ను తనిఖీ

ఎమ్మెల్యే సునీత రెడ్డి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామ సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ ను, జూనియర్ కాలేజీని శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మధ్యాహ్న భోజన సమయంలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మేను ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి మంజూరైన యూనిఫాంలను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా సీనియర్ నాయకులు వంజరు శ్రీనివాస్ మృతి చెందడంతో వారి భార్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, ప్రసాద్, భోగశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, ఆంజనేయులు, పిల్లి ఆనంద్, శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రామచంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జగన్, వంజరి శివకుమార్, కృష్ణ గౌడ్, శంకర్ గౌడ్, గడ్డి ఆగమయ్య, మన్నె శ్రీనివాస్, మన్నె మురళి, రవితేజ రెడ్డి, తలారి షేకులు తదితరులు ఉన్నారు.

## నీటి ఎద్దడి గ్రామాల్లో బోర్‌వెల్స్ వేయించిన 'బండి'



ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంట మండలంలోని శాయంపేట, గండ్రపల్లి, శంభునిపల్లి, పాపక్కపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో, జమ్మికుంట పట్టణంలోని రామన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు బిజెపి ఓబిసి మోర్చా కరీంనగర్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, సంపెల్లి సంపత్‌రావు పర్యవేక్షణలో బోర్ వేయించారు. అట్టి బోర్లకు మోటార్లు ఫిట్టింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



ప్రజాపక్షం / మల్లాపూర్: మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు మొగిలిపేట గ్రామంలో రాజ్యసభ ఎంపి దామోదర్ రావు నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని యువత ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ రమణారెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపిడిఒ శశికుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంఎసి చైర్మన్ నర్సయ్య తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పథంలో రామగుండం నియోజకవర్గం

పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నియోజవర్గంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఎన్‌టిపిసి హెలిప్యాడ్ వాటర్ ట్యాంక్ నుంచి నర్రశాలపల్లి ప్రభుత్వ పాఠశాల వరకు రూ.2 కోట్లతో చేపట్టున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌తో కలిసి ఎంపి వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కాకా వెంకటస్వామి కృషితో సింగరేణి కార్మికులకు పింఛన్ మంజూరైనప్పటికి నాటి నుంచి నేటి వరకు పెరగలేదన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే పార్లమెంటులో ప్రస్తావించి పింఛన్ మొత్తం పెరగడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మాట్లాడుతూ రామగుండంలో మూతపడిన జెన్‌కో థర్మల్ స్థానంలో రూ.55 వేల కోట్ల వ్యయంతో నూతన విద్యుత్తు ప్రాజెక్టు సాధించామన్నారు. రామగుండం పునర్వైభవానికి నవ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు. అన్ని డివిజన్లలో రోడ్లు, మురుగుకాలువల నిర్మాణాలు చేపట్టున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక ఈఈ రామన్, ఎస్ఈ శివానంద్, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, కాంగ్రెస్ పార్టీ ఎన్‌టిపిసి పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల తనిఖీ



ప్రజాపక్షం / ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం అధికారులు శుక్రవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే డిగ్రీ కాలేజీ, హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ధర్మపురి మున్సిపల్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా, జగిత్యాల జిల్లా కలెక్టర్, సిడిఎంఎ, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాలతో కాలేజీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు విద్యార్థులకు మెనూలో అందించే దిన సరుకులు, పప్పులు, కాయకూరలు తదితర వాటి నాణ్యతను పరిశీలించారు. మరుగుదొడ్లలో పారిశుద్ధ్య నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని నర్సరీ, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణను పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె. రాజశేఖర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్, వార్డు ఆఫీసర్ వెంకటేష్, నగేష్, నర్సయ్య, మల్లేష్, భాస్కర్, అనిల్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు

జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు గడువు జూన్ 27 వరకు పొడగించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకమైన ఉపకరణాలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు 2025–26 సంవత్సరానికి ఉచితంగా పంపిణీ చేయుటకు తెలంగాణా వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాదు వారి ద్వారా అందించుటకు ఆదేశాలు జారీ చేయబడ్డాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు https://tsobmms.cgg.gov.in// అనుమ వెబ్ సైట్ నందు జూన్ 27 లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన దివ్యాంగులకు ఉచితముగా ఉపకరణాలు పంపిణీచేయడం జరుగుతుందని జిల్లా ఎస్‌సి అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వన్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వన్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆస్పత్రి సిటీ సర్జన్ డాక్టర్ సదాశివ తమగొండ తెలిపారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన గాజంగి రాజశేఖర్ (46) గత రెండు సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాదితో బాధపడుతూ చికిత్స కోసం అనేక ఆసుపత్రులు తిరిగాడని తెలిపారు. తీవ్రమైన చాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వెంటనే ఆయన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకురాగా అతనికి అవసరమైన వైద్య పరీక్షలన్నీ చేసి సుమారు 14 గంటల పాటు శ్రమించి ఓపెన్ హార్ట్ సర్జరీతో పాటు రెండు వాల్వులను రీప్లేస్‌మెంట్ చేశామని తెలిపారు. ప్రస్తుతం పేషెంట్ కోలుకున్నాడని, చాతి నొప్పి శ్వాస ఇబ్బందులు ఏమీ లేవని తెలిపారు. ఈ ఆపరేషన్ ఆరోగ్యశ్రీ పథకంలో చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రోగి బంధువులు సిటీ సర్జన్‌కు, డాక్టర్ గోవింద్ యాదవ్, డాక్టర్ ప్రత్యూషలకు, ఇతర వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

ప్రజాపక్షం/దుబ్బాక: వాకింగ్ కు వెళ్లిన మహిళపై దాడి చేసిన పుస్తెలతాడు ఎత్తుకెళ్ళిన సంఘటన సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో శుక్రవాం జరిగింది. గ్రామానికి చెందిన రంగయ్యాగారి అన్నపూర్ణ అనే మహిళ రోజుమాదిరిగానే పోలీస్‌స్టేషన్ వెనుకాల ఉన్న వెంచర్‌లో వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని దుండగులు దాడి చేసి మెడలోని బంగారు పుస్తెలతాడు అపహరించుకొని పారిపోయారు. ఈ సంఘటనలో మహిళ తలకు, మెడకు గాయాలు కాగా, గమనించిన స్థానికులు బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఈ సంఘటన జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సిద్దిపేట ఆసుపత్రిలో చిక్సిత పొందుతున్న అన్నపూర్ణను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి పరామర్శించారు. దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశించారు.

# పేదల ఆశల హరివిల్లు ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి/దుబ్బాక: : పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలు తెస్తామని మానిఫెస్టోలో చేసిన వాగ్దానాల ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. రాష్ట్రం రూ.8 కోట్ల అప్పులున్నప్పటికీ అభివృద్ధి.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల ఆశల హరివిల్లు ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారందరికీ అందచేసి సొంతింటి కలను సాకారం చేస్తున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం కొండ భూదేవిగార్డెన్‌లో ఇందిరమ్మ రెండవ విడుత 2840 లబ్ధిదారులకు ఇంటి మంజూరు ప్రోసిడింగ్‌లు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వెంకటస్వామి మాట్లాడుతూ ఆ రోజుల్లోనే ఇందిరమ్మ గరిబీ హటావో నినాదం తో పేదరిక నిర్మూలన పథకాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. 12 ఏండ్ల క్రితమే ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇండ్లను మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో ఇల్లు కట్టుకోవాలనే ప్రజల ఆలోచనల ప్రకారం లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల ఇల్లు కట్టుకోవటానికి అందిస్తున్నట్లు తెలిపారు. దళితుల కు అదనంగా మరో లక్ష రూపాయలు చెల్లించనున్నట్లు చెప్పారు. 600 చదరపు అడుగులలోపు ఇండ్లునిర్మించుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. సిద్దిపేట నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున అందరికి ఇస్తామన్నారు. అవసరమైతే జిల్లాకు ఎక్కువ ఇండ్లు మంజూరు చేసేలా సిఎంతో మాట్లాడుతానన్నారు. రైతులకు ఉచితంగా కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉపయోగిస్తున్న 1లక్ష 78వేల గృహాలకు జిల్లాలో ఉచిత కరెంట్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోజుల్లో దీపం పథకం ద్వారనే గ్యాస్ ఇచ్చినట్లు తెలిపారు. 33వేల కోట్ల ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు వినియోగించుకున్నట్లు చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు రెండు లక్షలక వరకు రూ.23 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు చెప్పారు. రూ.10 వేల కోట్ల రైతుభరోసా సాయం వారం రోజుల్లో రైతుల ఖాతలో జమవుతుందన్నారు. కోవిడ్ సమయంలో వైద్యానికి పేద ప్రజల కష్టాలను చూసి కాంగ్రెస్ సర్కార్ రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలవరకు పెంచిందన్నారు. అదనంగా ఖర్చు పెడితే సిఎం రిలిఫ్ ఫండ్ ద్వార అందిస్తున్నట్లు చెప్పారు. రూ.200 కోట్లతో నియోజక వర్గానికి ఇంటిగ్రేటేడ్ స్కూల్ నిర్మించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి అంగీకరించినట్లు తెలిపారు. సన్నవడ్లు సాగుచేస్తున్న రైతాంగానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అందిస్తున్నట్లు చెప్పారు. యువతకు రాజీవ్ యువకిరణం పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నట్లు చెప్పారు. రూ. 1లక్ష 70వేల కోట్ల విదేశి పెట్టుబడులు వస్తున్నాయని, వీటితో యువతకు ఉపాధి కల్పించేందుకు కృషిచేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో అడ్వాన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్న ట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన అంటే ప్రజలకు మంచి పాలన అందించటం కాబట్టి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించటమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి సర్కార్ పనిచేస్తుందని మంత్రి వివేక్‌వెంకటస్వామి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ మహిళలకు సొంతిల్లు అనేది కల...గౌరవానికి సూచిక అడుగగానే ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్స్ అందచేసిన మంత్రి వివేక్‌కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాకు 12వేల 500 ఇండ్లు మంజూరైతే సిద్దిపేట నియోజక వర్గంలో 3వేల ఇండ్లు మంజూరయ్యాయన్నారు. రేపటి నుండి ముగ్గు పోయించుకొని 6 నెల్లో పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి అయ్యే బిల్లులు సమయానికి వచ్చేలా అధికారులతో సమీక్ష చేసి ఇప్పించేందుకు కృషిచేస్తానని హామీనిచ్చారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరి మా అగర్వాల్, మున్సిపల్ చైర్మన్ కడవేరుగురాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,ఆర్డీఓ సదానందం, హౌ జింగ్ పిడి దామోదర్‌రావు, సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ, దుబ్బాక ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల మంజూరు పట్టాల పంపిణీలో రభస

బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య స్వల్ప ఉద్రిక్తత



దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంపిణీ కార్యక్రమంలో రభాస చోటు చేసుకుంది. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక పట్టణంలో నిర్వహించిన ఇండ్ల మంజూరు పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరైన్నారు. స్టేజీపైకి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి రావడంతో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రోటోకాల్ లేని వారు స్టేజిపై నుండి దిగిపోవాలని అన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దానికి దీటుగా బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జిందాబాద్ అంటూ పోటాపోటీగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పోటో చిన్న వేశారని బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ తోపులాట మధ్యలో రాష్ట్ర మంత్రి , ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఇరు పార్టీకి చెందిన నాయకులను పోలీసులు శాంతింప జేశారు. అనంతరం మంత్రి వివేక్, ఎమ్మెల్యేతో కలిసి లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ హైమవతి, అదనపుకలెక్టర్‌గరిమాఅగ్వవాల్ తదితరులు ఉన్నారు.

### పిఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్

## క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పిఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పిఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి సామాజిక ఆరికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పిఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బట్టుపల్లి గ్రామంలో నేడు జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్, నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించి ప్రతి కార్యక్రమం సాక్షి రేషన్ పద్ధతిలో గిరిజన ఆదివాసులందరికీ అందించేందుకు ప్రభుత్వం పిఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ క్యాంప్‌ను వినియోగించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు.. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు కేంద్ర మంత్రి 'బండి' పరామర్శ



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో పర్యటించారు. ప్రముఖ వైద్య నిపుణుడు, ఎంతో మందికి వైద్య సేవలందించిన డాక్టర్ సిహెచ్. రవీందర్ రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కోరెం గ్రామంలోని రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు కరీంనగర్‌లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూంరెడ్డి కుమారుడితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ భూంరెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది పేదలకు వైద్య సాయం అందించిన డాక్టర్ భూంరెడ్డి, డాక్టర్ రవీందర్ రావుల మరణం బాధాకరమని ఈ సందర్భగా బండి సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖులు బూర్ల దక్షిణామూర్తి మాతృమూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడులోని వారి నివాసానికి వెళ్లారు. దక్షిణామూర్తిని పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన కరీంనగర్‌లోని గాయత్రినగర్ బిజెపి బూత్ అధ్యక్షుడు వెంకటరమణ కుటుంబాన్ని, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డ చర్లబూత్కూర్ బిజెపి కార్యకర్త జడ కుమార్‌లను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.

## ప్రజల సహకారంతో పట్టణాభివృద్ధి

ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 41వ వార్డులో రూ.25 లక్షలతో సిసిరోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో అభివృద్ధి పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, నాణ్యత లేని రోడ్లు చేపడితే చర్యలు ఉంటాయన్నారు. రూ.36 కోట్లతో అమృత్ కార్యక్రమంలో భాగంగా తాగునీటి పనులు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి కోరగానే రూ.70 కోట్ల నిధులు జగిత్యాల పట్టణానికి మంజూరు చేశారని, గతంలో ఎన్నడులేని విధంగా ప్రతి వార్డులో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణ పచ్చదనం, పారిశుద్ధ్యం ప్రజల సహకారం తప్పనిసరని, పట్టణాభివృద్ధికి అధికారుల బాధ్యత కూడా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, ఎఐ శ్రీనివాస్, ఎఇ శరణ్, బాలే శంకర్, దుమాల రాజ్‌కుమార్, రాజు, మాజీ కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం


శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ పతకాల సాధనే లక్ష్యమైన ఒలంపిక్ స్ఫూర్తిని యువతలో రగిలించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్‌లో శుక్రవారం ఒలంపిక్ డే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివసేనా రెడ్డి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.860 కోట్లతో విస్తృత కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో సరికొత్త క్రీడా వాతావరణాన్ని నెలకొల్పేందుకు సిఎం కప్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. దాతలు ముందుకు వచ్చి అందిస్తే వారి పేరును ఆ మైదానాలకు పెట్టనున్నట్లు తెలిపారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగిస్తూ పతకాలు సాధించేందుకు కొత్తగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతుందన్నారు. వచ్చే యేడాది ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకై రూ.25 లక్షలు మంజూరు చేశారని , స్టేడియం అభివృద్ధికై కలెక్టర్ తమ వంతు సహకారం అందించారని తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒలంపిక్ డే రన్ యువతలో నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. సుడా పరిధిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయ నున్నట్లు చెప్పారు. క్రీడా మౌలిక సదుపాయాల నిమిత్తం సుడా ద్వారా రూ. 10 లక్షలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి అందించినట్లు పేర్కొన్నారు. ఈ రన్‌లో పాల్గొన్న క్రీడాకారులకు సుడా తరపున టీషర్ట్స్, క్యాపులు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఎ సభ్యులు పడాల రాహుల్, ఎన్‌సిసి కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ జయంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ కృష్ణ, ఆర్‌టిఒ మహేశ్వర్, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి శ్రీనివాస్, డీఈవో శ్రీరాం మొండయ్య, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఎస్ఆర్ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బుర్ర మధుసూధన్‌రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్దారెడ్డి, జిల్లా పెటా అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, శంకరయ్య, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు , వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, ప్రైవేటీ పీఈటీల సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊషన్నపల్లిలో ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు

అనుమతి లేని ప్రైవేట్ వాహనదారులపై ఎంఇఒ ఆగ్రహం



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామానికి వచ్చిన ప్రైవేటు స్కూళ్ల వ్యాన్లు, బస్సులను గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ గ్రామానికి రావద్దని, గ్రామంలోని పిల్లలందరినీ మా ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చదువాలని ప్రజలు ప్రైవేటు స్కూళ్ల వాహనాలను అడ్డుకున్నారు. గ్రామంలోని పిల్లలందరినీ సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందించే ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని వారు కోరుతూ ప్రైవేట్ వాహనాలను అడ్డుకున్నారు. ఉదయం వాహనాలు వచ్చే సమయానికి వారు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద వేచి ఉన్నారు. వ్యాన్లు, బస్సుల్లో ఎక్కుతున్న పిల్లల్ని దించి వేశారు. ఈ ఘటనతో అక్కడ గ్రామ ప్రజలందరూ గుమిగూడారు. గ్రామ ప్రజలందరూ కలిసి ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లు, బస్సులను అడ్డుకుంటున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య శ్రీరాంపూర్ ఎంఈఓ సిరిమల్ల మహేష్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ ప్రైవేటు పాఠశాలల వ్యాన్లు ఎక్కించడానికి సిద్ధంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపించాలని కోరారు. అక్కడే ఉన్న పెగడపల్లి, శ్రీరాంపూర్ గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లు, బస్సులను తనిఖీ చేశారు. పిల్లల్ని వ్యాన్లలో తీసుకెళ్లడానికి మీకు పర్మిషన్ ఉందాని ఎంఈఓ అడగడంతో వారు లేదని సమాధానమిచ్చారు. పర్మిషన్ లేకుండా ఎలా నడుపుతున్నారని, పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి పిల్లలను తీసుకెళ్లడానికి అనుమతి లేని, మంచి కండిషన్లో లేని ఏ వాహనం వచ్చినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సంబంధిత పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని ఎంఈఓ మహేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు, నాయకులు, యువకులు, పలువురు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యులు



ప్రజాపక్షం/కొమురవెలి: కొమురవెల్లి మల్లికార్జున స్వామిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ కుటుంబ సమేతంగా శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, ఆలయ సూపరింటెండెంట్ రాములు, గజ్జె వెంకటేష్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

## ఏజ్ ఫ్రాడ్‌కు చెక్..

### ఇకపై అండర్-16 క్రికెటర్లకు 'సెకండ్ బోన్' టెస్టు



క్రికెట్ అనే కాదు పలు ఆటల్లో కొందరు ఆటగాళ్ల వయసుపై వివాదాలు తలెత్తడం చూశాం. ఐపిఎల్ 18వ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ కూడా ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు ఎదుర్కొన్నాడు. అంతేకాదు అండర్ 16 ఆటగాళ్లను తదుపరి సీజన్‌లో వయసు పైబడిందనే కారణంతో అనుమతించడం లేదు. దాంతో, ఈ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై జూనియర్ స్థాయిలో ఏ క్రికెటర్ కూడా వయసును కప్పిపుచ్చకుండా వైద్యపరీక్షలను కఠినతరం చేసింది. ఇప్పటివరకూ 1416 ఏళ్ల అబ్బాయిలకే బోన్ టెస్ట్ జరిపేవారు. ఈ పరీక్షలో నిర్ధారణ అయిన వయసుకు ఒక ఏడాదిని కలిపేవారు. అంటే.. ఉదహరణకు ఒక ఆటగాడి వయసు 14.3 సంవత్సరాలు అనుకోండి.. బిసిసిఐ ప్రకారం అతడికి 15.3 సంవత్సరాలు ఉన్నట్టుగా పరిగణిస్తారు. దీన్నే మ్యాథమేటికల్ ఏజ్ అని పిలుస్తారు.

**ఎంపిక సమయంలో**

జూనియర్ స్థాయిలో ఆటగాళ్ల ఎంపిక సమయంలో బోన్ టెస్టు చేస్తారు. ఈ పరీక్షలో వారి వయసును పక్కాగా లెక్కించడం సాధ్యమవుతుంది. అయితే..ఈ ఏడాది అండర్ 16 టీమ్‌లో ఆడిన వాళ్ల తదుపరి సీజన్ సమయానికి వయసు 17క చేరడంతో అనర్హతకు గురవుతున్నారు. అందుకు.. ఇకపై వీళ్లకు సెకండ్ బోన్ టెస్టు జరపాలని బిసిసిఐ నిర్ణయించింది. ఈ టెస్ట్‌ను 16 ఏళ్లున్న అబ్బాయిలకు, 15 ఏళ్లున్న అమ్మాయిలకు నిర్వహిస్తామని తెలిపింది.



## హాకీ క్రీడాకారులకు బొనాంజా..



భారత హాకీ క్రీడాకారులకు గుడ్‌న్యూస్. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వాళ్ల కోరిక ఫలించనుంది. అంతర్జాతీయ స్థాయిలో అదరగొడుతున్న ఆటగాళ్లకు ప్రోత్సాహకంగా కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ బంపర్ బొనాంజా ఇవ్వనుంది. జాతీయ క్యాంప్‌నకు ఎంపికైన పురుష, మహిళా ప్లేయర్లకు ప్రతి నెల అదనంగా రూ.25వేలు చెల్లించనుంది. గురువారం జరిగిన మిషన్ ఒలింపిక్ సెల్స్ నెలవారీ సమావేశంలో హాకీ ఇండియా అభ్యర్థనను అంగీకరించిన మంత్రిత్వ శాఖ.. టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం కింద ఈ అలవెన్స్ అందజేస్తామని మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా మొత్తంగా 80 మంది (40 మంది పురుషులు, 40 మంది మహిళా క్రీడాకారులు) లబ్ధి పొందనున్నారని హాకీ ఇండియా వెల్లడించింది. హాకీ ప్లేయర్లకు అదనపు భత్యం ఇవ్వాలని హాకీ ఇండియా పలుమార్లు విజ్ఞప్తి చేసింది. ఈ విషయంపై గురువారం జరిగిన మిషన్ ఒలింపిక్ సెల్ సమావేశంలో చర్చ జరిగింది. ఆటగాళ్లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నెల నెలా రూ.25 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. ఫామ్, ఫిట్‌నెస్.. ఈ రెండు అంశాల ఆధారంగా ఆటగాళ్లను ఎంపిక చేస్తాం అని మంత్రి మాండవీయ వెల్లడించారు. అంతేకాదు ఈ సమావేశంలో కోర్ గ్రూప్ అథ్లెట్లకు ప్రతి నెల రూ.50 వేలు ఇవ్వాలని తీర్మానించామని ఆయన తెలిపారు. హాకీ ఆటగాళ్లకు నెలనెలా రూ.25 వేలు ఇవ్వడం కోసం ప్రభుత్వం రూ.20 లక్షలు ఖర్చు చేయనుంది.

**పారిస్ ఒలింపిక్స్‌లో భారత ఆటగాళ్ల సంబురాలు**

క్రికెటర్ల మాదిరిగానే తమకూ సెంట్రల్ కాంట్రాక్ట్ ఇవ్వాలని హాకీ ఆటగాళ్లు ఎప్పటినుంచో కోరుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రిత్వ శాఖ నెల నెలా రూ.25 వేలు ఇవ్వాలని నిర్ణయించడం క్రీడాకారులకు ఎంతగానో ఉపయుక్తం కానుంది. గత కొన్నేళ్లుగా భారత పురుషుల, మహిళల జట్లు అంతర్జాతీయ స్థాయిలో అదరగొడుతున్నాయి. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యంతో మెరిసిన హర్మన్‌ప్రీత్ సింగ్ బృందం.. పారిస్ విశ్వక్రీడల్లోనూ సంచలన ప్రదర్శనతో కంచు మోత మోగించి చరిత్ర సృష్టించింది. అయితే.. ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్‌లో మాత్రం వరుస వైఫల్యాలతో తీవ్రంగా నిరాశపరుస్తోంది.

## యశస్వి శతక గర్జన

భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(100 నాటౌట్) ఇంగ్లాండ్ గడ్డపై శతక గర్జన చేశాడు. నిరుడు వెస్టిండీస్, ఆస్ట్రేలియా పర్యటనల్లో సెంచరీతో చెలరేగిన ఈ యంగ్ సంచనలం.. ఇంగ్లాండ్ బౌలర్ల భరతం పడతూ ఐదోసారి మూడంకెల స్కోర్ అందుకున్నాడు. హెడింగ్లేలో జరుగుతున్న తొలి టెస్టులో క్రీజులో పాతుకుపోయిన ఈ యంగ్‌స్టర్ విధ్వంసక సెంచరీతో జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. పేసర్ బ్రాండన్ కార్సే ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు, ఆపై సింగిల్ తీసిన యశస్వీ టెస్టుల్లో వంద నమోదు చేశాడు. మరో ఎండ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(58 నాటౌట్) కూడా చెలరేగి ఆడుతున్నాడు. దాంతో, టీమిండియా భారీ స్కోర్ దిశగా సాగుతోంది. ఈ ఇద్దరి విధ్వంసంతో భారత్ టీ సమయానికి 2 వికెట్లు కోల్పోయి 215 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ గడ్డపై తొలి టెస్టు ఇన్నింగ్స్‌లోనే సెంచరీ చేసిన ఐదో భారత బ్యాటర్‌గా జైస్వాల్ నిలిచాడు. అంతకుముందు మురళీ విజయ్ (146.. 2014), విజయ్ మంజ్రేకర్ (133.. 1952), సౌరభ్ గంగూలీ (131.. 1996), సందీప్ పాటిల్ (129*.. 1982) ఈ ఘనత సాధించారు. లీడ్స్ మైదానంలో టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి భారత ఓపెనర్‌గానూ జైస్వాల్ రికార్డు సాధించాడు.

# ఫోకస్ సైన్స్



## భూమి లోపల చంద్రుడి అవశేషాలు!

భూమికి ఉపగ్రహమైన చంద్రుడిపై పరిశోధనలు దశాబ్దాలుగా జరుగుతున్నాయి. అయితే, భూమి లోపల చంద్రుడి అవశేషాలు దాగి ఉన్నాయన్న వార్త ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇటీవల పరిశోధకుల తాజా నివేదిక ప్రకారం, సుమారు 450 కోట్ల సంవత్సరాల క్రితం 'థియా' అనే అంగారకుడి పరిమాణంలో ఉన్న గ్రహం భూమిని ఢీకొట్టింది. ఆ ఘటనలో విడిపోయిన శకలాలు చంద్రుడిగా మారాయి. కానీ, థియా గ్రహంలోని కొన్ని భాగాలు చంద్రుడిగా కాకుండా భూమి లోపలే మిగిలిపోయాయి. ఇవి భూమి ఉపరితలం కింద రెండు పెద్ద ముద్దలుగా ఉన్నాయని, భూకంప తరంగాల విశ్లేషణ ద్వారా వీటి ఉనికి గుర్తించారని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. ఈ సిద్ధాంతం ప్రకారం, భూమి లోపల దాగి ఉన్న ఆ అవశేషాలు భూమి యొక్క అంతర్గత నిర్మాణాన్ని, భూకంప తరంగాల ప్రవర్తనను ప్రభావితం చేస్తున్నాయని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ నివేదికలోని అంశాలపై మరింత లోతైన పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఆసక్తిగొలిపే సూర్యాయనం



భూమికి సంబంధించినంత వరకూ జూన్ 21వ తేదీ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏడాదిలో అత్యంత సుదీర్ఘమైన పగలు నమోదయ్యే రోజు ఇది. సాధారణంగా జూన్ 20 లేదా 21 తేదీల్లో 'సమ్మర్ సోల్‌స్టైస్' (సూర్యాయనం) చోటు చేసుకుంది. ఇది అత్యంత ఆసక్తికరమైన పరిణామం. ఈ ఏడాది సమ్మర్ సోల్‌స్టైస్ జూన్ 21వ తేదీ శనివారం ఉదయం 8.11 నిమిషాలకు జరుగుతుంది. పగలు 15 గంటలా, 9 నిమిషాలు కొనసాఅప్ అవకాశం ఉంది. మిగతా నెలలతో పోలిస్తే పాలపుంత (మిల్కీ వే) జూన్‌లో చాలా స్పష్టంగా కనిపించడానికి కారణం కూడా దే. మిల్కీ వే గెలాక్సీ మన రాత్రి ఆకాశంలో కనిపించే తెల్లటి మబ్బులా ఉండే వెలుగు పట్టీ. ఇది మిల్కీ వేలోని కోట్లాది నక్షత్రాలు, గ్యాస్, డస్ట్ కలిసి ఏర్పడినదే. మిల్కీ వే గెలాక్సీ స్పైరల్ ఆకారంలో ఉంటుంది. మన సౌరమండలం ఈ గెలాక్సీలోని ఒరియన్ ఆర్మ్‌లో ఉంది. రాత్రి సమయాల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, మిల్కీ వేను ఆకాశంలో స్పష్టంగా చూడవచ్చు. ఇది సగం ఆకాశాన్ని విస్తరించి, తెల్లటి పట్టీలా కనపడుతుంది. ఇక సూర్యాయనం రోజు సూర్యుడు ఉత్తర దిక్కుకు అత్యంత దగ్గరగా, మధ్యాహ్నం అత్యధిక ఎత్తులో ఉంటాడు. ఫలితంగా, ఉత్తరార్ధ గోళంలో సంవత్సరంలో అత్యంత పొడవైన రోజు, రాత్రి అత్యల్పంగా ఉంటుంది. సూర్యాయనం రోజు సూర్యుడు ఆకాశంలో అత్యంత ఎత్తులో ఉంటాడు, కాబట్టి మధ్యాహ్నం సూర్యుడు సాధారణ రోజులతో పోల్చితే ఎక్కువ సమయం ఆకాశంలో ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో, సూర్యోదయం లేదా సూర్యాస్తమయ సమయంలో ప్రత్యేక రంగుల ఆకాశం (ఆరంజ్, ఎరుపు) చూడవచ్చు. సూర్యాయనం తర్వాత రాత్రి ఆకాశం త్వరగా చీకటిగా మారుతుంది. బుధుడు, శుక్రుడు, అంగారకుడు, శని గ్రహాలు స్పష్టంగా కనిపిస్తాయి. సూర్యుడు ఉత్తరార్ధ గోళానికి అత్యంత దగ్గరగా ఉండటంతో, ఎక్కువ వేడి అనుభూతి అవుతుంది. వేసవి తుది దశలో ఉండే ఈ కాలంలో, పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగా అధికంగా ఉంటాయి. వేడి గాలులు, తక్కువ మేఘావృతం: చాలా ప్రాంతాల్లో పొడి గాలులు వీస్తాయి, కొన్ని చోట్ల మేఘావృతం తగ్గిపోతుంది. అయితే, కొన్నిచోట్ల వర్షాకాలం ప్రారంభ దశలో ఉండటం వల్ల మేఘాలు, తేలిక పాటి వర్షాలు కూడా ఉండొచ్చు. సవి చివరిలో వాయు నాణ్యత మెరుగ్గా ఉంటుంది, కానీ వేడి కారణంగా కొన్ని ప్రాంతాల్లో పొడి గాలులు వీస్తాయి.

## 'సైంటిస్ట్' అవతారమెత్తుతున్న ఎఐ



కృత్రిమ మేధస్సు (ఎఐ) అత్యంత వేగంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్నది. తాజా దశలో ఏకంగా 'సైంటిస్ట్' అవతారం ఎత్తుతున్నది. స్వయంచాలక యంత్రాల పరిశోధనలో తాజా దశగా 'ఎఐ సైంటిస్ట్' అనే కొత్త తరహా కృత్రిమ మేధస్సు ఏజెంట్లు అభివృద్ధి అవుతున్నాయి. ఇవి స్వయంగా పరిశోధన చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండడం విశేషం. కొత్త సిద్ధాంతాలు ప్రతిపాదించడంలో, డేటా విశ్లేషణలో, ప్రయోగాలు రూపొందించడంలో ఇవి సహాయపడతాయి. ఇది ఆటోమేటెడ్ రీసెర్చ్‌కు కొత్త దారులు తెరుస్తోంది. కొత్త పరిశోధనా ఆలోచనలను రూపొందించడం, కోడ్ రాయడం, ప్రయోగాలు నిర్వహించడం, ఫలితాలను విశ్లేషించడం, విజువలైజేషన్ చేయడం, శాస్త్రీయ పత్రాలు తయారు చేసి, స్వయంగా రివ్యూలు సిద్ధం చేయడం వంటి పనులను ఎఐ చేస్తున్నది. ఒక రకం ఎఐ సాంకేతికత వ్యవస్థలు మానవ శాస్త్రవేత్తల మాదిరిగానే పరిశోధనను పూర్తిగా స్వతంత్రంగా నిర్వహించగలవు. గత పరిశోధనలపై ఆధారపడి, కొత్త ఆవిష్కరణలకు దారితీసేలా ఐడియాలను అభివృద్ధి చేయడం వీటి ప్రత్యేకత. అయితే, శాస్త్రవేత్తలు మాత్రం పరిమితులను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. మానవ పరిశోధకుల సృజనాత్మక ఆలోచన, సందర్భోచిత తార్కికతను అనుకరించడంలో యంత్రాలు ఇప్పటికీ పరిమితులకు లోబడే ఉన్నాయని, శాస్త్రీయ సమస్యలను బహుముఖీనంగా విశ్లేషించే సామర్థ్యం మానవులకు మాత్రమే ఉందని స్పష్టం చేస్తున్నారు. అంతేకాదు, పరిశోధనా ఫలితాలను స్వయంచాలకంగా సమగ్రపరచడం, వాటిని క్రొత్త సిద్ధాంతాలతో సమన్వయించడం సవాలుగా మిగిలింది. ఇది మానవయంత్ర సహకారాన్ని తప్పనిసరిగా చేస్తుంది. ప్రస్తుత శాస్త్రీయ సంస్థలు (జర్నల్స్, పీర్ రివ్యూ విధానాలు) ఎఐజనిత పరిశోధనలకు అనుగుణంగా మారవలసి ఉంది. నూతన ప్రమాణాలు మరియు ధ్రువీకరణ విధానాల అవసరం తీవ్రంగా ఉంది. ఇలా వుంటే, యంత్రాల ద్వారా కనుగొన్న ఆవిష్కరణలకు స్వాతంత్ర్యపు స్థాయి, సృజనాత్మకతకు హక్కు వంటి నైతిక సమస్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ సవాళ్లు అధిగమించడానికి మానవయంత్ర సహయోగాన్ని ప్రోత్సహించే సంస్థాగత మార్పులు, ఎఐ సిస్టమ్లలో సందర్భ సున్నితత్వాన్ని పెంపొందించే సాంకేతిక నవీకరణలు అవసరం.

# ప్రజా పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/కొహెడ :** ప్రజా పోరాటాలు చేసేది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో తాళ్లపల్లి ఎల్లయ్య, పిల్లి రజిని అధ్యక్షతన జరిగిన సిపిఐ కొహెడ మండల 14వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారతదేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం, పరాయి పాలనను ఎదిరించి స్వాతంత్రం మా జన్మ హక్కని దేశ ప్రజలను కూడగట్టి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో క్రియాశీలక పాత్ర పోషించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. అనేక మందిని త్యాగం చేసి, సమ సమాజ స్థాపనే లక్ష్యంగా, దోపిడీ లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం పోరాడిన దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ అని, నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షకుల సమస్యలతో పాటు దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం పోరాడుతూ వంద సంవత్సరంలోకి సిపిఐ అడుగు పెట్టిందన్నారు. దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు, సంపన్నవర్గాలకు అనుకూల నిర్ణయా లు చేస్తూ దేశ సంపదను కొళ్లగొడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యంలో చేసి యువతకు ఉపా ధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్‌కు ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆలస్యం అవుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, పెన్షన్ల పెంపు, రైతుల రుణమాఫీ తదితర హామీలను నేరవేర్చాలని, లేకుంటే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం శ్రామిక వర్గాల విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పీడిత వర్గాల పక్షాన నిరంతరం ఉద్యమించడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభలో సిపిఐ కొహెడ మండల నూతన కార్యదర్శిగా వేల్పుల శ్రీనివాస్‌ను, 21 కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముంజ గోపి, జేరిపోతుల జనార్ధన్, బోనగిరి శంకర్, నాయకులు చల్ల సత్తిరెడ్డి, జాగిరి బాలయ్య, ఎఐఎస్ఎఫ్ నాయకులు చిట్యాల శేఖర్, వేల్పుల ప్రసన్న కుమార్, మిట్టపల్లి సుధాకర్, అంతయ్య, రామన కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే పార్టీ సిపిఐ





### పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మా

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ఓట్లు, సీట్లు అధికారంతో సంబంధంలేకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్ నర్సింహ్మా అన్నారు. శుక్రవారం సిపిఐ పెద్దకొత్తపల్లి మండలం 18వ మహాసభల వెన్నచర్ల గ్రామంలో జరిగింది. మహాసభ సందర్భంగా గ్రామంలో సిపిఐ జెండాలు చేతబూని వందలాదిమంది కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. మహాసభలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి బాల్‌నర్సింహ్మా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘనత సిపిఐకి ఉందన్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్, జిల్లా కార్యవర్గసభ్యులు టి.నర్సింహ్మా, పెబ్బేటి విజయుడు, మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాస్, నాయకులు బండి లక్ష్మి పతి, శివ,స్వామి, లక్ష్మి నారాయణ, కృష్ణయ్య, సాయిలు, కృష్ణ, వాసు, గోపాల్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతుల పక్షాన పోరాటం

### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా



**ప్రజాపక్షం/చంద్రుగొండ :** పోడు భూముల రైతుల పక్షాన పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జడ శ్రీను, పలగాని రామకృష్ణ అధ్యక్షతన సిపిఐ చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల మహాసభలను ఘనంగా నిర్వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ సిపిఐఆధ్వర్యంలో ఈ ప్రాంత పోడు సాగు దారు రైతులకు అండగా ఉండి కేసులు, నిర్బాంధాలను ఎదుర్కొని ఈ ప్రాంత రైతులకు న్యాయం జరిగేలా అనేక పోరాటాలు చేశామన్నారు. జలగం వెంగళరావు ప్రాజెక్టు పూర్తిగా గిరిజన ప్రాంత రైతులకు ఉపయోగకరమైన ప్రాజెక్టు అని అలాంటి ప్రాజెక్ట్ తెగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని సిపిఐ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఏ సమస్య ఉన్న మొదటిగా ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. అనంతరం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ చంద్రుగొండ మండల కార్యదర్శిగా బొర్రా కేశవరావు మూడవ సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శిగా కుర్సం రాములు, గంగుల లక్ష్మీ నారాయణ, మండల కమిటీ సభ్యులుగా 15 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సిపిఐ అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శిగా ఉకే నారాయణ, సహాయ కార్యదర్శిగా పలగాని రామకృష్ణతో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మహాసభలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్డి సలీం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు గార్లపాటి రామనాథం, నేరెళ్ళ రమేష్, చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలను నిషేధించాలి

### ఫీజు బకాయిలు ఇవ్వకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటే
### విద్యార్థులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఎప్పుడు ఇస్తారు?
### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి





**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను నిషేధించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భయపడుతుందని ఆయన అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మణికంఠరెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు తాండ్ర సదానందం, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీకి రాష్ట్రప్రభుత్వం, విద్యాశాఖ వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రభుత్వ గురుకులాలు, బెస్ట్ అవలేబుల్ స్కీమ్ పాఠశాలలు మూతపడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోతే స్థానికసంస్థల ఎన్నికల్లో విద్యార్థుల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. విద్యార్థులకు రూ.ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఇంకెప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి వ్యాపారం చేస్తున్నారని, ప్రభుత్వం అధిక ఫీజులను నియంత్రించకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా వ్యవహరిస్తుందని, అధిక ఫీజులు వసూలు చేస్తే సీజ్ చేసే దమ్ము ధైర్యం విద్యాశాఖ అధికారులకు లేదని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల ఆర్‌టిసి బస్‌పాస్ చార్జీలను పెంచడం సరికాదని, విద్యార్థులకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ గురుకులాలకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు బిల్లులు చెల్లించక అందులో చదివే విద్యార్థులు ఇంటి వద్ద ఉండే పరిస్థితి ఉందన్నారు. పాఠశాల, కళాశాల, యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గురుకులాలు మోడల్ స్కూల్లో, కెజిబివిలలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషిచేయాలన్నారు. విద్యార్థులు లేరని సాకుతో ప్రభుత్వం 12 ఎస్‌సి గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాల, కళాశాలల గుర్తింపు రద్దు చేసే విధంగా కఠిన చట్టం తేవాలన్నారు. ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో ఆ విద్యాసంస్థల ఎదుట ధర్నాలు చేస్తామన్నారు. ప్రభుత్వం విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం సరికాదని, వెంటనే అన్నిరకాల ఫీజు బకాయిలు విడుదల చేయాలని, సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా విద్యాశాఖను నిర్వహిస్తున్న తరుణంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులను ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వం పెంచవద్దని బి కేటగిరి సీట్లను లక్షల రూపాయలకు అమ్ముతున్న కళాశాలలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్ , జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితీలేష్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాతంగి సాగర్, శివరామకృష్ణ, హర్ష, సిహెచ్ వైష్ణవి, నాగరాజు, శివ, అనుప్ సాయి, శంకర్, సృజన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పట్టాలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో నివసించడానికి ఇళ్లలేక డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఆశ్రయించిన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు అందజేయాలని ఆయన కోరారు. ఈ మేరకు స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా నాయకత్వంతో కలిసి హన్మకొండలోని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కంచనపల్లి గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మౌలిక వసతులు కల్పించాలని, అక్కడి పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించడంతోపాటు ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడి వినతిపత్రం అంద జేశారు. ఇందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కడియంను కలిసిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, ఆకుల శ్రీను, మండల నాయకులు దానియేల్, కందుకూరి మల్లేశం, వెంకటయ్యా, కృపానందం, శ్రీలత, గొంగళ్ల అనిత, శోభ, అనిత, తదితరులున్నారు.





# స్థానికం

REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/చింతకాని : రాఘవాపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి శుక్రవారం ఉదయం మాజీసర్పంచ్ కొండపర్తి గోవిందరావు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరీ చేయడం పట్ల గ్రామ స్థులు హర్షం వక్తం చేసి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరాజు, సీపీఐ సీనియర్ నాయకులు కొల్లి గోవిందరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, కొప్పుల గోవింద రావు,మడుపల్లి భాస్కర్, గోపి, కిలారు మనోహర్‌బాబు, పెంట్లాయ అప్పా రావు, ఒర్సు వీరభద్రం, స్థానిక నాయకులు కొండపర్తి బాలాజీ, పీఆర్ ఎఈ రఘు తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1కోటి చెక్కు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టే బులు కుటుంబానికి రూ.1కోటి రూపాయల చెక్కును ఎస్‌పి రోహిత్‌రాజ్ శుక్రవారం అందజేశారు. పోలీస్ శాలరీ ప్యాకేజ్ ఖాతా ద్వారా యూని ఫారం సర్వీస్ కష్టమర్ల సంక్షేమానికి ఎస్‌బిఐ ప్రవేశపెట్టిన స్కీం ద్వారా వచ్చిన నగదును మృతుడు అనీల్‌కుమార్ కుటుంబానికి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ప్రమాదబీమాను పొందాలని తెలిపారు. విధుల్లో నిత్యం తలమునకలై ఉండే పోలీసులు ఆరోగ్యాలపట్ల, రోడ్లపై తిరిగే సమ యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ సత్యనారాయణ, చీఫ్ మేనేజర్ అంజనేయ రమేష్, బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్లలకు అండగా నిలబడదాం

ప్రజాపక్షం/వైరా : 'వుయ్ టుగెదర్ టు సర్వ్ నీడి' ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థిని షేక్ సమీనా వైరా న్యూలిటిల్‌ఫ్లవర్ స్కూల్‌కు చెందిన తండ్రి హుస్సేన్ వికలాంగుడు కావడం వలన కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకొని ఈమెకు ఒక సంవత్సరం స్కూల్ ఫీజు రూ.25వేలను అందిం చారు. వుయ్ టుగెదర్ టు సర్వ్ నీడి ఫౌండర్లు పి.సరిత, టి.భావన, ఎస్.రామకృష్ణ, జి.నాగరాజు, హసీనా మాట్లాడుతూ ఆడపిల్లలు విద్యారం గంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని, స్టేట్ ర్యాంకులు సాధించాలని మనందరి ఆశ. ఈ ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకయ్య, కె.ఆనంద్, జవ్వాజి నర్సింహారావు, చిలుకూరి అపర్ణ, ఆనంద్, కె.నరేష్, అమలా, రామ్మోహన్, రాజేశ్వరి, రజిని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తోడ్పడిన ప్రతిఒక్కరికీ ఫౌండర్లు కృతజ్ఞతలు తెలిపారు.



## 'విశ్వశాంతి'లో విద్యార్థులకు యోగా

ప్రజాపక్షం/సత్తుపల్లి : ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక, శారీరక ప్రశాంతత కోల్పోతున్నారని, ఇలాంటి పరిస్థి తుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని, గత 25 సంవ త్సరాలుగా సత్తుపల్లిలో ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న రాజరత్నాచారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించు కొని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో యోగ ఆసనాలు, నమస్కా రాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ బత్రా భవాని మాట్లాడుతూ ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు. దానికి వయసుతో సంబంధం లేదు. మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. అనంతరం రాజరత్నా చారి, భవానీలను విశ్వశాంతి విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.



## ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### డిఎంఅండ్‌హెచ్‌వో కళావతి బాయి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి బి.కళావతి బాయి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సైదులు పర్యవేక్షణలో కార్పొరేషన్ ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబి రాన్ని డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ కళావతి బాయి, మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్ హెచ్‌వో మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పనిచేసే ఆఫీస్ సిబ్బందితోపాటు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది నిత్యం ప్రజల మధ్య ఉంటూ విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. వారి ఆరోగ్యాన్ని పరిర క్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విధుల్లో భాగంగా ఆరో గ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే అనారోగ్యాలకు గురవుతామన్నారు. మేయర్, కమిష నర్ వినతి మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యులు, ఫార్మసి ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నిషియన్లు, పారా మెడికల్ సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారన్నారు.
వారంలో రెండు రోజులు మంగళ, శుక్రవారాలు నిర్వహించే డ్రైడే కార్యక్ర మంలో పాల్గొని స్వచ్ఛాభారత్ అభియాన్‌లో భాగస్వాములు కావాలని తెలి పారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లా, టిఎంఎల్ జి. సుజాత, డిఎంఎల్ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చందునాయక్, ఎన్‌హెచ్‌ఎం (డిపిఎం) దుర్గ, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్‌కుమార్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ చందన, పారా మెడికల్ సిబ్బంది శ్రీకాంత్, వైద్యులు నివేద, లోహిత, రాధ, కృష్ణచైతన్య, అమీనా, ఆశ, రాజేష్, విష్ణుసింగ్, ప్రియాంక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐని బలమైన శక్తిగా నిర్మిద్దాం






### జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్
### అట్టహాసంగా డివిజన్‌శాఖ మహాసభ
### ప్రజాపక్షం 30సంవత్సర చందాలు అందజేత

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ పార్టీని బలీయమైన శక్తిగా నిర్మాణం చేసుకుందామని ఆ పార్టీ జిల్లా సహాయకార్య దర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులా పురంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో డివిజన్ మహాసభను మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, దొంతగాని వెంకన్న, మేళ్లచెర్వు రవి అధ్యక్షతన నిర్వహిం చారు. తొలుత ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని దండి సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీని బలహీనపరచాలని ప్రత్యర్థులు పెట్టిన నిర్బం ధాలను అధిగమించి వృక్షంగా నిలదొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అమరుల త్యాగం, పోరాటం ఎంతో కీలకంగా పనిచేశాయన్నారు. కార్పొరేట్ విధనాలను అవలంభిస్తున్న ప్రభుత్వాల పాలనతో విసిగి వేసారిన ప్రజలు కమ్యూనిస్టుల ఆవశ్యకత కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ విశ్లేషకులు సైతం దీనిని నొక్కిచెబుతున్నారన్నారు. రాబోవు రోజులు కమ్యూనిస్టులవేనని, యువత క్రియాశీలకంగా పనిచేయాలని పిలు పునిచ్చారు. అనంతరం 31,32 డివిజన్ల పార్టీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. 31వ డివిజన్ కార్యదర్శిగా దొంతగాని వెంకన్న, సహాయకార్యద ర్శులుగా మేళ్లచెర్వు రవి, గణపరపు ఉపేందర్, 32వ డివిజన్ కార్యదర్శిగా మామిడి సుదర్శన్‌రెడ్డి, సహాయకార్యదర్శులుగా బద్దల మలయ్య, పొన్నం ఉమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ డివిజన్లకు మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, ఓరుగంటి శేషగిరి, వెన్నం భాస్కర్‌ను ఇంచార్జులుగా నియమించారు. అలాగే డివిజన్ శాఖ తరుపునుంచి ప్రజాపక్షం దినపత్రికకు 30 సంవత్సర చందాలను చేర్పించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, ఐఎఎల్ జాతీయసమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, మాజీ ఎంపిపి మేళ్లచెర్వు లలిత, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఘనపరపు ఉపేందర్, పాలేరు నియోజక వర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం

## కమ్యూనిస్టు పార్టీ పోరాటం



### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య

ప్రజాపక్షం/మణుగూరు : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టు పార్టీ అని, నిరంతరం ప్రజా సమస్య లను పరిష్కరించాలని పోరాడేది సిపిఐ ఎర్ర జెండా పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య అన్నారు. గురువారం రాత్రి రాజపేట, ముత్యాలమ్మనగర్ గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం రామకోటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య హాజరై మాట్లాడుతూ ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగించారని, వేలాది ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర సిపిఐదన్నారు. పార్టీ 100 సంవ త్సరాల చరిత్ర కలిగిందన్నారు. 26వ తేదీన మణుగూరులో కిన్నెర కల్యాణ మండపంలో పట్టణ, మండల మహాసభలు జరగనున్నాయని, దీనికోసం సిపిఐ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా హాజరుకానున్నారని, కావున మహా సభలకు ప్రతినిధులు తరలి రావాలని వారు పిలు పునిచ్చారు. రాజుపేట గ్రామ సమస్యలు ఎవరికి పట్టదా అని, ప్రజల ఆరోగ్యాలు, సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, మణుగూరు సిపిఐ మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు తోట రమేష్ జక్కుల రాజబాబు, శ్రీకాకుళం వీరమల్లు, కనతాల సంపత్, గడ్డం వెంకటేశ్వర్లు, కణితి సత్యనారాయణ, వేర్పుల నరేష్, యనమల సుధాకర్, పోతుల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొ న్నారు. అనంతరం నూతన కమిటీలు ఎన్నుకు న్నారు. రాజపేట శాఖ కార్యదర్శిగా ఈర్ల రామ కోటి, సహాయ కార్యదర్శిగా కనతాల సంపత్, గౌరవ అధ్యక్షులు శ్రీకాకుళం వీరమల్లును మహిళా కమిటీని ఎన్నుకున్నారు.



## పేదవాడి సొంత ఇంటి కలను సాధ్యం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి : పేదవాడి సొంత ఇంటి కలను సాధ్యం చేయ డమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనకు విచ్చేసిన వారికి ఎమ్మెల్యే జారే ఆదినారా యణ, జిల్లా నాయకులు పరసా వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు వనమా గాంధీ, యువజన అధ్యక్షులు వేముల నరేష్, వేముల రమణ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇండ్లు అందించాలని మహత్తర కార్యక్రమం చేపట్టిందని, పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. దానిలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి ఎంపిక చేయబడిన అట్ల మోహన్‌రావు, ప్రమీల దంపతులకు నూతన వస్త్రాలను అందించి, ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయించి పునాది రాయిని వేసి ప్రారంభించారు. అనంతరం పెంట్లం పంచాయితీ కంపగూడెం గ్రామంలో ఈదులు వాగుపై 3 కోట్ల 30లక్షల రూపాయల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఎ పిఒ రాహుల్, వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్ పుల్లారావు, ఎంపిడిఒ మహాలక్ష్మి, మంల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, శివాలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు, పూర్ణ చంద్ర రావు, వీరబోయిన నాగేశ్వరరావు, దుబ్బాకుల రాము, రామిరెడ్డి వెంకటరెడ్డి, నేరెళ్ల లాలయ్య, జమలయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రాజా లాలు, శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పామాయిల్‌కు ప్రభుత్వం ప్రాధాన్యం

ప్రజాపక్షం/వైరా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ పంట ప్రోత్సా హకాల్లో భాగంగా శుక్రవారం వైరా మండలం గరికపాడు గ్రామంలో 20 ఎకరాల పామాయిల్ పంట వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ 90శాతం పామాయిల్ మొక్కలు, డ్రిప్ సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహి స్తుంది. కావున రైతులు పామాయిల్ వైపు దృష్టి మరల్చి అధిక లాభాలు పొందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ శాఖ అధికారి మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి సపావత్ సైదులు, పాలకుర్తి మోహిని, బ్రాహ్మణి, రమ్యకృష్ణ, సుంకవల్లి రామారావు, గొట్టెముక్కల వెంకటపతిరాజు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/పినపాక : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూనే, ప్రతి పేదింటికీ అభివృద్ధి, సంక్షేమాలను చేరవేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండ లంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. మండలంలోని జానం పేట, భూపతిరావుపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. జానంపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. భవనాలు శిథిలావస్థకు చేరాయని, స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలపడంతో స్పందించిన ఎమ్మెల్యే నూతన భవనాల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని పంచాయతీరాజ్ డిఇని ఆదేశించారు. జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ జి.గోపాలకృష్ణ, ఎంపిడిఒ సునీల్ కుమార్, ఎంపిఒ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి పూనెం ఉమామహేశ్వరి, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

## నేటి కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

### హాజరుకానున్న మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/ఇల్లెందు : స్థానిక సింగరేణి పాఠశాల గ్రౌండ్‌లో నేడు నిర్వ హించతలపెట్టిన భారీ మహాసభ ఏర్పాట్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పరిశీలించారు. ముఖ్య అతిథిగా హాజరవుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సభలో పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి చంద్రభాను, సిఐ బత్తుల సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు మడుగుసాంబమూర్తి, బోళ్ల సూర్యం, డి.శివకుమార్, చిల్లా శ్రీనివాస్, చెన్నూరి కృష్ణ, ఎర్రసంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

ప్రజాపక్షం/సత్తుపల్లి : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళకు పట్టాలు పంపిణీ చేస్తుందని, గూడు లేని పేదలకు గూడు కల్పించటమే కాకుండా ఉచి తంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, మట్టా చెన్నారావు, పింగుల సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం







### మూడు నెలలు జిల్లాలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు
### పునరావాస కేంద్రాలను గుర్తించాలి
### విపత్తు నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్ అనుదీప్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : విపత్తుల నిర్వహ ణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలని జిల్లా కలె క్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలె క్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ సమావేశ మంది రంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాల్లో మూడు నెలల పాటు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు స్టేషన్‌లో ఉండేలా చర్యలు చేపట్టి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయాలని అధికారు లకు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజ లను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్లను ముందుగా గుర్తించాలని, అవసరమైనపక్షంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లను కూడా రిహాబిలిటేషన్ సెంట ర్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఏ ప్రాంత ప్రజలను ఏఏ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారనే విషయమై మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలను అందించాలన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్స్, మైక్స్, లైట్లు, జేసిబి, క్లినింగ్ ఎక్విప్ మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలన్నారు. విపత్తు సమయంలో ప్రజలు భయపడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా యంత్రాంగంతో ఎలా సహకరించాలి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సమావే శంలో డిఆర్‌వో ఎ.పద్మశ్రీ, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృంద కమాండర్ ఎస్.గౌతమ్, ఎఎస్‌ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్‌కుమార్, కానిస్టే బుల్స్ రియాజుద్దీన్, కె.జనార్ధన్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి**

**ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలి**

ఎఐ టూల్స్ వంటి అధునీక సాంకేతికతను అంది పుచ్చుకోవాలి

అధికారులు, సిబ్బంది సమర్థవంగా విధులు నిర్వ హిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్ర వారం జిల్లా కలెక్టర్ అనుదీన్ దురిశెట్టి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టరేట్ సమా వేశ మందిరంలో కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కలెక్టరేట్‌లో పనిచేసే సిబ్బంది మొత్తం ఒక బృందంగా పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా సిబ్బంది పనిచేయాలన్నారు. సోమవారం వచ్చే ప్రజావాణి దరఖాస్తులు, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల వద్ద నుంచి ప్రజావాణి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ పెట్టడానికి వీలు లేద న్నారు. మన పరిధిలో సమస్య పరిష్కారం అయితే వెంటనే చేయాలని లేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ ఫైల్ క్లోజ్ చేయాలని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఏఐ టూల్స్ చాలా కీలక పాత్ర పోషిస్తాయని అధునీక సాంకేతికతను అధి కారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లాసంగా 'ఒలింపిక్ డే రన్'

### హాజరైన ఎమ్మెల్యే డా.తెల్లం

ప్రజాపక్షం/భద్రాచలం : జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్ర వారం భద్రచాలం 'ఒలింపిక్ డే రన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతార్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా ఈనెల 18న మొదలైన రన్ గురువారం దమ్మపేట చేరుకుంది. శుక్రవారం భద్రాచలం చేరుకోవడంతో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావుకు క్రీడాకారులు ఒలంపిక్ జ్యోతిని అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో అతిత్వరలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ కోసం ఐదు ఎకరాల్లో పూర్తి చేసి అందుబాటులో నికి తెస్తామన్నారు. అనంతరం ఐటిడిఎ పిఒ రాహుల్ మాట్లాడుతూ గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారని, వారిని ప్రోత్సహిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తారని చెప్పారు. అనంతరం అంబే ద్కర్ సెంటర్ నుండి ఒలంపిక్ డే రన్ సుమారు 200 మంది స్థానిక క్రీడాకా రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కె.మహిందర్, చీఫ్ పాటర్న్, నాగసీతారాములు, వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, ప్రసాద్, దాట్ల రాజు, కాంచాల రమేష్, ఉదయ్ కుమార్, రామిరెడ్డి, శ్వేత, దుర్గారావు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ బూట్ క్యాంపు

ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14 నుండి 20 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్‌మెంట్లలో యోగ బూట్ క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఈ యోగ బూట్ క్యాంపులలో భాగంగా యోగ బూట్ క్యాంప్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనే జర్ కార్యాలయంలోని సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీలు ఏఐటియుసి యూనియన్ కె.సౌజన్య, ఐఎన్టీయుసి యూనియన్ సిహెచ్.సాగర్, పాటు ఎస్‌ఒటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కె.సూర్యనారాయణ రాజు, డిజిఎం పర్సనల్ గామలపాటి వెంకట మోహన్ రావు, డిజిఎం ఐఇడి ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి.సత్యనారాయణ, బి.మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఒలు మజ్జి మురళి, ఎండి.మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## సభ్యత్వ నమోదులో కార్పొరేటర్ రవి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరం లోని 40 డివిజన్ కార్పొరేటర్ పాల్గొని నూతనంగా రేషన్ కార్డులు పొందుటకు తమ కుటుంబ సభ్యుల నమోదు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కార్యక్రమంలో అధికారులకు లబ్ధిదారులు పూర్తి సమాచారం అందించాలని, విచారణ అధికారి సీఓ సునీత కోరారు. ప్రజాపాలనలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి వివరములు సేకరించే పనితీరును ప్రతిరోజు ఉర్సు సిఆర్సి సెంటర్లో రేషన్ కార్డులో పేర్లు నమోదు కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఆర్పిలు ఏం సౌజన్య, ఆర్ రాజేశ్వరి కే.రాధిక, ఎస్. రజిత, స్రవంతి, శ్రీలత శారద శోభ కవిత ఉన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరం

### హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్



**ప్రజాపక్షం/ హనుమకొండ** : గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వై.వి. గణేష్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు.పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవి. శ్రీనివాసరావు, ఎఫ్ ఆర్ ఓ రవి కృష్ణ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ కేంద్రం రాము, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీతో సేవలందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్** : ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన తోట వీరస్వామి, కే పోచయ్య,ఎం రమేష్, ఎం సుధాకర్, పి రమేష్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరును కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలిపారు.

## డిజిటల్ లైబ్రరీపై హర్షం



**ప్రజాపక్షం/వరంగల్ లీగల్ :** వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా బార్అసోసియేషన్లో డిజిటల్ ఈలైబ్రరీను ప్రారంభించారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ ముఖ్య అతిథిగా లైబ్రరీని ప్రారంభించారు. విశిష్ట అతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె. పట్టాబి రామారావు పాల్గొన్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలుస సుధీర్, జనరల్ సెక్రటరీ డి. రమాకాంత్, వైస్‌ప్రెసిడెంట్ మైదం జయపాల్, జాయింట్ సెక్రటరీ ముసిపెట్ల శ్రీధర్ గౌడ్, లేడీ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, లైబ్రరీ సెక్రటరీ గుండా కిషోర్‌కుమార్, ట్రెజరర్ సిరుమల్ల అరుణ,స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ నలిగంటి శివప్రసాద్, సీనియర్ ఈసీ సిరబోయిన శ్రీనివాస్,20 ఇయర్స్ సీనియర్ ఈసీ ఇజ్జగిరి సురేష్, 10 ఇయర్స్ సీనియర్ ఈసీ కలకోట్ల నిర్మలాజ్యోతి, ఈసీ మెంబర్లు మర్రి రాజు,జాటోతు రవి, మాచెర్ల మేఘనాథ్, మడిపెల్లి మహేందర్, తోట అరుణ, సీనియర్, జూనియర్,మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. లైబ్రరీ కార్యదర్శి గుండా కిషోర్ కుమార్ 50,000 రూపాయల చెక్ ను వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ కు లైబ్రరీ అభివృద్ధికోసం డొనేషన్ చేయడం జరిగింది.వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ ''ఈ డిజిటల్ లైబ్రరీ నూతన న్యాయ విజ్ఞానం కోసం ఒక గొప్ప వేదిక అవుతుంది'' అని అభిప్రాయపడ్డారు.

## సన్నబియ్యం పంపిణీ పూర్తి

**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:**మారుమూలప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్నబియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేశామనిజిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం రేషన్‌కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్నబియ్యం పంపిణీ(జూన్, జులై, ఆగష్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యం) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించామన్నారు. జిల్లాలోని 222 రేషన్‌షాపుల ద్వారా 19వ తేదీ నాటికి కేవలం 19 రోజుల్లో 5218 మెట్రికట్ టన్నులు సన్నబియ్యంను పంపిణీ చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రేషన్‌కార్డుదారులకు ఇబ్బందులు కల్గకుండా 100 శాతం పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు.

## భూ సమస్యలపై వినతి

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో కన్నాయిగూడెం చింతకుంట గ్రామాల భూ సమస్యలపై మరియు ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై రెండు గ్రామాలలో మౌలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తాహసిల్దార్ తోట రవీందర్ కి 20మంది తో భూ భారతిలో భాగంగా తాము పోడు చేస్తున్నటువంటి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, బోర్లు మంజూరు చేయాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని బృందంగా పోయి మెమోరండం తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సరిత కామ్రేడ్ మధ్యలో వెంకటేశ్వర్లు గ్రామీణ పేద సంఘం ములుగు జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ ఆదిలక్ష్మి కామ్రేడ్ పద్మ మాజీ ఎంపిటిసి పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి

**ప్రజాపక్షం/ తొర్రూరు:**అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో 111 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేస్తుందని చెప్పారు. రానున్న నాలుగున్నర ఏండ్లలో ఇరవై లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. అనంతరం ఎమ్మెల్యేను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, మంగళపల్లి రాంచంద్రయ్య, జినుగ సురేందర్‌రెడ్డి, ధరావత్ సోమన్న, వెంకటాచారి,దొంగరి రేవతిశంకర్,నర్కుటి గజానంద్ ఉన్నారు.

# దాతల సహకారం అభినందనీయం



పిడియాట్రిక్ విభాగంలో దాతలతో కలసి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్ సత్యశారద

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఎంజిఎం ఆసుపత్రిలో పిడియాట్రిక్ విభాగానికి పరికరాలు అందించిన దాతల సహకారంఅభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం ఎంజిఎం ఆసుపత్రిలోని పిడియాట్రిక్ విభాగానికి బిలియన్ హార్ట్స్‌బ్రీతింగ్ ఫౌండేషన్,జనప్రియ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 60 లక్షల రూపాయల విలువ చేసే పీడియాట్రిక్ విభాగానికి అవసరమయ్యే ఎక్స్ రే, ఈసీజీ మెషిన్, పారా మానిటర్లు, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ వంటి13 వివిధ రకాల పరికరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణతో పాటు పొరుగురాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రిలో సిఎస్ఆర్ కింద దాతలు అందించిన పరికరాల వల్ల ఎన్ఐసీయూ, ఎస్ఎన్‌సియు, పిడియాట్రిక్ విభాగాలు బలోపేతమై చిన్నారులకు మరింత మెరుగైన సేవ లు అందించుటకు తోడ్పడుతాయన్నారు. దాతలు ముం దుకు వచ్చి మరింత ఉదారత వహించి ఆసుపత్రికి కావాల్సిన అవసరాలను కల్పించాలని కలెక్టర్ కోరారు. ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గత సంవత్సరం కాలం నుండి తరచుగా తనిఖీలు చేస్తూ ఆసుపత్రి బలోపేతం, మెరుగుదలకు కృషి చేయడం జరుగుతున్నదన్నారు. అనంతరం ఎంజిఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్ కంట్రీ హెడ్ సుధా జిజారియా, జనప్రియ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సతీష్ కుమార్, ఎంజిఎం పర్యవేక్షకులు కిషోర్, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎంఒలు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వరంగల్ ప్రతినిధి:** ఎంజిఎం దవాఖానలో రోగులకుమెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి ఐసియు, పిడియాట్రిక్స్, జనరల్, ఓపి, పేషెంట్ అటెండెంట్స్ నిరీక్షణ గది, తదితర విభాగాలను పరిశీలించారు. దవాఖానల్లో మౌలిక వసతులు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, ఆర్ఎంవో, విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు మూడు గంటల పాటు ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య అధికారులతో క్షేత్రస్థాయిలో ఆసుపత్రి, పరిసరాలు, పారిశుద్ధ్యం పరిశీలించి సమస్యలు తెలుసుకొని పరిష్కరణకు తగు సూచనలు చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాంటీన్ ను ఇతర స్థానానికి మార్చాలని, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న వైద్యం పట్ల తెలుసుకున్నారు. హృదయ చికిత్స విభాగంలో అమర్చిన కంప్లైంట్ బాక్స్‌ను కలెక్టర్ తెరవగా, సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని, సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారనిఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన కలెక్టర్ తీరును మార్చుకొని మానవతా దృక్పథంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు సిబ్బందికి ఐడికార్డులుఉండాలన్నారు. దవాఖాన ఆస్తుల రక్షణ, రోగుల భద్రతా విషయంలో సెక్యూరిటీ సంస్థ బాధ్యతవహించాలని, జూనియర్ డాక్టర్లతోపాటు సెక్యూరిటీ, శానిటరీ, పేషెంట్ కేర్ సిబ్బందికి వేర్వేరుగా భద్రతా అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంజిఎం పర్యవేక్షకులు కిశోర్, డిఎం హెచ్ ఓ, ఎంపిడిసిఎల్ డీఈ మల్లికార్జున్, డిబిసిడిఓ పుష్పలత, ఆర్ఎంఒలు, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో రేషన్ షాపుల దోపిడీ

## మూడు నెలల రేషన్‌లో 10కేజీలు కోత! బస్తాకు రూ.25 చొప్పున అక్రమ వసూళ్లు



### నిలదీస్తేనే లబ్ధిదారులకు పూర్తి రేషన్ పంపిణీ

**ప్రజాపక్షం/మహబూబాబాద్‌ప్రతినిధి:** ప్రభుత్వం సన్న బియ్యం అందించడమే కాకుండా ఏ ప్రభుత్వంలోనూ అందించని విధంగా ఒకే విడత మూడు నెలల రేషన్ అందిస్తున్న క్రమంలో మానుకోటలో రేషన్ షాపులు బహిరంగంగా దోపిడీ చేస్తున్నారు. రేషన్ కార్డు హోల్డర్ నుంచి సుమారు 5నుంచి 10కెజిలు కోత విధిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అందరికీ అంతేనని రేషన్ డీలర్ కొట్టి పారేస్తున్నాడు. రేషన్ కార్డు హోల్డర్‌కు ముగ్గురు పిల్లలతో భార్య, భర్త కలిపి 5గురు కుటుంబ సభ్యులకు నెలకు 30కెజిలు చొప్పున 90కెజిలు సన్నబియ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ 80కెజిలు మాత్రమే ఇవ్వడంతో ఆ రేషన్ కార్డు హోల్డర్ అమాయకత్వంతో అంతే అనుకుని తీసుకువెళుతున్న క్రమంలో మరో రేషన్ కార్డు హోల్డర్ ఎన్ని కిలోలు ఇచ్చారని అడగడంతో 80కెజిలు అని చెప్పడంతో ఇదేం లెక్క అని అడిగాడు. దీంతో సరైన లెక్క చేయడంతో 5గురు సభ్యులకు నెలకు 30కెజిలు చొప్పున మూడు నెలలకు 90కెజిలు రావాలని చెప్పడంతో డీలర్ షాపువద్ద వాగ్వివాదం జరిగింది. దీంతో అప్పుడే అక్కడకు వచ్చిన మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ ఆ డీలర్‌ను నిలధీయడంతో పొరపాటైందని చెప్పి మిగతా 10కెజిలకు బదులు 8కెజిలే ఇచ్చి 2కెజిలు కోత విధించడాడు. అప్పుడుకూడా ఇదేమిటని ప్రశ్నిస్తే ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద మాకు తక్కువ వస్తున్నాయని డీలర్ చెపుతున్నాడు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పథకం డీలర్ల చేతివాటంతో రేషన్ కార్డుదారులు ప్రభుత్వాన్ని తిట్టుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ఇదొకటే కాదు బస్తాల పేరుతో ఒక్కో బస్తాకు రూ. 25చొప్పునఅక్రమంగా వసూ లు చేస్తున్నారు. మూడు నెల ల రేషన్ ఒక్కొక్క కుటుంబానికి సుమారు 75కెజిల వరకూ వస్తుంది. వారి నుంచి రెండు బస్తాలకు రూ.50వసూలు చేస్తూ లబ్దిదారును ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారు తప్పదనుకుని డీలర్ అడిగిన డబ్బులు ఇచ్చినప్పటికీ బయటకు వచ్చి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. తక్షణమే సివిల్ సప్లియి అధికారులు డీలర్లు నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమే కాకుండా మూడు నెలల రేషన్ సక్రమంగా ఇస్తున్నారా? లేదా? అని తనిఖీలు కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద కూడా డీలర్లకు బియ్యం తక్కువ రాకుండా చేడాల్సిన బాధ్యత సివిల్ సప్లియి అధికారులకు ఉంది. నిబంధనలు అతిక్రమించి లబ్దిదారుల నుంచి బియ్యం కోత విధిస్తూ, సంచుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు లబ్దిదారులు కోరుతున్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను స్వాగతిస్తున్నాం

### కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు



**ప్రజాపక్షం/కెయుక్యాంపస్ :** సిఆర్‌పిఎఫ్ కి కేటాయించిన స్థలంలోనే పేద విద్యార్థులభవిష్యత్తు కోసం అంతర్జాతీయ ప్రమా ణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించడానికి స్వాగతిస్తున్నామని యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు తెలిపాయి.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిజిస్ట్రార్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్‌కుమార్, యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్ మాట్లాడారు. ద విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను సిఆర్‌పిఎఫ్‌కు కేటాయించిన స్థలంలో నిర్మించడానికిస్వాగతిస్తున్నాం అని అన్నారు, నిన్నటి వరకు యూనివర్సిటీ భూమి విద్యార్థులకు ఉపయోగపడకుండా సిఆర్‌పిఎఫ్ ఆధీనంలో ఉండడం బాధాకరమన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు రాకేష్, దీక్షిత్ రెడ్డి, ప్రశాంత్, రఘు, రాజేష్, పవన్ పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పశ్చిమ నియోజవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం 49 వ డివిజన్ లో రూ.41 లక్షలతో రెవెన్యూ కాలనీ నుండి ఆటోస్టాండ్ జంక్షన్ వరకు సెంటర్ లైటింగ్ సిస్టమ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులకుశంకుస్థాపనచేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యమని, ప్రతి ప్రాంతానికీ అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని, ప్రజల ఆవశ్యకతల్ని గుర్తించి, ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు. శుక్రవారం ప్రారంభించిన సెంటర్ లైటింగ్ సిస్టమ్ వలన రాత్రి వేళ ప్రజలకు మెరుగైన రహదారి భద్రత కలుగుతుందన్నారు. ప్రజల హితమే తనకు ప్రధానం అని, ఇప్పటికే ఎన్నో రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు అభివృద్ధి చేయగా ఇప్పుడు విద్యుత్ రంగంలోనూ ఆధునికత తీసుకొస్తున్నామని వివరించారు. ఇదే సందర్భంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,ప్రతి ఒక్క నిరాశ్రయ కుటుంబానికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. త్వరలోనే మరిన్ని ఇళ్లకు శంకుస్థాపన చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కాపువాడలో సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కలసి నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి కాలనీలో పర్యటించారు.

## కెసిఆర్ రాచరిక పోకడవల్లే ఉద్యమకారులపై కేసులు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాచరిక పోకడ వల్లే వామపక్ష ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టారని, తక్షణమే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసి పోరాటం కేసులో నమోదైన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిస్కరించాలని 50రోజుల పాటు సమ్మె చేస్తున్న కాలంలో ఆర్‌టిసి కార్మికులు వామపక్ష ఉద్యమకారులపై పెట్టిన కేసులో భాగంగా వామపక్ష నాయకులు శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నాడు కెసిఆర్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అధికార దాహంతో, రాచరిక పోకడలతో అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. 50రోజులపాటు శాంతియుతంగా తమ న్యాయమైన సమస్యల కోసం పోరాటం చేస్తున్న ఆర్‌టిసి కార్మికులను ముప్పతిప్పలు పెట్టి వారి మరణాలకు కెసిఆర్ కారణమయ్యాడని, కెసిఆర్ నియంత పోకడవల్లే అనేక మంది కార్మికులు ఉద్యమంలో మరణించి లాటీ దెబ్బలు తిని జైలుపాలై కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి మద్దతుగా పోరాటం చేసిన వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలుకూడా నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## కడియంపై విమర్శలు సహేతుకం కాదు..

**ప్రజాపక్షం / వేలేరు :** మాజీతెలంగాణ ఉపముఖ్యమంత్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరిపై కొందరు వ్యక్తులు విమర్శలు చేయడం సరైంది కాదని కాంగ్రెస్‌పార్టీ మండలనాయకుడు, వేలేరు గ్రామ మాజి ఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ అన్నారు. శుక్రవారం వేలేరు మండలకేంద్రంలో మాట్లాడారు.అటు వరంగల్‌ను కడియ కావ్య,ఇటు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఇటీవలే రూ,800 కోట్లతో పలు రకాల అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేని కొందరు వ్యక్తులు కడియం శ్రీహరిని బద్నాం చేయడం కోసమే విమర్శలు చేస్తున్నారని ఇదిసరైందికాదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కారం శ్రీనివాస్‌రెడ్డి,పిన్నింటి తిరుపతిరెడ్డి,అక్కల శంకర్,గంగుల రణధీర్‌రెడ్డి,జెట్టి అరవింద్,అక్కల ప్రశాంత్,కూరపాటి శ్రీకాంత్,సోషల్‌మీడియా ఇంచార్జ్ ఎండి సలీమాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అంత్యక్రియలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం వెలిశాలలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం మారేడుమిల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్ అయిన గాజర్ల రవి అలియాస్ ఉదయ్ అంత్యక్రియలు నిర్వహించారు. రంపచోడవరంలో రవి పార్థివ దేహాన్ని తన సోదరుడు గాజర్ల అశోక్ ఐతు, తన అన్న కుమారుడు నవీన్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. తన స్వ గ్రామమైన వెలిశాల గ్రామంలో గాజర్ల రవి పార్థివ దేహాన్ని ఇంటి దగ్గర ప్రజల సందర్శించడం కోసం ఉంచారు. గ్రామ ప్రజల కుటుంబ సభ్యులు మధ్య కడసారి కన్నీటి కబాతుల మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు. పీడిత ప్రజల కోసం ఉద్యమ బాట పట్టి ప్రజల పక్షాన 34 ఏళ్ళు పోరాడి న విరయోధున్ని చూడటానికి జనాలు తండోప తండాలుగా తరలి వచ్చారు. అంత్యక్రియలకు ప్రజా సం ఘాలు, పౌర హక్కుల విరసం అరుణోదయ సంఘాల నాయకులు పాల్గొని విప్లవ జోహార్లు అర్పించారు. శాసనసభ పక్ష నేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు రవి పార్థివ దేహానికి నివాళులర్పించారు.



### ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి.. విమలక్క, గాదె ఇన్నయ్య డిమాండ్

గాజర్ల రవి ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ తప్పనిసరిగా జరపాలని అరుణోదయ విమలక్క, గాదె ఇన్నయ్య డిమాండ్ చేశారు. దేశంలో ఆపరేషన్ పేరుతో అటవీ సంపదను కార్పొరేట్ సేతులకు కట్టబెట్టడం కోసం మావోయిస్టులను అతికిరాతకంగా ఈ మోడీ ప్రభుత్వం హత్య చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి వారిని జనజీవన స్రవంతులు కలిసే విధంగా చూడాలని కోరారు. ముమ్మాటికి గాజర్ల రవి బూటకపు ఎన్‌కౌంటర్ ఏమో అని, అతి కిరాతకంగా రవిని తుపాకులతో కాల్చి చంపడం పాశవిక చర్య అని అన్నారు.

## నేడు మానుకోటలో ప్రొ.జయశంకర్ విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి**

మానుకోట కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ జాతిపిత ప్రొ.జయశంకర్ సార్ వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. జయశంకర్ సేవలు అపూర్వమని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా విగ్రహావిష్కరణ జరగనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణఉద్యమకారులు, ప్రజా, కులసంఘాల నా యకులు, అన్ని రాజకీయ పార్టీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు డాక్టర్ డోలి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తరలి రావాలని సూచించారు.

# రీల్

## 'కరుప్పు' టైటిల్ ఫస్ట్ లుక్



సూర్య తన మాగ్నమ్‌ఓపస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ #సూర్య45 కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. తమిళ, తెలుగు, హిందీ చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ చిత్రానికి 'కరుప్పు' అని టైటిల్ పెట్టారు. దర్శకుడు ఆర్జే బాలాజీ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం టైటిల్ లుక్‌ను రిలీజ్ చేశారు. టైటిల్ పోస్టర్ పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది, సూర్య చేతిలో కత్తి పట్టుకుని, అతని వెనుక ఒక దేవత ఉన్నట్లుగా ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. సినిమా యాక్షన్‌తో నిండి ఉంటుందని, సూర్య వైల్డ్ పాత్రలో కనిపిస్తాడని పోస్టర్ ద్వారా తెలుస్తుంది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన చిత్రాల్లో కరుప్పు అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. మంచి ఎంటర్‌టైనర్‌లను తీసే ఆర్జే బాలాజీ బడ్జెట్, విజన్, స్టార్ కాస్ట్ పరంగా కరుప్పుతో నెక్స్ట్ లెవెల్‌కి వెళ్తున్నారు. రెండు దశాబ్దాల తర్వాత సూర్య, త్రిష కృష్ణన్ తిరిగి ఈ చిత్రంలో జోడిగా నటిస్తున్నారు. ఇద్దరూ తమ మునుపటి చిత్రాలతో పోలిస్తే భిన్నమైన మేకోవర్‌లో కనిపిస్తారు.

## ఇద్దరికి రెండేళ్లు



రామ్ చరణ్ ఉపాసన కుమార్తె క్లింకార తన పుట్టిన రోజు సందర్భంగా జూ పార్క్‌ను సందర్శించారు. తాము దత్తత తీసుకున్న బెంగాల్ టైగర్ తెల్లపులికి జూ పార్క్ అధికారులు కూడా క్లింకార అని నామకరణం చేశారు. రామ్ చరణ్ ఉపాసనల కుమార్తెకు రెండేళ్లు నిండిన సందర్భంగా శుక్రవారం జూ పార్క్‌కు వెళ్లిన ఉపాసన తన కుమార్తె క్లింకారకు పులి క్లింకారను చూపించింది. ఆ తెల్ల పులిని చూసి కూతురు క్లింకార ఎంతో సంతోషపడ్డారని ఉపాసన తెలిపారు. గతేడాది జూపార్క్‌లో కొత్తగా పుట్టిన బెంగాల్ టైగర్ తెల్లపులిని రామ్ చరణ్ ఉపాసన దంపతులు దత్తత తీసుకున్నారు. ఈ పులి క్లింకార, రాంచరణ కుమార్తె క్లింకార ఇద్దరి వయసు రెండేళ్లు కావడం విశేషం.

## 'పెద్ది'లో రామ్ బుజ్జిగా.. దివ్యేందుశర్మ



రాంచరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో నిర్మిస్తున్న సినిమాలో హీరోకు ఆపోజిట్ విలన్‌గా బాలీవుడ్ నటుణ్ని తీసుకున్నారు. 'మీర్జాపూర్' సిరీస్ ఫేమ్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. ఈ చిత్రంలో 'రామ్ బుజ్జి' అనే ఇంట్రస్టింగ్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. దివ్యేందు శర్మ. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించి దివ్యేందు శర్మ పోస్టర్ విడుదల చేశారు. దివ్యేందు శర్మను 'రామ్ బుజ్జి'గా పరిచయం చేసిన పోస్టర్‌కి సోషల్ మీడియాలో ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. పెద్దిలో 'రామ్ బుజ్జి' క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుండబోతోంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన సెట్లో రామ్ చరణ్ విలన్ల మధ్య యాక్షన్ సన్నివేశాలతో పాటు దివ్యేందు శర్మ, రామ్ చరణ్ మధ్య కూడా ఆసక్తికరమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

## మెగా 157 ప్రమోషనల్ వీడియో రిలీజ్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, నాయన తార హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా గురించి ప్రమోషన్ షూటింగ్ మొదటి రోజు నుంచే మొదలు పెట్టారు. తాజాగా ముస్సోరీలో షెడ్యూల్ పూర్తి చేసుకున్న సందర్భంగా కూడా ఒక ప్రమోషన్ వీడియోను రిలీజ్ చేశారు. మెగా 157పేరుతో రిలీజ్ చేసిన ఈ ప్రమోషనల్ వీడియోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటీవలే ముస్సోరీ నుంచి రిలీజ్ చేసిన వీడియోలో చిరంజీవి వింటేజ్ అవతార్‌లో అలరించారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. తాజాగా మేకర్స్ ముస్సోరీ షెడ్యూల్ పూర్తి చేశారు. ఈ షెడ్యూల్‌లో చిరంజీవి, నయనతార మీద కీలక సన్నివేశాలు షూట్ చేశారు. ఈ సన్నివేశాలు సినిమాలో హైలెట్ గా ఉండబోతున్నాయి. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటో గ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్. కృష్ణ, జి.ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ సినిమాకు 2026 సంక్రాంతికి విడుదల చేయనున్నారు.

## విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్
## 27న ప్రీమియర్‌కు సిద్ధం




ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జీ5 ఇప్పుడు 'విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్' అనే ఇంట్రెస్టింగ్ సిరీస్‌తో అలరించబోతోంది. సోషల్ మీడియా సెన్సేషన్ అభిజ్ఞ వూతలూరు ప్రధాన పాత్రలో నటించిన 'విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్' సిరీస్‌కు పోలూరు కృష్ణ దర్శకత్వం వహించారు. సౌత్ ఇండియన్ స్క్రీన్స్ బ్యానర్‌పై కెవి శ్రీరామ్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఈ సిరీస్ జూన్ 27న ప్రత్యేకంగా జీ5లో ప్రీమియర్ కానుంది. ఇటీవల 'విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్' ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. విరాటపాలెం గ్రామంలో ఓ శాపం ఉంటుంది. ఆ ఊర్లో ఏ పెళ్లి జరిగినా సరే మరుసటి రోజు పెళ్లి కూతురు చనిపోతుంటుంది. అలా పదేళ్లుగా ఆ ఊరిని శాపం పట్టి పీడిస్తుందని ప్రజలు నమ్ముతుంటారు. అలాంటి ఊరికి లేడీ కానిస్టేబుల్ మీనా (అభి) వస్తుంది. ఊరి ప్రజల మూఢ నమ్మకాన్ని, ఆ ఊరి రహస్యాల్ని పటా పంచెలు చేయడానికి పెళ్లికి రెడీ అవుతుంది మీనా. ఆ తరువాత ఏం జరిగింది? అసలు ఈ మరణాల వెనుకున్న ఉన్నది ఏంటి? కానిస్టేబుల్ మీనా నిజాన్ని ఊరి ప్రజలకు తెలిసేలా చేసిందా? లేదా? అనే ఆసక్తికరమైన కథాశంతో సాగే సీరీస్ ఇది.80వ దశకానికి చెందినట్టుగా కనిపిస్తోంది. నటీనటుల కట్టూబొట్టూ, మాట తీరు, విజువల్స్ అన్నీ కూడా ఆ కాలానికి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తున్నాయి. 'విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్' అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షించే ఎడ్జ్ఆఫ్ దిసీట్ థ్రిల్లర్ అని అర్థం అవుతోంది. కుటుంబ సమేతంగా ఈ సిరీస్‌ను చూడొచ్చు.

## 'ఏ మాస్టర్ పీస్'లో అరవింద్ కృష్ణ

ముంబైలోని డోమ్‌లో జరిగిన మొట్టమొదటి బడ్ఎక్స్ ఎన్‌బిఏ హౌస్ సెలబ్రిటీ గేమ్‌లో దక్షిణ భారత నటుడు, అథ్లెట్ అరవింద్ కృష్ణ సంచలనం సృష్టించారు. దిశా పటాని, బాద్షా, రణ్విజయ్ సింఘా, వరుణ్ సూద్ వంటి జాతీయ దిగ్గజాలు పాల్గొన్న ఈ ఆటలో దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించిన ఏకైక నటుడిగా అరవింద్ కృష్ణ నిలిచారు. మూడో నంబర్ జెర్సీ ధరించి కోర్ట్‌లో అడుగు పెట్టారు. గత ఏడాది మోకాలి గాయంతో బాధ పడిన అరవింద్ ఈ సారి మరింత శక్తివంతంగా తిరిగి వచ్చారు. అరవింద్ తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. అరవింద్ కృష్ణ ప్రస్తుతం నటిస్తున్న 'ఏ మాస్టర్ పీస్' సినిమాలో బాస్కెట్ బాల ప్లేయర్‌గా నటిస్తున్నాడు. గేమ్‌లో ఇతని ఆటను చూసిన ఎన్‌బిఏ ఇండియా అధికారిక స్పాట్‌లైట్ ప్రశంసించింది.



## అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సెట్‌లో 'నాగబంధం'



ఎన్ఐకె స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం నాగబంధం. విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ సినిమా కోసం ప్రస్తుతం అనంత నాభ దేవాలయంలో అయిదు వందల మంది డ్యాన్సర్లతో డ్యాన్స్ మాస్టర్ గణేష్ ఆచార్య సారథ్యంలో చిత్రీకరిస్తున్నారు. దీనికోసం భారీ సెట్ నిర్మించారు. ఇక్కడే పాటలతో పాటు కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. కేరళలోని అసలు దేవాలయానికి కచ్చితమైన ప్రతిరూపంగా ఇక్కడ సెట్ వేశారు. ఈ సెట్ కోసం సుమారు పది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న కథాంశాన్ని మిళితం చేస్తూ పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో ఈ కథ సాగుతుందని దర్శకుడు అభిషేక్ నామ తెలిపారు. పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టి సారించి, భారతదేశంలోని విష్ణు దేవాలయాల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నామన్నారు.

## ఎవరినీ కించపరచలేదు
### రచయిత ఆకెళ్ళ శివప్రసాద్ వివరణ

విష్ణు మంచు కథానాయకుడిగా నటించిన 'కన్నప్ప' చిత్రం మీద గత కొద్దిరోజులుగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని చూసి సినిమాకి మాటల రచయితగా పనిచేసిన నా మనసుకి ఆవేదన కలిగి, కొన్ని విషయాలు చెప్పదల్చుకున్నాను అని రచయిత ఆకెళ్ళ శివప్రసాద్ అన్నారు. కన్నప్ప సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే విధంగా తీశారు అని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ వివాదంపై వివరణ ఇచ్చేనందుకు రచయిత ఆకెళ్ళ శివ ప్రసాద్ ప్రయత్నించారు. ఆకెళ్ళ విడుదల చేసిన ప్రత్రికా ప్రకనటలో ఇలా పేర్కొన్నారు. 'నేనూ బ్రాహ్మణుడిని. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన ముకేష్ కుమార్ కూడా ఉత్తర భారత దేశానికి చెందిన బ్రాహ్మణులు. టీవీ సీరియల్ మహాభారతాన్ని అత్యద్భుతంగా తీసిన దర్శకులు. ఈ చిత్రంలో బ్రాహ్మణులని గానీ, ఏ ఇతర కులాల వారిని గానీ కించపరచలేదు. ఇదివరకు కన్నప్ప చరిత్ర మీద వచ్చిన చిత్రాలలో కన్నడ కంఠీరవ రాజ కుమార్ నటించిన 'శ్రీ కాళహస్తి మహత్యం', కృష్ణంరాజు నటించిన 'భక్త కన్నప్ప' చిత్రాలలో గుడిలో ప్రధాన పూజారి మహదేవ శాస్త్రి పాత్రను (మొదటి చిత్రంలో ముదిగొండ లింగ మూర్తి, రెండవ దాంట్లో శ్రీ రావు గోపాల రావు పోషించారు) గుడిలో దేవుడి నగలు తీసుకెళ్ళి తన ఉంపుడుగత్తెకు ఇచ్చినట్టుగా చూపించారు. కానీ కన్నప్ప చిత్రంలో కథానాయకుడిగా నటించడమే గాక, కథా రచన చేసిన విష్ణు మంచు ధూర్జటి 16వ శతాబ్దంలో రచించిన శ్రీ కాళహస్తి మహత్యం గ్రంథం ఆధారంగా, మోహన్ బాబు పోషించిన మహదేవ శాస్త్రి పాత్రని మహా శివ భక్తుడి పాత్రగా చాలా ఉన్నతంగా తీర్చిదిద్దారు. సినిమా చూశాక, ప్రేక్షకులందరికీ ఆ విషయం అర్థమవుతుంది. ఈ చిత్ర కథని రాస్తున్నప్పుడే కాకుండా, చిత్రాన్ని పూర్తి చేశాక కూడా పరమ పవిత్రమైన కాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులకి చూపించారు. వారు చిత్రం ఎంతో ఉన్నతంగా వుందని ప్రశంసించి, మోహన్ బాబుని, విష్ణుని వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఈ చిత్రంలో పాటని రాసిన శ్రీ రామ జోగయ్య శాస్త్రితో పాటు ఎందరో బ్రాహ్మణులు వివిధ శాఖలలో పనిచేసారు. ఏ వర్గం వారిని కించపరచడానికి, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, ఎన్నో వ్యయ ప్రయాసలను భరించి చిత్రాన్ని నిర్మించవలసిన అవసరం ఎవరికీ లేదు. చివరగా, కన్నప్ప చిత్రం ఇంకా విడుదల కాకుండానే ఏవేవో వదంతులు పుట్టించి, దుష్ప్రచారం చేస్తున్న వారి విషయం ఆ పరమేశ్వరుడే చూసుకుంటాడు' అని ఆకెళ్ళ శివ ప్రసాద్ పేర్కొన్నారు.



## హరీశ్‌రావు యత్నం

(మొదటి పేజీ తరువాయి)

పట్టం కట్టారన్నారు. తెలంగాణ నీటిని ఎపికి దారాదత్తం చేసిందే కెసిఆరేనన్నారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే నీళ్ళ పంచాయితీ, బనకచర్ల పంచాయితీ మొదలైందన్నారు. అప్పటి ఎపి సిఎం జగన్‌తో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కెసిఆరేనని, హరీష్ రావు వైఖరి వల్లే ఎపి నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బిఆర్‌ఎస్ నేతలు సిఎం కుర్చీలో రేవంత్‌రెడ్డిని చూడలేకపోతున్నారన్నారు. నదీ జలాలు ఎవరి అయ్య జాగీరు కాదని హరీష్ తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై హరీష్ తనకు, మామ కెసిఆర్‌కు తప్పా ఎవరికీ ఏమీ తెలియదని అనుకుంటున్నారన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి అఖిలపక్ష సమావేశం నుంచి బిఆర్‌ఎస్ ఎంపి వాకౌట్ చేయడం విడ్డూరమన్నారు. కెసిఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బిఆర్‌ఎస్ నేతలు కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ఆయన ప్రశ్నించారు.

## పేదల పక్షాన నిలబడేది సిపిఐ ఒక్కటే

### నిత్యావసర వస్తువుల ధరల అదుపులో కేంద్రం విఫలం
### దామరచర్ల మండల సిపిఐ మహాసభలో శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/నల్లగొండ (దామరచర్ల):** అలుపెరగని పోరాటం చేసి, పేదల పక్షాన నిలబడే పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు.శుక్రవారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండల 9వ మండల మహాసభ జరిగింది. మహాసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ.. సిపిఐ దేశంలోనే వందేళ్ల చరి త్ర కలిగిన పార్టీ అన్నారు. పేదల కోసం, భూముల కోసం, భుక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ అని తెలిపారు. ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినపార్టీ సిపిఐ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల సరుకుల అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని వారన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఈ దేశంలో ఉన్న సంపదను కట్టబెట్టి చెం దకు ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆరోపించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. భూభారతిలో గిరిజనులు పెట్టుకున్నటువంటి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలనచేసి తాతల, తండ్రులను దగ్గర నుండి భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారికి బేషరతుగా పట్టాలివ్వాలన్నారు స్థానిక ఫ్యాక్టరీలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యాదాద్రి పవర్ ప్లాంట్‌లో భూమి కోల్పోయిన రైతులందరికీ కంపన్ చేసినవ్వాలని కోరారు. ఈ మహాసభలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, సిపిఐ దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజనపెల్లి రామలింగం, వేమనపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, మండల సహాయ కార్యదర్శి డి.శాంతి, పోలేపల్లి ఉదయ్, కల్లెపెల్లి అమ్మ పాఠశాల చైర్మన బుజ్జి లింగ నాయక్, మహిళా సమాఖ్య నాయకులు పోలిపల్లి మమత, లక్ష్మయ్య, రవి, అన్నపూర్ణ, నిర్మల, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు




## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతాం

### మాట ఇచ్చినాం కట్టుబడి ఉంటాం
### టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు మాట ఇచ్చినాం మాట నిలబెట్టుకుంటామని నెల రోజుల్లో నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు నిజామాబాద్ నుంచి తరలివెళ్లారు. జర్నలిస్టుల ఎన్ని ఏళ్ల కళ సొంతింటి కల సాకారం చేయాలని శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, బంజారా హిల్స్ షబ్బీర్‌అలీలను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. నివాసయోగ్యం కానీ గుండారం గుట్టలు కాకుండా నగరానికి సమీపంలో నివాసయోగ్యం కలిగిన స్థలాలను జర్నలిస్టులకు ఇవ్వాలని చేసిన డిమాండ పట్ల ఇరువురు సానుకూలంగా స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గుండారం భూములు జర్నలిస్టుల నివాస స్థలాల కోసం ప్రతిపాదించరాదని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణరెడ్డికి, ఆర్డీఓ రాజేందర్‌కు మార్‌లకు సూచించారు.

గుండారం గుట్టలకు బదులుగా ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణం కోసం సహకరిస్తామని మాటనిచ్చారు. ఈ సందర్భంగా నగర జర్నలిస్టులు మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్‌అలీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బిజెపి టాప్ (మొదటి పేజీ తరువాయి)

చేశాయి. ఈ ఖర్చులో జాతీయ పార్టీలు రూ.2,204 కోట్లకు పైగా (65.75 శాతం) ఖర్చు చేశాయి. సేకరించిన మొత్తం నిధులలో జాతీయ పార్టీలు రూ. 6,930.246 కోట్లు (93.08 శాతం) సేకరించగా, ప్రాంతీయ పార్టీలు రూ. 515.32 కోట్లు (6.92 శాతం) సేకరించాయి ఎడిఆర్ తన నివేదికలో పేర్కొంది. సాధారణ ఎన్నికలు జరిగిన 90 రోజుల్లోపు, రాష్ట్ర ఎన్నికలు జరిగిన 75 రోజుల్లోపు రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ (ఇసి)కి దాఖలు చేయాల్సిన తప్పనిసరి వ్యయ ప్రకటనల ఆధారంగా ఈ విశ్లేషణ చేశారు. అయితే వ్యయానికి సంబంధించిన గణాంకాలను రాష్ట్రం వారీగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 168 రోజులు ఆలస్యంగా, బిజెపి 139 నుండి 154 రోజుల తర్వాత సమర్పించినట్లు ఎడిఆర్ గుర్తించింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల రెండింటికీ కాంగ్రెస్ మాత్రమే ఏకీకృత నివేదికను సమర్పించింది. ఖర్చుల జాబితాలో ప్రచారమే అగ్రస్థానంలో ఉంది. అందుకు పార్టీలు తమ మొత్తం ప్రకటించిన ఖర్చులో రూ. 2,008 కోట్లు లేదా 53 శాతం కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. ఆ తరువాత ప్రయాణానికి రూ. 795 కోట్లు ఖర్చు చేయగా, అభ్యర్థులకు ఒకేసారి రూ. 402 కోట్లు చెల్లింపులు చేశాయి. పార్టీలు వర్చువల్ ప్రచారాలకు రూ.132 కోట్లకు పైగా, అభ్యర్థుల నేర చరిత్రలను ప్రచురించడానికి రూ.28 కోట్లు ఖర్చు చేశాయి. 32 రాజకీయ పార్టీలు ప్రచారం కోసం చేసిన మొత్తం ఖర్చులో, రూ.1,511.3004 కోట్లు లేదా 75.25 శాతం జాతీయ పార్టీలు ఖర్చు చేశాయి, రూ.496.99 కోట్లు లేదా 24.75 శాతం ప్రాంతీయ పార్టీలు ఖర్చు చేశాయి. ప్రయాణ ఖర్చులు కూడా స్టార్ క్యాంపెయినర్లకు భారీగా పెరిగాయి. ప్రయాణానికి ఖర్చు చేసిన రూ.795 కోట్లలో, రూ.765 కోట్లు (96.22 శాతం) ప్రముఖులను తీసుకెళ్లడానికి కాగా, రూ.30 కోట్లు మాత్రమే ఇతర నాయకులకు వెచ్చించారు. పారదర్శకతపై ఎడిఆర్ అనేక ఆందోళనలను లేవనెత్తింది. నివేదిక తయారుచేసినప్పుడు ఎన్‌సిపి, సిపిఐ, జెఎంఎం, శివసేన (యుబిటి) సహా 21 పార్టీల ప్రకటనలు ఇసి వెబ్‌సైట్‌లో అందుబాటులో లేవు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో పోటీ చేసిన ఆర్‌జెడి, ఎల్‌జెపి (ఆర్‌వి), ఎజెఎస్‌యు, కెసి (ఎం) పార్టీల ఖర్చు నివేదికలు అందుబాటులో లేవు. అదే విధంగా జమ్ముకశ్మీర్ పిడిపి, కేరళ కాంగ్రెస్ (ఎం) అనే రెండు పార్టీలు పోటీ చేసినప్పటికీ ఖర్చు శూన్యం అని ప్రకటించాయి. గత సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 690 గుర్తింపు లేని రాజకీయ పార్టీలు పోటీ చేశాయని, అరుణాచల్ ప్రదేశ్‌లో ఒకటి, ఆంధ్రప్రదేశ్‌లో 74, ఒడిశాలో 35, సిక్కింలో రెండు ఒకేసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశాయని ఎడిఆర్ పేర్కొంది. ఈ పార్టీల ఖర్చు నివేదికలను నివేదికలో భాగంగా విశ్లేషించలేదు. సాధ్యమైన చోటల్లా, ఖర్చును చెక్కులు లేదా డిడి (డిమాండ్ డ్రాఫ్ట్) లేదా ఆర్‌టిజిఎస్ ద్వారా లావాదేవీలకే పరిమితం చేయాలని, తద్వారా ఇసి జారీ చేసిన పారదర్శకత మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల్లో నల్లధన వినియోగాన్ని తగ్గించాలని నివేదిక పేర్కొంది. అభ్యర్థుల ఖర్చును ట్రాక్ చేసే మాదిరిగానే పార్టీ ఖర్చులను పర్యవేక్షించడానికి పరిశీలకులను నియమించాలని ఎడిఆర్ ఇసిని కోరింది.

## భారతీయుల డిపాజిట్లు

(మొదటి పేజీ తరువాయి)

స్విస్ ఫ్రాంక్‌లకు చేరుకున్నాయి. ఈ వార్షిక పెరుగుదల ఉన్నప్పటికీ గత దశాబ్ద కాలంలో డిపాజిట్లు తగ్గాయి. అయితే, స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు మాత్రమే కాదు. ప్రపంచంలోని అనేక ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి. యుకె జాతీయుల డిపాజిట్లు 2015లో 44 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 2024 నాటికి 31 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి. చైనా దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి. 5.01 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 4.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి. భారత్ పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశీయుల కూడా స్విస్ బ్యాంకులో డిపాజిట్లను తగ్గించారు. గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో పాకిస్థాన్ జాతీయుల డిపాజిట్లు భారీగా తగ్గాయి. పాకిస్థాన్ దేశస్థుల డిపాజిట్లు 2015లో 947 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లుగా ఉన్నాయి. కానీ 2024 నాటికి 241 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు గణనీయంగా తగ్గాయి. డిపాజిట్లలో దాదాపు 75 శాతం తగ్గుదల కనిపించింది. బంగ్లాదేశ్ జాతీయుల విషయంలో కూడా ఇదే ధోరణి కన్పించింది. స్విస్ బ్యాంకుల్లో బంగ్లా దేశీయుల డిపాజిట్లు 2015లో 48 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉన్నాయి. 2024లో కేవలం 12.6 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి. దాదాపు 73 శాతం డిపాజిట్లు తగ్గాయి. సౌదీ అరేబియా పౌరుల డిపాజిట్లు గత పదేళ్లలో దాదాపు సగానికి తగ్గాయి. 2015లో 8.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌ల డిపాజిట్లు ఉండేవి. అవి 2024 నాటికి 4.8 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు తగ్గాయి. అమెరికన్ జాతీయుల డిపాజిట్లలో కూడా భారీ తగ్గుదల కనిపించింది. స్విస్ బ్యాంకుల్లో వారి డిపాజిట్లు 2015లో 64.2 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉండేవి. 2024 నాటికి అవి 24.4 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు పడిపోయాయి. దాదాపు 62 శాతం తగ్గుదల కనిపించింది. స్విస్ నేషనల్ బ్యాంక్ విడుదల చేసిన డేటా ప్రకారం, స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్న విస్తృత ధోరణి కనిపించింది. నిబంధనలను కఠినతరం చేయడం, పెరిగిన పరిశీలన, అంతర్జాతీయ ఆర్థిక పారదర్శకత నిబంధనలలో మార్పులు వంటి వివిధ కారణాల వల్ల స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్నాయి. గత దశాబ్దంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు తగ్గాయి. అయితే, 2021లో కొవిడ్ సమయంలో డిపాజిట్లలో తాత్కాలిక పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత మళ్లీ డిపాజిట్లు తగ్గుముఖం పట్టాయి.

## బందీగా విద్యాశాఖ

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచన చేశారా విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నా పాఠశాలల ఉపాధ్యాయులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఆరు నుంచి పదివేల రూపాయల వేతనం పొందే ప్రైవేటు ఉపాధ్యాయులు గ్రామాల వెంట తిరిగి పిల్లలను ఆయా పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. మరి నెలకు లక్షల్లో వేతనం పొందే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్క విద్యార్థిని పాఠశాలకు రప్పించ లేడా. పర్యవేక్షణ కరువు మండల విద్యాశాఖాధికారులు లేరు. ఉపాధ్యాయుల పనితీరుపై పర్యవేక్షణ లోపం ప్రభుత్వ విద్యకు శాపంగా మారింది. ఇదే రీతి కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్య అన్నది గతమే కానుంది.

### ప్రైవేటుపై నియంత్రణేది :

ప్రైవేటు పాఠశాలల ఏర్పాటు మొదలు నిర్వహణ, ఫీజుల వసూళ్లు, బోధన సిబ్బంది నియామకం వరకు ఏది నిబంధనల ప్రకారం జరగదు. అనుమతులు పొందే సమయంలో కాగితాలపై చుపెట్టడం తప్ప క్షేత్ర స్థాయిలో కనిపించవు. విద్యాశాఖకు సంబంధించిన ఏ అధికారి అయినా ప్రైవేటు పాఠశాలలను సందర్శించి నిబంధనలు అమలవుతున్నాయా అని ప్రశ్నించారా అంటే లేదనే సమాధానం వస్తుంది. పాఠశాలలకు ఆట స్థలం ఉండదు. విద్యాశాఖ కార్యాలయంలో ఆట స్థలం ఉన్నట్లు అనుమతులు పొందే సమయంలో సమర్పించిన ధృవపత్రాలు ఉంటాయి. ఇక ఫీజులు ప్రైవేటు విద్యా సంస్థల స్వయం ప్రకటితమే. విద్యాశాఖకు దీని గురించి అసలు పట్టదు. విద్యాలయాలను వ్యాపార సముదాయాలుగా మార్చి తల్లిదండ్రులను పీల్చిపిప్పి చేస్తుంటే నోరు మెదపలేని నిస్సహాయ స్థితి. విద్యాశాఖ అచేతనంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది.

అత్యంత ప్రధానమైన విద్యా రంగానికి సంబంధించి స్పందన కరువైతే ఓ తరం తమ భవిష్యత్తును కోల్పోతుంది. గురుకులాలు గురుకులాలంటూ జపించే అమాత్యులు, ఉన్నతాధికారులు ప్రైవేటు సెక్టార్‌లో చదువుతున్న విద్యార్థుల శాతమెంత, ఇందుకు సంబంధించి జరుగుతున్న దోపిడీ ఎంత అన్న దానిపై ఆలోచన చేసి ప్రైవేటులో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. విద్యా సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటులో ఫీజుల నియంత్రణ కొరకు మరింతగా పోరాడాలి.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com